RNI NO. APBIL/2013/50718

LGTV

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి




ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,200 | పేజీలు -12 | శనివారం - 15 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

## ప్రత్యేక భద్రతా ఫీచర్లు .. క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ ధ్రువీకరణ



### ఇక 'స్మార్ట్'గా రేషన్ కార్డు

- నేడు సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా అందజేత

2లో

## త్వరలో పార్టీ, కేంద్ర కేబినెట్‌లో మార్పులకు సన్నాహాలు



2లో

### పార్లమెంట్ సెషన్‌లో ఎదురుదెబ్బ.. దిద్దుబాటు చర్యల్లో మోదీ సర్కార్!

- కీలక బిల్లులను ఆమోదింపజేసుకోలేకపోయిన మోదీ సర్కార్
- ఎఫ్‌సీఆర్ఏ, డీలిమిటేషన్ బిల్లులపై వెనక్కి తగ్గిన కేంద్రం
- ప్రతిపక్షాల ఐక్యతతో బీజేపీ ఆత్మరక్షణలో పడిందన్న విశ్లేషణలు

## 22 కి.మీ. రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారు అంబటి రాంబాబు



2లో

- అమరావతి పేరుతో భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న అంబటి



# నామినేటెడ్ పదవులపై ఆశలు

## నామి'లేట్'డ్ పదవులు ఎప్పుడు?

- సీఎం విదేశీ పర్యటనకు ముందా... ఆ తర్వాతేనా అన్న చర్చ
- కార్పొరేషన్ పదవులు ఎప్పుడు భర్తీ చేస్తారన్న దానిపై అధికార పార్టీలో కొరవడిన స్పష్టత
- ఒక్కో ఉమ్మడి జిల్లాకు 20 మందికి తగ్గకుండా ఆశావహులు
- ఢిల్లీలో తెలంగాణ నేతల భేటీల తర్వాత గాంధీభవన్ వర్గాల్లో కొత్త చర్చ

హైదరాబాద్: నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎప్పుడనేది అధికార కాంగ్రెస్ పార్టీ నేతల్లో గుబులు పుట్టిస్తోంది. ముఖ్యంగా గత నెలలో పదవీకాలం పూర్తయిన కార్పొరేషన్ చైర్మన్లు, ఇప్పటి వరకు మిగతా 2 లో



2లో

## అమరావతిలో అగ్నిమాపక విభాగానికి సరికొత్త శక్తి

### ఏపీ ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు రూ.40 కోట్లతో కొత్త వాహనాలు

- ★ మొత్తం 58 ఆధునిక ఫైర్ ఇంజన్లను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ★ ఇరుకైన వీధుల కోసం ప్రత్యేకంగా క్విక్ రెస్పాన్స్ వాహనాలు

అమరావతి: అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపకశాఖను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం



2లో

## భారత్ గురించి ప్రపంచం ఏమనుకుంటోంది? 36 దేశాల సర్వేలో ఆసక్తికర విషయాలు!

- 36 దేశాల సర్వేలో భారత్‌కు 45 శాతం సానుకూలత
- శ్రీలంకలో భారత్‌కు అత్యధికంగా 79 శాతం మద్దతు
- పాకిస్థాన్‌లో 91 శాతం మందికి భారత్‌పై వ్యతిరేకత



2లో

## నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటాం: షెహబాజ్ షరీఫ్

- సింధు నది జలాల వివాదంపై షెహబాజ్ షరీఫ్ ఘాటు వ్యాఖ్యలు
- పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటే తమ దేశం సహించదని వ్యాఖ్య
- తమ నీటి హక్కుల కోసం అన్ని వేదికలపై పోరాడుతామని హెచ్చరిక

## ప్రాధాన్యతా క్రమంలో 36 ప్రాజెక్టులు

# పూర్తి చేయాలని నిర్ణయం

### యుద్ధప్రాతిపదికన పోలవరం పనులు.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 89.9 శాతం మేర పోలవరం సివిల్ పనులు పూర్తయినట్లు వెల్లడి
- గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ పనులు చేపట్టాలని ప్రత్యేక సూచన
- రాష్ట్రంలో వర్షపాతం, భూగర్భ జలాలపైనా సమావేశంలో చర్చ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ సహా రాష్ట్రంలోని ప్రాధాన్యతా ప్రాజెక్టుల పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల వారీగా మిగతా 2 లో

## ప్రజలకు అందుబాటులోకి

# సనత్‌నగర్ 'టిమ్స్'..

### 17న ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి

- రూ.1,070 కోట్ల వ్యయంతో 1,082 పడకలతో నిర్మాణం
- మొదట 582 పడకలతో సేవలు
- అక్టోబర్‌కు పూర్తిస్థాయిలో అందుబాటు
- నిమ్స్ తరహాలో స్వయంప్రతిపత్తి హోదాతో



కార్యకలాపాలు

హైదరాబాద్: నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మించిన సనత్‌నగర్‌లోని మంత్రి చెన్నారెడ్డి

## రాష్ట్రంలోని 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్

# ప్రాజెక్టుల ఏర్పాటుపై అధ్యయనం

### ఏపీ ఇంధన రంగంలో కీలక మార్పులకు శ్రీకారం..

- 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై చంద్రబాబు ఫోకస్
- సెప్టెంబర్ నాటికి 6 లక్షల 'పీఎం సూర్య ఘర్' సోలార్ కనెక్షన్ల ఏర్పాటుకు ఆదేశం
- విద్యుత్ కొనుగోలు సగటు ఖర్చును యూనిట్‌కు రూ.4కు తగ్గించాలని లక్ష్యం



- రాష్ట్రంలో విద్యుత్ సంస్థలకు పనితీరు ఆధారిత రేటింగ్ విధానం ప్రవేశపెట్టాలని సూచన
- రానున్న ఆరేళ్లలో విద్యుత్ వినియోగం రెట్టింపు అవుతుందని అంచనా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఇంధన రంగంలో అగ్రగామిగా నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలు, సాధ్యసాధ్యాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఇంధన శాఖ పనితీరుపై నిర్వహించిన



2లో

## "మీ అభివృద్ధి కోసం నిలబడుతా

### పది మందికి మేలు చేయాలన్న ఆలోచన నాకుంది

- ➤ గత పాలనను, ఈ రెండేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలి
- ➤ మంచి చేయడానికి చిత్తశుద్ధి కావాలి
- ➤ సొంతింటి కల నెరవేరడానికి నూటికి నూరు శాతం అండగా నిలబడుతాం
- ➤ గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వేటినీ నిలిపివేయలేదు

హైదరాబాద్: నిషేధిత జాబితాల్లో ఉన్న భూములకు సంబంధించి హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. నిషేధిత జాబితా (22 ఏ చేరిన భూముల సర్వే నంబర్లకు బై-నంబర్లు ఇచ్చి హక్కుదారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోర్ అర్బన్ #CURE ప్రాంత పరిధిలో హైదరాబాద్ కూకట్‌పల్లి మిగతా 2 లో



2లో

## రాహుల్ గాంధీకి భారీ ఊరట.. సావర్కర్ వ్యాఖ్యల కేసు కొట్టేసిన సుప్రీం

- క్రిమినల్ కేసు, దిగువ కోర్టు సమన్లు రద్దు
- యూపీ ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని గుర్తించిన సుప్రీం
- 2022 భారత్ జోడో యాత్రలో రాహుల్ వ్యాఖ్యలు
- 153ఏ, 505 సెక్షన్ల కింద దిగువ కోర్టు సమన్లు
- ప్రభుత్వ అనుమతి తీసుకోలేదంటూ కేసును కొట్టేసిన సుప్రీంకోర్టు

## భారత్ గురించి ప్రపంచం ఏమనుకుంటోంది?
# 36 దేశాల సర్వేలో ఆసక్తికర విషయాలు!

ఢిల్లీ: ప్రపంచ దేశాల దృష్టిలో భారత్ ఎలా ఉంది? మన దేశంపై ఎవరికెంత అభిమానం? ఎవరు వ్యతిరేకంగా ఉన్నారు? ఈ ప్రశ్నలకు తాజాగా విడుదలైన 'ప్యూ రీసెర్చ్ సెంటర్' సర్వే ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. 36 దేశాల్లో 42 వేల మందికిపైగా అభిప్రాయాలను సేకరించిన ఈ సర్వేలో.. భారత్‌పై సానుకూలతే ఎక్కువగా కనిపించింది. ఈ దేశాల్లో భారత్‌పై సగటున 45 శాతం మంది సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. 41 శాతం మంది ప్రతికూలంగా స్పందించారు. భారత్‌కు అత్యధిక మద్దతు శ్రీలంకలో కనిపించింది. అక్కడ ఏకంగా 79 శాతం మంది భారత్‌పై సానుకూల అభిప్రాయం వెల్లడించారు. కేవలం 11 శాతం మందే వ్యతిరేకంగా స్పందించారు. 2024లో భారత్‌పై సానుకూలంగా ఉన్న శ్రీలంక వాసుల సంఖ్య 65 శాతం కాగా.. ఇప్పుడు అది 79 శాతానికి పెరిగింది. కెన్యాలో 71 శాతం, బ్రిటన్‌లో 71 శాతం, జర్మనీలో 63 శాతం, ఇజ్రాయెల్‌లో 60 శాతం, ఇటలీలో 56 శాతం, స్వీడన్‌లో 55 శాతం మంది భారత్‌పై సానుకూలంగా ఉన్నారు. జపాన్‌లో 55 శాతం, థాయ్‌లాండ్‌లో 55 శాతం, సింగపూర్‌లో 51 శాతం, ఇండోనేషియాలో 50 శాతం మంది భారత్‌ను సానుకూల దేశంగా భావిస్తున్నారు. అయితే పాకిస్థాన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. అక్కడ 91 శాతం మంది భారత్‌పై ప్రతికూల అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం 7 శాతం మందే సానుకూలంగా స్పందించారు. భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఫలితం పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. బంగ్లాదేశ్‌లో 42 శాతం మంది భారత్‌కు అనుకూలంగా ఉండగా.. 51 శాతం మంది వ్యతిరేకంగా ఉన్నారు. అమెరికాలో అభిప్రాయాలు దాదాపు సమానంగా ఉన్నాయి. 50 శాతం మంది భారత్‌పై ప్రతికూలంగా స్పందించగా.. 45 శాతం మంది సానుకూలంగా ఉన్నారు. 2023లో భారత్‌పై సానుకూలంగా ఉన్న అమెరికన్ల సంఖ్య 51 శాతం ఉండగా.. 2026లో 45 శాతానికి తగ్గింది. మొత్తంగా చూస్తే ఆసియా, ఆఫ్రికాలో భారత్‌కు మంచి ఆదరణ కనిపించింది. యూరప్, అమెరికాలో మాత్రం అభిప్రాయాలు మిశ్రమంగా ఉన్నాయి. పొరుగు దేశాల్లో పాకిస్థాన్ అత్యంత ప్రతికూల వైఖరితో ప్రత్యేకంగా నిలిచింది.

## రాహుల్ గాంధీకి భారీ ఊరట..
# సావర్కర్ వ్యాఖ్యల కేసు కొట్టేసిన సుప్రీం

ఢిల్లీ: సావర్కర్‌పై వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై కొనసాగుతున్న క్రిమినల్ పరువునష్టం కేసును సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేసు కొనసాగించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా తీసుకోవాల్సిన అనుమతి పొందలేదని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. అవసరమైన ప్రభుత్వ అనుమతి లేకుండా కేసు కొనసాగించలేమని పేర్కొంటూ రాహుల్ గాంధీ పిటిషన్‌ను అనుమతించింది. దీంతో దిగువ కోర్టు జారీ చేసిన సమన్లను కూడా రద్దు చేసింది. 2022లో మహారాష్ట్రలో సాగిన భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై వ్యాఖ్యలు చేశారు. సావర్కర్ బ్రిటీషర్లకు సేవకుడిగా వ్యవహరించారని, బ్రిటీష్ ప్రభుత్వం నుంచి పెన్షన్ తీసుకునేవారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై న్యాయవాది నృపేంద్ర పాండే దిగువ కోర్టును ఆశ్రయించారు. రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కలిగించడంతో పాటు వర్గాల మధ్య విభేదాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. దీంతో దిగువ కోర్టు ప్రాథమికంగా కేసు విచారణకు అర్హమైనదేనని భావించింది. భారతీయ శిక్షాస్మృతిలోని 153ఏ, 505 సెక్షన్ల కింద రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. అయితే సుప్రీంకోర్టు విచారణలో కీలక లోపం బయటపడింది. ఈ సెక్షన్ల కింద కేసు కొనసాగించేందుకు అవసరమైన ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ అనుమతి తీసుకోలేదని తేలింది. దీంతో ఆ లోపాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు మొత్తం క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసింది.

## నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష
# నిర్ణయాలను అడ్డుకుంటాం: షెహబాజ్ షరీఫ్

ఢిల్లీ: సింధు నదీ జలాల ఒప్పందం వివాదంపై భారత్‌ను ఉద్దేశించి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌కు నీరే ప్రధానమైన జీవనాధారమని, నదీ జలాల విషయంలో తమ దేశానికి వర్తించే హక్కులపై రాజీ పడే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ... సింధు నదీ జలాల ఒప్పందంలో మార్పులు చేయడం కానీ, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం లేదా డైవర్ట్ చేయడం కానీ చేస్తే దాన్ని తమ దేశం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. తమకు 'నీరే రెడ్ లైన్' అని, ఈ విషయంలో భారత్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. పహల్‌గామ్ ఉగ్రదాడి అనంతరం భారతదేశం సింధు నదీ జలాల ఒప్పందాన్ని సవరించాలని లేదా పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్‌కు నోటీసులు పంపిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 60 ఏళ్ల నాటి ఈ ఒప్పందంలో మార్పులు తెచ్చేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ నీటి హక్కులను కాపాడుకోవడానికి దౌత్యపరంగా, చట్టపరంగా అన్ని వేదికలపైనా పోరాడతామని షరీఫ్ పేర్కొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి సనత్‌నగర్ 'టిమ్స్'..
# 17న ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మించిన సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంసీఆర్ టిమ్స్) ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి ప్రాంగణంలో 22.6 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,070 కోట్ల భారీ బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు. మొత్తం 1082 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రిలో తొలిదశలో 582 పడకలతో సేవలను ప్రారంభించనున్నారు. మిగిలిన 500 పడకలు ఈ ఏడాది అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే మే నెల నుంచి ఓపీ విభాగంలో ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, రోజూ 200 నుంచి 250 మంది వరకు రోగులు చికిత్స పొందుతున్నారు. ఈ ఆసుపత్రి ప్రధానంగా నాలుగు కీలక విభాగాలకు కేంద్రంగా నిలవనుంది. కార్డియాక్ (గుండె సంబంధిత), నెఫ్రాలజీ-యూరాలజీ (మూత్రపిండాల సంబంధిత), అవయవ మార్పిడి, ట్రామా విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. వీటికి అనుబంధంగా మరో 37 విభాగాలు పనిచేస్తాయి. ఈ ఆస్పత్రికి నిమ్స్ తరహాలోనే స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు. దీంతో నిధులను సొంతంగా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, తొలి ఐదారేళ్ల పాటు ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుంది. వాస్తవానికి, గత ఏడాది డిసెంబర్‌లో, ఆ తర్వాత ఉగాదికి ఈ ఆసుపత్రిని ప్రారంభించాలని భావించినా, పనులు పూర్తికాకపోవడంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని పనులు పూర్తికావడంతో ప్రభుత్వం దీనిని ప్రారంభించేందుకు సిద్ధమైంది.

## త్వరలో పార్టీ, కేంద్ర కేబినెట్‌లో మార్పులకు సన్నాహాలు

ఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కీలక బిల్లులను ఆమోదింపజేసుకోవడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. ఎఫ్‌సీఆర్‌ఏ, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ వంటి కీలక బిల్లుల విషయంలో ముందుకు వెళ్లలేకపోవడంతో బీజేపీ నాయకత్వం ఆత్మరక్షణలో పడినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నష్ట నివారణ చర్యలకు దిగిన ప్రధాని మోదీ, త్వరలో పార్టీలోనూ, కేంద్ర కేబినెట్‌లోనూ మార్పులకు శ్రీకారం చుట్టనున్నారని తెలుస్తోంది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్‌ఏ) సవరణ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అంతర్జాతీయంగానూ ఒత్తిడి రావడంతో కేంద్రం ఈ బిల్లును ప్రస్తుతానికి పక్కనపెట్టినట్టు సమాచారం. మరోవైపు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయడంతో, ఈ బిల్లుకు పరోక్షంగా మద్దతివ్వాలనుకున్న డీఎంకే కూడా పునరాలోచనలో పడింది. ఇది కూడా కేంద్రానికి ప్రతికూలంగా మారింది. కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలతో ప్రతిపక్షాలు మరింత బలం పుంజుకుని ఉభయ సభలను స్తంభింపజేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు రాకపోవడం, ప్రధాని మోదీ తన కార్యాలయానికే పరిమితం కావడంతో బీజేపీ ఆత్మరక్షణలో పడిందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ప్రతిపక్షాల దాడి సమయంలో కొందరు విధేయులైన ఎంపీలు మినహా, పార్టీ సీనియర్ నేతలు మౌనంగా ఉండటం కూడా మోదీ శిబిరంలో కలవరం రేపినట్టు తెలుస్తోంది. ఈ ఎదురుదెబ్బ నుంచి కోలుకుని, తిరిగి బలం పుంజుకునేందుకు ప్రధాని మోదీ రాబోయే మూడు నెలల్లో కీలక చర్యలు చేపట్టనున్నారని సమాచారం. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్‌పై మోదీ, అమిత్ షా పూర్తి దృష్టి సారించారు. ఈ దిశగానే పార్టీ, కేబినెట్‌లో మార్పులు ఉండబోతున్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. త్వరలోనే యూపీలో భారీ ఎత్తున ఎన్డీఏ సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెలాఖరులోపు పార్టీపరమైన మార్పులు, చేర్పులు ప్రకటించడంతో పాటు, కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయనున్నారని తెలుస్తోంది. అదే సమయంలో, పార్టీలో కొంతకాలంగా దూరంగా ఉంటున్న సీనియర్ నేతలను సైతం తిరిగి విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్, అహ్లూవాలియా వంటి నేతలతో ప్రధాని చర్చలు జరిపినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

## 22 కి.మీ. రోడ్డుకు రూ. 1,519 కోట్లు
# ఖర్చు చూపిస్తున్నారు: అంబటి రాంబాబు

అమరావతి: అమరావతి రాజధాని నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన పేరుతో కూటమి ప్రభుత్వం భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతి అనేది అద్భుత నగరం ఎంతమాత్రం కాదని అన్నారు. అది కేవలం అవినీతి, దోపిడీకి నిలయంగా మారిందని విమర్శించారు. రాజధాని నిర్మాణాలు ఎప్పటికీ పూర్తి కావని... తాత్కాలిక భవనాలు, స్టీల్ బ్రిడ్జిల పేరుతో అప్పులు చేసి మరీ వేల కోట్ల రూపాయలు తగలేస్తున్నారని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తూ, 22 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కిలోమీటర్ రోడ్డుకు రూ. 180 కోట్లు ఖర్చు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు సరైన న్యాయం జరగలేదని, కమీషన్ల కోసమే అంచనాల బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు.

# "మీ అభివృద్ధి కోసం నిలబడుతా

మొదటి పేజి తరువాయి



సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోర్ అర్బన్ #CURE ప్రాంత పరిధిలో హైదరాబాద్ కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు (టవర్స్) నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ గారితో పాటు ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నిషేధిత జాబితాలో పెట్టిన భూముల సమస్యను ప్రస్తావించారు. "ఏదైనా కారణంగా మీ భూమి 22 ఏ లో చేరి ఉంటే, కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలాలు ఎక్కడికీ పోవు. నేను హామీ ఇస్తున్నా. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు సంబంధించి సర్వే నంబర్‌లో వచ్చిన మొత్తం భూములను నిషేధిత జాబితాలో చేర్చారు. కోర్టు కేసులున్న స్థలాల వరకు పక్కనపెట్టి మిగతా వాటికి బైనెంబర్లు ఇచ్చి పరిష్కరిస్తున్నారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.." అని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. "కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు ఏం కావాలన్నా పనులు చేయించుకోండి. ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది. ఈ ప్రాంతంలో రోడ్లు, ఫ్లైఓవర్లు, చెరువుల పునరుద్ధరణ, విద్య కోసం పాఠశాలలు, కాలేజీలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం అవసరమున్న పరిశ్రమల విషయంలోనైనా నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలి" అని ముఖ్యమంత్రి వేదికపైనున్న మంత్రి శ్రీధర్ బాబు కి సూచించారు. "అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రజలు కూడా గత పాలనను, ఈ రెండేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలి. గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వేటినీ నిలిపివేయలేదు. అదనంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం" అని సంక్షేమ పథకాలను వివరించారు. "రాష్ట్రంలో 3.28 కోట్ల మంది ప్రజలకు ప్రతి వ్యక్తికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నాం. 200 యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తున్నాం. రూ. 500 లకే సిలిండర్ అందజేస్తున్నాం. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశాం. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఉద్యోగ, ఉపాధి కోసం చదువుల కోసం వెళ్లేవారు నెలకు ఆరేడు వేలు ఆదా చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆర్టీసీకి 12 వేల కోట్లు చెల్లించాం. స్వయం సహాయక సంఘాలు 65 వేల కోట్ల బ్యాంకు లింకేజీ ఇచ్చి రూ. 2500 కోట్ల వడ్డీ చెల్లించాం. మహిళా సంఘాల పేరిట వెయ్యి బస్సులు కొనిచ్చి ఆర్టీసీకి అద్దెకిప్పించాం. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటుకు అవకాశం కల్పించాం. ఆదిలాబాద్ అడవుల నుంచి అచ్చంపేట వరకు ఆడబిడ్డలు తయారు చేసిన వస్తువులను విక్రయించుకోవడానికి శిల్పారామంలో మూడున్నర ఎకరాల్లో ఇందిరా మహిళా బజార్ల ఏర్పాటుకు విలువైన స్థలమిచ్చాం. రెండేండ్లు తిరిగేలోపు ప్రభుత్వానికి సంబంధించి అన్ని శాఖల్లో రెండేళ్లు తిరిగేలోపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. కూకట్‌పల్లిలో వందల కోట్ల విలువ చేసే 11 ఎకరాల భూమిలో మంచి సంకల్పంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మించే అద్భుతమైన కార్యక్రమం చేపట్టాం. నగరంలో నిరుపేదలు ఎవరు ఎక్కడ నివసిస్తున్నారో వారికి అక్కడే ఇండ్లు ఇవ్వాలని సంకల్పించాం. పేదల కోసం నిర్మించే ఇండ్లకయ్యే రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మంత్రులకు సూచించారు. ఇప్పుడు నిర్మించే ఇళ్లకు సంబంధించి నిరుపేదలకు స్థలం మొత్తం ఉచితంగా అందిస్తున్నాం. నిర్మాణానికి అయ్యే వ్యయంలో ఐదారు లక్షలు లబ్ధిదారులు భరిస్తే నిర్మాణం జరుగుతున్నప్పుడు ఎలా సాగుతుందో ఎప్పుడైనా పరిశీలించే హక్కుదారులవుతారు" అని వివరించారు. "నిరుపేదలు ఉండడానికి సొంత ఇళ్లు ఇవ్వాలన్న ఆలోచనతో ముందుకు వెళుతున్నాం. సొంతింటి కల నెరవేరడానికి నూటికి నూరు శాతం అండగా నిలబడుతాం. మొదటి విడతగా కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, కంటోన్మెంట్, ఎల్బీనగర్, ఉప్పల్ లాంటి అత్యధికంగా పేదలు ఉండే ప్రాంతాలు, ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుండి పనులు చేయడానికి ఇక్కడికి వలసలు వచ్చిన ప్రాంతాల్లో ఉండటానికి మంచి ఇల్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. గతంలో ఏదైనా పని చేయాలంటే గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్.. ఇలా తిరగడానికే సమయం సరిపోయేది. అందుకే ప్రజల సౌలభ్యం కోసం సైబరాబాద్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేశాం" అని చెప్పారు. "మీ అభివృద్ధి కోసం నిలబడుతా. పది మందికి మేలు చేయాలన్న ఆలోచన నాకుంది. మంచి చేయడానికి చిత్తశుద్ధి కావాలి. మంచి ఆలోచన కావాలి. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి రోజుకు 18 గంటలు పనిచేయడానికి దేవుడు శక్తినిచ్చారు. అందుకు ప్రజలు.. మీరూ ఆశీర్వదించండి" అని ముఖ్యమంత్రి గారు కోరారు.

## రాష్ట్రంలోని 130 జలాశయాల్లో
## పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుపై అధ్యయనం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఇంధన రంగంలో అగ్రగామిగా నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలు, సాధ్యసాధ్యాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఇంధన శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టు వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రతిపాదనపై చర్చిస్తూ, రాష్ట్రంలోని ఇతర జలాశయాల వద్ద కూడా ఇలాంటి ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యతపై నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా జలాశయాల నుంచి విద్యుదుత్పత్తికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ ఉత్పత్తి కొనసాగేలా ముందుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ వేగవంతం అవుతున్నందున, ప్రతి ఆరేళ్లకు విద్యుత్ వినియోగం రెట్టింపు అయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. పెరుగుతున్న ఈ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, తక్కువ ధరకే విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదే సమయంలో విద్యుత్ పంపిణీ నష్టాలను మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 'పీఎం సూర్య ఘర్' పథకం కింద సెప్టెంబర్ నాటికి 6 లక్షల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ పథకం కిందకు రాని మరో మూడు లక్షల కనెక్షన్లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. దీంతోపాటు, మరో 10 లక్షల కనెక్షన్ల కోసం కేంద్రానికి దరఖాస్తు చేయాలని అధికారులకు సూచించారు. 'పీఎం-కుసుమ్' పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు, అదనంగా 2,000 మెగావాట్ల సామర్థ్యం కోసం కేంద్రాన్ని అభ్యర్థించాలని తెలిపారు. తక్కువ ఖర్చుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసే వ్యవస్థను రూపొందించేందుకు సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ వనరులను అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని చంద్రబాబు నొక్కిచెప్పారు. ఈ ఏడాది సగటు విద్యుత్ కొనుగోలు ఖర్చును యూనిట్‌కు రూ. 4.60కి, 2029 నాటికి రూ. 4కి తగ్గించాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. రాష్ట్రంలోని ఆరు విద్యుత్ సంస్థల (యుటిలిటీల) పనితీరును మెరుగుపరిచేందుకు 'పనితీరు ఆధారిత రేటింగ్' విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. ప్రతి సంస్థకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, అగ్రశ్రేణి కార్పొరేట్ సంస్థలతో పోటీపడేలా వాటిని తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సందర్భంగా, విద్యుత్ కొనుగోళ్లలో ఆప్టిమైజేషన్ ద్వారా రూ. 234 కోట్లు ఆదా అయినట్లు, సకాలంలో చెల్లింపులు చేయడం వల్ల రిబేట్ల రూపంలో మరో రూ. 100 కోట్లు ఆదా అయినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# నామి'లేట్'డ్ పదవులు ఎప్పుడు?

హైదరాబాద్: నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎప్పుడనేది అధికార కాంగ్రెస్ పార్టీ నేతల్లో గుబులు పుట్టిస్తోంది. ముఖ్యంగా గత నెలలో పదవీకాలం పూర్తయిన కార్పొరేషన్ చైర్మన్లు, ఇప్పటి వరకు భర్తీ చేయని కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఎప్పుడు ప్రకటిస్తారనే విషయంలో కంగాళీ ఏర్పడింది. అసలు ఈ పోస్టుల భర్తీ ఉంటుందా ? ఉంటే ఎప్పుడు? ప్రాతిపదికలేమిటి? గతంలో పనిచేసిన వారికి మళ్లీ అవకాశమిస్తారా? పూర్తిగా కొత్త వారిని నియమిస్తారా? తదితర ప్రశ్నలు కాంగ్రెస్ నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశాల అనంతరం ఆగస్టులో పార్టీ పదవులు భర్తీ చేసి, సెప్టెంబర్‌లో నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ప్రకటించినా, ఆశావహుల్లో మాత్రం సందేహాలు వెంటాడుతూనే ఉన్నాయి. అసలు ఇప్పట్లో కార్పొరేషన్ చైర్మన్ పదవులు భర్తీ చేసేది లేదని ఓ ముఖ్య నేత ఇటీవల బహిరంగంగానే వ్యాఖ్యానించడం ఈ కంగాళీకి కారణమవుతోంది. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 19నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈలోపే కొన్ని నామినేటెడ్ పోస్టులను ప్రకటిస్తారనే చర్చ ఆశావహులకు కొంత ఊరటనిస్తున్నా అది జరుగుతుందా లేదా అనే మీమాంస మాత్రం వారిని వెంటాడుతుండడం గమనార్హం. అవకాశం ఎదురుచూస్తున్న వారి జాబితా చాంతాడంత కనిపిస్తోంది. కొత్తగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న నేతలే ఉమ్మడి జిల్లాకు ఓ 20 మందికి తగ్గకుండా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. పిడమర్తి రవి, నాగా సీతారాములు, సాధు రమేశ్‌రెడ్డి, వక్కలగడ్డ చంద్రశేఖర్, కమర్థపు మురళి (ఖమ్మం), గౌరి సతీష్, అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ (రంగారెడ్డి), సీఎన్‌రెడ్డి, పల్లె లక్ష్మణ్‌కుమార్, బొల్లు కిషన్ (హైదరాబాద్), కొక్కిరాల విశ్వప్రసాద్ , దుర్గం భాస్కర్, రేఖానాయక్, పురాణం సతీశ్‌కుమార్ (ఆదిలాబాద్), వినయ్‌రెడ్డి, మార చంద్రమోహన్‌రెడ్డి, ఏబీ శ్రీనివాస్, మునిపల్లి సాయారెడ్డి, అరికెల నర్సారెడ్డి (నిజామాబాద్), కర్ల సత్యప్రసన్నరెడ్డి, ఆకారపు భాస్కర్‌రెడ్డి, ఊట్కూరు నరేందర్‌రెడ్డి (కరీంనగర్), పున్నా కైలాష్ నేత, కొండేటి మల్లయ్య, గుమ్ముల మోహన్‌రెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, చనగాని దయాకర్ (నల్లగొండ), ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, ఈవీ శ్రీనివాస్, ఐత ప్రకాశ్‌రెడ్డి, కొనగాల మహేశ్ (కరీంనగర్)ల పేర్లు ఈ జాబితాలో ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గతంలో పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన వారు కలిపి ప్రతి జిల్లాలో 20 మందికి తగ్గకుండా ఆశావహులు కనిపిస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన తెలంగాణ ముఖ్య నేతల భేటీ అనంతరం గాంధీభవన్ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. గతంలో నామినేటెడ్ పదవులతో సహా ఎలాంటి కీలక విషయంలోనైనా సీఎం, టీపీసీసీ చీఫ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జులు నిర్ణయం తీసుకునే ఆనవాయితీ కాంగ్రెస్ పార్టీలో ఉంది. అయితే, ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో టీపీసీసీ సమన్వయ కమిటీలో చర్చించిన తర్వాతే పదవుల భర్తీపై తుది నిర్ణయానికి రావాలని రాష్ట్ర పార్టీ నాయకత్వానికి అధిష్టానం స్పష్టం చేసిందని తెలుస్తోంది.

## ప్రత్యేక భద్రతా ఫీచర్లు ..
# క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ ధ్రువీకరణ




హైదరాబాద్: ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్దిదారుల గుర్తింపును మరింత పటిష్టం చేయడంతోపాటు నకిలీ రేషన్ కార్డులకు అడ్డుకట్ట వేసేలా తెలంగాణ ప్రభుత్వం కొత్త ఫుడ్ సెక్యూరిటీ కార్డు (స్మార్ట్ రేషన్‌కార్డు)లో పలు భద్రతా ఫీచర్లను పొందుపరిచింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కొత్త స్మార్ట్ రేషన్‌కార్డులను అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్డులో కనిపించే భద్రతా అంశాలతోపాటు సాధారణంగా గుర్తించలేని రహస్య భద్రతా గుర్తులు, స్పర్శ ద్వారా గుర్తించే సాంకేతికత, డిజిటల్ ధ్రువీకరణ వంటి పద్ధతులను కార్డులో వినియోగించారు. కార్డుపై తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో కూడిన హోలోగ్రామ్‌ను ముద్రించారు. అలాగే జారీ చేసే అధికారి అయిన పౌరసరఫరాల కమిషనర్ అధికారిక సంతకాన్ని కూడా కార్డులో పొందుపరిచారు. దీంతో కార్డు ప్రామాణికతను నిర్ధారించడం, నకిలీ కార్డుల తయారీని అడ్డుకోవడం, ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్దిదారుల గుర్తింపును బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ'అనే పదాలను ఉబ్బెత్తుగా ముద్రించారు. చేతితో తడిమినప్పుడు ఈ అక్షరాలు స్పష్టంగా తెలుస్తాయి. అలాగే కార్డులో మైక్రో ప్రింటెడ్ టెక్స్ట్‌ను కూడా ఉపయోగించారు. అతి చిన్న పరిమాణంలో ఉండే ఈ అక్షరాలు సాధారణంగా కంటికి స్పష్టంగా కనిపించవు. పెద్దదిగా పరిశీలించినప్పుడు మాత్రమే చదవగలిగేలా ఉంటాయి. సాధారణ ప్రింటర్లతో నకిలీ చేయడం కష్టంగా ఉండటంతో ఇది యాంటీ--కాపీ భద్రతా అంశంగా పనిచేస్తుంది.'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ', 'ఒరిజినల్'వంటి అక్షరాలతో ద్వంద్వ రహస్య చిత్రాలను పొందుపరిచారు. నిర్దిష్ట కోణంలో చూసినప్పుడు లేదా పెద్దదిగా పరిశీలించినప్పుడు మాత్రమే ఇవి కనిపిస్తాయి. కార్డు అసలైనదో కాదో నిర్ధారించేందుకు నిపుణులకు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. అలాగే తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో వాటర్‌మార్క్‌ను కార్డులో పొందుపరిచారు. కార్డును వెలుతురుకు ఎదురుగా ఉంచినప్పుడు ఈ గుర్తు కనిపిస్తుంది. ప్రభుత్వ పత్రాల్లో సాధారణంగా ఉపయోగించే బలమైన ధ్రువీకరణ భద్రతా విధానాల్లో ఇది ఒకటి. అలాగే సాధారణ వెలుతురులో కనిపించని తెలంగాణ ప్రభుత్వ చిహ్నాన్ని అతినీలలోహిత (యూవీ) కాంతిలో కనిపించేలా ప్రత్యేక సిరాతో ముద్రించారు. యూవీ కాంతి కింద ఈ గుర్తు వెలుగుతుంది. దీంతో రహస్యంగా కార్డును తనిఖీ చేయడంతోపాటు యంత్రాల ద్వారా కూడా వేగంగా ధ్రువీకరించవచ్చు. ఫుడ్ సెక్యూరిటీ కార్డులో లబ్దిదారుల వివరాలను భద్రంగా ధ్రువీకరించేలా ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. అధీకృత సాఫ్ట్‌వేర్ లేదా స్కానింగ్ వ్యవస్థల ద్వారా మాత్రమే ఇందులోని సమాచారాన్ని ధ్రువీకరించేలా రూపొందించారు. కార్డుకు సంబంధించిన సీరియల్ నంబర్ తదితర డిజిటల్ సమాచారాన్ని ఇందులో భద్రపరచవచ్చు. అధీకృత వ్యవస్థ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసినప్పుడు మాత్రమే వివరాలను ధ్రువీకరించే అవకాశం ఉంటుంది.

## ప్రాధాన్యతా క్రమంలో 36 ప్రాజెక్టులు
# పూర్తి చేయాలని నిర్ణయం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ సహా రాష్ట్రంలోని ప్రాధాన్యతా ప్రాజెక్టుల పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల వారీగా జరుగుతున్న పనుల వివరాలను జలవనరుల శాఖ అధికారులు ఆయనకు నివేదించారు. పోలవరం ప్రాజెక్టులో నిన్నటి వరకు 89.9 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయని, ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, గ్యాప్-2 పనులను శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల భారీ వరద ప్రవాహం వచ్చినప్పటికీ, పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగించామని నివేదికలో పేర్కొన్నారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పలు కీలక సూచనలు చేశారు. డ్యామ్ సైట్ వద్ద రోడ్ల వంటి మౌలిక వసతుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ, స్థానికుల మనోభావాలను గౌరవించేలా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మొత్తం 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడంపై చర్చించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, లోటు వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, జలధార-జలహారతి కార్యక్రమాల అమలు వంటి అనేక కీలక అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమరావతిలో అగ్నిమాపక విభాగానికి సరికొత్త శక్తి

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన సుమారు రూ.40 కోట్ల విలువైన 58 అగ్నిమాపక వాహనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో ఫైర్ సేఫ్టీ వాహనాలకు సీఎం జెండా ఊపారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఆ వాహనాల ప్రత్యేకతలను సీఎంకు వివరించారు. అలాగే గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడేలా... ప్రమాద ప్రాంతాలకు వేగంగా చేరుకుని తక్షణమే అగ్నిమాపక సేవలు అందించేలా రూ.18.68 కోట్ల విలువైన 25 అధునాతన అగ్నిమాపక వాహనాలు అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. పెద్ద అగ్నిప్రమాదాల సమయంలో నిరంతర నీటి సరఫరాకు ఉపయోగపడేలా రూ.14.79 కోట్ల విలువైన 20 వాటర్ బౌజర్లను సిద్దంగా ఉంచుకున్నామని సీఎంకు అధికారులు చెప్పారు. ఒక్కో వాటర్ బౌజర్ 14 వేల లీటర్ల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటాయని... పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల్లో మంటలను అదుపు చేయడంలో ఇవి కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఇరుకైన, రద్దీగా ఉండే ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకునేలా రూ.6.37 కోట్ల విలువైన 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటింగ్ వాహనాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొత్తం రూ.252.86 కోట్ల వ్యయంతో దశలవారీగా ఆధునిక వాహనాలు, పరికరాలను సమకూరుస్తున్నాం. తొలిదశలో రూ.33 కోట్ల వ్యయంతో 65 అగ్నిమాపక వాహనాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చాం. రెండో దశలో రూ.40 కోట్లతో 58 వాహనాలను ఇప్పుడే ప్రారంభించుకున్నాం. ఇక త్వరలో మూడో దశలోనూ మరిన్ని అగ్నిమాపక వాహనాలు, ఫైర్ ఫైటింగ్ పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నాం. వీటితో పాటు ఫైర్ స్టేషన్లల్లో మౌలిక వసతులపైనా ప్రత్యేక దృష్టి సారించాం. రాష్ట్రంలో 17 కొత్త ఫైర్ స్టేషన్ భవనాల నిర్మాణం జరుగుతుండగా, ఒక్కో భవనానికి రూ.2.25 కోట్ల చొప్పున ఖర్చు పెడుతున్నాం. వీటిలో ఆరు భవనాల నిర్మాణం పూర్తయింది. మరో 36 ఫైర్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక సేవల మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## కారేపల్లి మండలంలో కోతుల బెడద.. సర్పంచ్‌లకు పట్టింపేదీ?

### ప్రజలపై కోతుల దాడులు.. గాయపడుతున్నా స్పందన కరువు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 14 : కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. మండలంలోని ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజూ కోతుల దాడులకు గురై ఒకరిద్దరు గాయపడుతున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోతులు వెంటపడటంతో పరుగులు తీసే క్రమంలో కిందపడిపోయి కాళ్లు, చేతులు విరిగిన వారు ఎందరో ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. కోతుల దాడుల్లో తీవ్రంగా గాయపడిన వారు ప్రభుత్వ దవాఖానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. చిన్నారులు, మహిళలు, వృద్ధులు కోతుల గుంపులు కనిపిస్తే బయటకు రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి నెలకొంది.ఇళ్లలోకి చొరబడటం, వీధుల్లో తిరుగుతూ ప్రజలను వెంబడించడం, ఆహారం కోసం వస్తువులను చిందరవందర చేయడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. కోతుల దాడుల కారణంగా ప్రజలకు శారీరకంగా గాయాలతో పాటు తీవ్ర భయాందోళనలు కూడా ఎదురవుతున్నాయి.గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రజాప్రతినిధులు సమస్యలపై స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోతుల నియంత్రణకు అటవీ, పంచాయతీ అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టి, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న కోతులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న కోతుల బెడదపై సర్పంచ్‌లు, అధికారులు ఇకనైనా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బిజెపి విద్వేశ వైఖరి దేశానికి ప్రమాదకరం. నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఇటీవల ఉత్తరాఖండ్ లోని హల్ద్వాని పట్టణంలోని రాంలీలా మైదానంలో లక్షలాది మంది ప్రజల సమక్షంలో సభలో మాట్లాడారు.ఆ రాష్ట్రంలోని మసీదులు, దేవాలయాలు, చిన్న చిన్న దుకాణుల సముదాయ బాధితుల పక్షాన నిలబడి బిజెపి వైఖరిని తప్పుబడుతూ మల్లికార్జున్ ఖర్గే మాట్లాడారు.అయితే బిజెపి రాంలీలా మైదానాన్ని శుద్ధీకరణ పేరుతో పాలతో నీళ్లతో శుభ్ర పరిచారు. ఇది దీజీూ యొక్క "మనువాద" విభజన విద్వేషాన్ని తెలియజేస్తుంది. 80 సంవత్సరాల స్వాతంత్రం భారతదేశంలో ఇంకా ఇలాంటి కులమత విద్వేషాలను రెచ్చగొట్టడం బిజెపి సంకుచిత వైఖరిని తెలియజేస్తుంది. రాజ్యాంగం పై నమ్మకం లేని బీజేపీ మోడీ అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఏఐసిసి, టిపిసిసి పిలుపుమేరకు నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ నుండి డిఇఓ ఆఫీస్ ముందు ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సత్యాగ్రహ ర్యాలీ నీ నిర్వహించారు. బిజెపి కి వ్యతిరేకంగా వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి, మండల అధ్యక్షులు చింత ధనుంజయ్, ఎడ్ల ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు ముంతాజ్ అలీ,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి,పోసిరెడ్డి సంతోష్ రెడ్డి దొండ రమేష్,జిల్లా కార్యదర్శులు చర్లపల్లి గౌతమ్,దంనూరి అశోక్,మూచపోతుల శ్రీనివాస్,మధు ప్రసాద్, కాటం వెంకన్న,వేముల గోపీనాథ్,వవిల్ల దేవదాస్,జమ్మూ అశోక్, తోటకూరి పరశురాములు, కుర్వాటి గణేష్, గుడిపల్లి మహేశ్, బోడ అరుణ్,మట్టపల్లి నాగరాజు,బలం మహేష్, ఎండి అజీజ్, ఎండి ఫిరోజ్ ఖాన్,మధసు నరసింహ, బింగీ మహేష్,గోలి అరవింద్,నాగార్జున, బోడ విజయ్, సూర ఆంజనేయులు,కత్తుల గణేష్, అనిల్ కుమార్,పులెంల సందీప్,రాజు, కేసని రాజు, కంపసాటి శ్రీనివాస్ యాదవ్,యాదగిరి, మల్లేష్, రాజేశ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో 1వ వార్డు అభివృద్ధి పనుల్లో 1వ ర్యాంక్

### చెత్త కాలువల శుభ్రత.. నీటి పైప్‌లైన్ లీకేజీలకు తక్షణ మరమ్మతులు



ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 14: లోకల్ గైడ్:వైరా మున్సిపాలిటీ 1వ వార్డులో పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదలకు సంబంధించిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కౌన్సిలర్ మోరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో చెత్త కాలువల శుభ్రత, నీటి పైప్‌లైన్ లీకేజీల మరమ్మతు పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నారు.వార్డులోని ప్రధాన రహదారులతో పాటు వివిధ గల్లీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, మురుగునీటి కాలువలను శుభ్రం చేస్తున్నారు. మూసుకుపోయిన కాలువలను తెరిచి మురుగునీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో వర్షాలు, మురుగునీటి నిల్వల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులు చేపడుతున్నారు.అదేవిధంగా వార్డులో ఎక్కడైనా నీటి పైప్‌లైన్ లీకేజీలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టి తాగునీటి వృథాను అరికడుతున్నారు. సమస్యలను గుర్తించిన వెంటనే స్పందిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కౌన్సిలర్ మోరు శ్రీకాంత్ తెలిపారు."1వ వార్డు సమగ్ర అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నాం. ప్రజల సహకారంతో వార్డును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం" అని కౌన్సిలర్ శ్రీకాంత్ పేర్కొన్నారు.పారిశుధ్య పనులు, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులతో వార్డులో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడటంతో పాటు ప్రజలకు మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడుతున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆలయ పాలకవర్గ సభ్యులు నిజాయితీగా పని చేయాలి.

### భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి.

### మీరు నిజాయితీగా పని చేయండి మీ సమస్యలు నేను పరిష్కరిస్తా.

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్క్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని చైర్మన్, ధర్మ కర్తలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అభినందించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికిఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులుపూర్ణకుంభం వేదమంత్రాలతో స్వాగతం పలికారుదేవుడి విషయంలో నిజాయితీగా పని చేస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు.. మీరు నిజాయితీగా పని చేయండి మీ సమస్యలు నేను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు.

## స్నేహితుల మధ్య ఘర్షణ.. యువకుడు మృతి

### -- డెలివరీ విషయంలో గొడవ.. యువకుడు తలకు బలమైన గాయంతో కుప్పకూలిన యువకుడు

గండిపేట, ఆగస్టు 14 లోకల్ గైడ్: స్నేహితుల మధ్య ఉద్యోగ సంబంధిత వివాదం విషాదంగా మారింది. నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకున్న ఘర్షణలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు.కోకాపేటకు చెందిన అబ్దుల్ సమీద్( 31) అతడు తన స్నేహితుడితో కలిసి నార్సింగిలోని ఓ ప్రముఖ బ్లింకిట్ సంస్థలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. డెలివరీల విషయంలో గత కొంతకాలంగా ఇద్దరి మధ్య మాటపట్టింపులు ఉన్నట్లు సమాచారం. గురువారం రాత్రి పనిచేసే ప్రదేశంలోనే ఇరువురి మధ్య మరోసారి వాగ్వాదం జరిగింది. కాసేపటికే వివాదం తీవ్రరూపం దాల్చడంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ దాడి సమీద్ తలకు తీవ్రమైన గాయం అయ్యి తీవ్ర రక్తస్రావం కావడంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. సహచరులు వెంటనే అతడిని సమీప ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే సమీద్ మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘర్షణకు దారితీసిన కారణాలు, దాడికి పాల్పడిన వ్యక్తి వివరాలపై ఆరా తీస్తున్నారు.

## వీధి దీపాల సమస్యలను పరిష్కరించాలి మాజీ కార్పొరేటర్ బి. సాగర్ గౌడ్




గండిపేట్, ఆగస్టు 14 (లోకల్ గైడ్): వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ బి సాగర్ గౌడ్ కోరారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ గౌడ్ మాట్లాడుతూ..... కిస్మత్పూర్ కాలనీలలో వీధి దీపాలు సక్రమంగా పనిచేయకపోవడంతో రాత్రివేళలో రహదారులన్నీ చీకటి మయంగా మారుతున్నాయి, దీంతో ప్రజలు, పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఇది ప్రజల భద్రతకు కూడా ఆందోళన కలిగించే అంశం అని పేర్కొన్నారు. ఈ సమస్యపై జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కు క్షుణ్ణంగా వివరించారు. అవసరమైన వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని వీధి దీపాలను మరమ్మతులు చేసి పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కోరారు. దీర్ఘకాలిక సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించి కిస్మత్పూర్ ప్రజలకు సురక్షితమైన రహదారి సదుపాయం కల్పించాలని సాగర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

## కారేపల్లి జెడ్పీ పాఠశాలలో చోరీ కలకలం

### 50 మీటర్ల విద్యుత్ వైర్లు, పైపులు అపహరణ.. పోలీసులకు హెచ్ఎం ఫిర్యాదు



ఖమ్మం జిల్లా, కారేపల్లి ( సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 14 : మండల కేంద్రమైన కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ వైర్లు, వాటికి సంబంధించిన పైపులను చోరీ చేసిన ఘటన వెలుగుచూసింది. పాఠశాల ఆవరణలో సుమారు 50 మీటర్ల మేర విద్యుత్ వైర్లతో పాటు వాటిని అమర్చిన పైపులను దుండగులు అపహరించినట్లు పాఠశాల హెచ్ఎం సల్మాన్ రాజు తెలిపారు. శుక్రవారం పాఠశాలను స్థానిక సర్పంచ్ మేదరి టోనీ, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ సందర్శించిన సందర్భంగా విద్యుత్ వైర్లు, పైపులు కనిపించకపోవడంతో చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే పాఠశాల హెచ్ఎం కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించి, చోరీకి సంబంధించిన వివరాలను సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. పాఠశాల ప్రాంగణంలో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇంటర్నేషనల్ ఐదు రికార్డులు సాధించిన ప్రసన్న ఆర్ట్స్ కల్చర్ సొసైటీ తెలంగాణ వ్యవస్థాపక చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్

### డాక్టర్ చందోలు ప్రసన్న



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . అలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియం, శ్రీముఖ్ కాంప్లెక్స్, హిమాయత్ నగర్, హైదరాబాద్ లో డా.చందోలు ప్రసన్న, కార్యదర్శి, ప్రసన్న ఆరోహి ఆర్ట్స్ ఒ కల్చరల్ సొసైటీ, తెలంగాణ వ్యవస్థాపక చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ఇంటర్నేషనల్ లియోనార్డ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (హై అచీవర్) ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (బెస్ట్ పెర్ఫార్మర్) తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ అయిదు రికార్డులను ఇంటర్నేషనల్ లియోనార్డ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (హై అచీవర్), ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ మైల్‌స్టోన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (బెస్ట్ పెర్ఫార్మర్), ఇంటర్నేషనల్ బుక్ ప్లాటినం అఫ్ రికార్డ్స్,ఇంటర్నేషనల్ డైమండ్ బుక్ అఫ్ రికార్డ్స్,ఇంటర్నేషనల్ విల్సన్ బుక్ అఫ్ రికార్డ్స్ ను విజయవంతంగా డా. చందోలు ప్రసన్న సాధించారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్, ఎమ్.ఎల్.సి సిరికొండ మధుసూదనాచారి , పూర్వ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి దీపారాధన తో ప్రారంభించారు.351 పాటలు 34 గంటల కార్యక్రమం,34 మంది నేపథ్య గాయకుల ఐదు విభిన్న భాషలలో రికార్డును సృష్టించారు.34 మంది సినీ గాయకులతో గాన విభావరి అలరించింది.ముఖ్య అతిథులుగా కవి, రచయిత డా.రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ రికార్డులను ఛాలెంజ్ గా తీసుకొని సాధించి నిరూపించిన డా.ప్రసన్న ని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వ టూరిజం, భాషా సంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న గౌరవ అతిథులుగా సినీ నటుడు మా కార్యవర్గ సభ్యులు చింతకుంట మాణిక్ రావు మాట్లాడుతూ తన శక్తిని కళను నిరూపించి నూతన కళాకారులను ప్రోత్సహిస్తున్న రికార్డుల విజేత డా.ప్రసన్న ని పొగిడినారు.సినీ నటుడు రమాకాంత్, గుర్రపు విజయ్ కుమార్ మాట్లాడుతూ డా. ప్రసన్న ప్రత్యేకతను చాటుకుని తనేటో నిరూపించుకొని రికార్డును తన సొంతం చేసుకున్నారని తెలిపారు.సినీ నటుడు, నిర్మాత శేషు కుమారుడు అమెరికా లో ఉన్న అజిత్ చౌదరి జన్మదిన వేడుకలు , సంస్థ సెక్రటరీ డా. చందోలు ప్రసన్న, డా. ఆలూరి విల్సన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సినీ నటిమనీషా,హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్‌పి.వీ.పీ ఆంజనీకుమారి,డా. ఎన్. ఇందిర,హైకోర్ట్ అడ్వకేట్ శుభప్రద పుల్లా, మ్యూజిక్ డైరెక్టర్ గంటా రమేష్ మాట్లాడుతూ సహసం, కృషి తో అద్భుతమైన రికార్డు సృష్టించిన డా. ప్రసన్న ని పొగిడినారు. సంఘ సేవకులు హేమంత్, సంఘ సేవకులు,గాయకులు రమణయ్య మాట్లాడుతూ ఉక్కు మహిళ డా. ప్రసన్న నిరూపించరని తెలిపారు.ప్రసన్న ఆరోహి సంస్థ ఉపాధ్యక్షులు చందోలు ప్రేమ్ చంద్, సంఘ సేవకురాలు, మెడిటేషన్ టీచర్ కుంచపు రమమాట్లాడుతూ 34 గంటల సినీ విభావరి లో గీతాలాపన లో విజయం సొంతం చేసుకున్న డా.ప్రసన్న గారిని ఆశీర్వదించారు.రికార్డు కైవసం చేసుకున్న గాయని డా.చందోలు ప్రసన్న మాట్లాడుతూ సహకరించిన ప్రోగ్రామ్ కన్వీనర్ డా. ఆలూరి విల్సన్ ని అభినందనలు తెలుపుతూ గాయనీ గాయకులకు,మిత్రులకు, అతిథులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాటిబండ్ల మహేష్, గాయకులు విప్లవ దత్,రణధీర్, నాగేశ్వర్రావు, చందోలు మేఘన,యాభై మంది గాయనీ గాయకులు పాల్గొన్నారు.

## తిరుమన్ దేవునిపల్లిపై వివక్ష తగదు కంకర వేశారు.. బీటీ మరిచారు!

### తిరుమన్ దేవునిపల్లి రోడ్డు బీటీ పనులు వెంటనే చేపట్టాలి: చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి




(లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గ )కొందుర్గ మండలంలోని తిరుమన్ దేవునిపల్లి గ్రామంపై ప్రభుత్వం వివక్ష చూపడం తగదని, గ్రామానికి మంజూరైన రహదారి పనుల్లో కంకర వేసి బీటీ పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్ చేశారు. నిన్న అమర జవాన్ నీరటి చంద్రశేఖర్‌కు నివాళులు అర్పించేందుకు తిరుమల దేవునిపల్లి గ్రామానికి వెళ్లిన సందర్భంగా గ్రామస్తులు బీజేపీ నాయకులను కలిసి తమ రహదారి సమస్యను వివరించారు. రహదారికి కంకర వేసి నెలలు గడుస్తున్నా బీటీ పనులు ప్రారంభించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం తమ సమస్యను వెంటనే పరిష్కరించేలా ఒత్తిడి తీసుకురావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో కంకర రోడ్డుపై ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారిందని, విద్యార్థులు, రైతులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజలకు అవసరమైన రహదారి నిర్మాణంలో జాప్యం ఎందుకు? కంకర వేసి బీటీ పనులను ఎందుకు నిలిపివేశారు? తిరుమల దేవునిపల్లి ప్రజల పట్ల ఈ వివక్షకు కారణమేంటి?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తిరుమల దేవునిపల్లి రోడ్డు బీటీ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, గ్రామ ప్రజల సమస్యను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఇంకా నిర్లక్ష్యం చేస్తే గ్రామస్తులతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఖమ్మం జిల్లా సత్తుపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.



సత్తుపల్లి, ఆగస్టు,14: లోకల్ గైడ్:రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై కౌశిక్ రెడ్డి దురుసుగా మాట్లాడుతూ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కామెంట్స్ :

- 2018 కాంగ్రెస్ పార్టీ నుంచి దీ=ూ పార్టీ లోకి చేరింది నీవు.- మా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదు.- స్వతహాగా కాంట్రాక్ట్ వర్కులు చేస్తూ అభివృద్ధి చెందిన నాయకులు మా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.- నీవు గొప్పలు చెప్పుకుంటున్న దీ=ూ పార్టీ హయంలో పేదలకు ఎన్ని ఇండ్లు ఇచ్చారు.- కాంగ్రెస్ ప్రభుత్వం నియోజక వర్గానికి 3 వేల 500 ఇండ్లు ఇచ్చిన ఘనత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.- మంత్రి పొంగులేటి పెద్ద తరహాగా మాజీ సిఎం కేసీఆర్ కాళ్ళకు దండం పెట్టి ఆశీస్సులు తీసుకున్నారు. - అంతే గాని కాళ్ళు పట్టుకోవాల్సిన అవసరం మా మంత్రి కి లేదు.- అప్పట్లో పదవులు ఇస్తామని నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసిన వ్యక్తి మీ కేసీఆర్.- ప్రజల నుంచి వచ్చిన నాయకుడు మా మంత్రి పొంగులేటి.- ఉమ్మడి ఖమ్మం జిల్లా లో తుమ్మల, పొంగులేటి లాంటి నాయకులను వదులుకొని ఘోరంగా ఓడిపోయిన పార్టీ ప్రజలు ఆదరించారు కాబట్టే మా నాయకులు గెలిచి చూపించారు.- రాబోయేది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే.- ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసింది మీ - పదవులు అన్ని కుటుంబానికే ఇచ్చుకున్నారు కాబట్టే ప్రజలు బుద్ధి చెప్పారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy



## మహిళలకు జ్యువలరీ వెండి వస్తువులు పట్టువస్త్రాలు డ్రెస్ మెటీరియల్ ఒకే దగ్గర ఏర్పాటు చేయడం అభినందనీయం.

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ మహిళలకు జ్యువలరీ, వెండి వస్తువులతో పాటు పట్టు వస్త్రాలు, డ్రెస్ మెటీరియల్స్ ఒకే వద్ద ఏర్పాటు చేయడం అభినందనీయమని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రకాశం బజార్లో ఏర్పాటుచేసిన శ్రీ వెన్నెల శారీస్, జువెలరీస్ షో రూమ్ ను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ ఎలాంటి తరుగు, మేకింగ్ చార్జెస్ లేకుండా వెండి బంగారు ఆభరణాలు అమ్మకాలు కొనసాగించడం అభినందనీయమన్నార, ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు కూడా ఏర్పాటు చేయడం హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, మంత్రి పిఏ ఎదుళ్ల మధుసూదన్ రెడ్డి,డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, కార్పొరేటర్లు రఫీ ఉద్దీన్ హాజీ, యమ కవితా దయాకర్, మాజీ కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, ఫసాహత్ అలీ బాబా, వెన్నెల సారీస్ అధినేత చొక్కారపు వెంకన్న,మాధవి, సాయి నిఖిల్, వెన్నెల, మిర్యాలదేవేందర్, వినోద్,భజరంగ్, నిర్మల, ప్రీతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మహిళలు, బాలికల భద్రతకు భరోసా కేంద్రం కీలకం --

బాధితులకు సత్వర న్యాయం, అండగా నిలవాలి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ మహిళలు, బాలికలు మరియు చిన్నారులు లైంగిక హింసకు గురైన సందర్భాల్లో వారికి అండగా నిలుస్తూ, పోలీస్, వైద్య, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ వంటి సమగ్ర సేవలను ఒకే వేదిక ద్వారా అందించడంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నల్గొండలోని భరోసా కేంద్రాన్ని సందర్శించి, కేంద్రం ద్వారా బాధితులకు అందిస్తున్న వివిధ సేవలను పరిశీలించారు. భరోసా కేంద్రం సిబ్బందితో మాట్లాడి మహిళలు, బాలికలు మరియు చిన్నారులకు అందిస్తున్న పోలీస్ సహాయం, వైద్య సేవలు, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.భరోసా కేంద్రంలోని కౌన్సెలింగ్ గదులు, బాధితులకు అందిస్తున్న సహాయ సేవలు, కేసుల నిర్వహణ విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. బాధితులకు సత్వర సహాయం అందించడంతో పాటు, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ భరోసా కల్పించాలని సిబ్బందికి సూచించారు.బాధితులు తమ సమస్యలను ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా తెలియజేసే విధంగా సానుకూలమైన, నమ్మకమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. బాధిత మహిళలు, బాలికలు , చిన్నారుల పట్ల సానుభూతి, గోప్యత, గౌరవంతో వ్యవహరిస్తూ వారికి అవసరమైన పోలీస్, వైద్య, న్యాయ , మానసిక సహాయాన్ని సత్వరమే అందించాలని సూచించారు.బాలలపై లైంగిక నేరాల కేసుల్లో బాధిత చిన్నారుల మానసిక స్థితిని దృష్టిలో ఉంచుకుని చైల్డ్ ఫ్రెండ్లీ విధానంలో విచారణ, కౌన్సెలింగ్ , ఇతర సహాయ సేవలను అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా సంబంధిత పోలీస్ అధికారులు, వైద్య, న్యాయ , ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి కేసును సున్నితమైన అంశంగా పరిగణించి, ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, అవసరమైనప్పుడు చట్టపరమైన చర్యలు చేపట్టడంతో పాటు బాధితులకు నిరంతరం సహకారం అందించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. కేసుల పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ బాధితులకు న్యాయం జరిగే వరకు అవసరమైన సహాయాన్ని అందించాలని సూచించారు.భరోసా కేంద్రం బాధితులకు "అండగా నిలిచే కేంద్రంగా" పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పేర్కొన్నారు. మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎలాంటి ఇబ్బంది ఎదురైనా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, భరోసా కేంద్రం ఇన్చార్జ్ ఎస్ఐ అఫ్రీన్, ఎస్ఐ గౌస్, ఏఎస్ఐ అబేదా, శ్రీనివాస్, భరోసా కేంద్రం కోర్డినేటర్ నళిని,సిబ్బంది, సంబంధిత పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రుల, నిమజ్జోత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

## రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, ఆగస్టు 14 (లోకల్ గైడ్): పాతనగరంలోని చాంద్రాయణగుట్ట, బహదూర్ పురా నియోజకవర్గాలలో సెప్టెంబర్ 14 న ప్రారంభమయ్యే వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బుద్వేల్ లో గల రాజేంద్రనగర్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 14 నుంచి 11 రోజులపాటు నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని అన్నారు. ఉత్సవాల సందర్భంగా కావలసిన అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. రోడ్లు,వీధి దీపాలు, పారిశుద్ధ్యం లాంటి పనులు సక్రమంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫలక్నామా ఫ్లైఓవర్ వరకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ఆర్చీలను తొలగించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరడం జరిగిందని, వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి ప్రతి వీధిలో వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ నరేందర్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ లో పాపయ్య, సరిత, సురేందర్ లతో పాటు పాత నగర బిజెపి నాయకులు కౌడి మహేందర్, జె నవీన్ యాదవ్, నందకిషోర్, ప్రభాకర్ రావు, ప్రవీణ్ యాదవ్, శ్రీనివాస్, పొన్న శ్రీనివాస్, అడిగే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైడ్ ఆఫ్ ఇండియా జాతీయ పురస్కారం అందుకున్న - మానవ హక్కుల మహిళ అధ్యక్షులు కర్ణ కీర్తి సమీరా రెడ్డి



లోకల్ గైడ్ తెలంగాణ నాగార్జునసాగర్ ఆగస్టు 14 :--దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్లోని పబ్లిక్ గార్డెన్,తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరి యంలో ఘనంగా ప్రైడ్ ఆఫ్ ఇండియా 2026 జాతీయ అవార్డులను ప్రదానం కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ వేడుకలో భాగంగా,తెలంగాణ మానవ హక్కుల రాష్ట్ర మహిళా అధ్యక్షులు కర్ణ కీర్తి సమీరా రెడ్డిని సాలువాతో సన్మానించి ప్రైడ్ ఆఫ్ ఇండియా 2026 జాతీయ అవార్డును అందజేశారు.అలాగే వివిధ రంగాలలో విశేష సేవలందించిన ప్రముఖులకు ఈ వేదికపై పురస్కారాలు అందజేయగా, కీర్తి సమీరా రెడ్డి సేవలను గుర్తించి నిర్వాహకులు ఈ జాతీయ అవార్డుతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె తండ్రి రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి,పలువురు ప్రముఖులుమానవ హక్కుల సంఘం ప్రతినిధులు మరియు కుటుంబ సభ్యులు ఆమెకు ఘనంగా అభినందనలు తెలిపారు,అవార్డు గ్రహించడం పట్ల కర్ణ కీర్తి సమీరా రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూభవిష్యత్తులోనూ ప్రజా సేవకుమహిళల హక్కుల పరిరక్షణకు మరింత అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ వేడు కల ఏర్పాట్లను పరిశీలిం చినకలెక్టర్ ప్రియాంక



నారాయణపేట ఆగస్టు 14: స్వతంత్ర దినోత్సవ వేడుక లను ఘనంగా, విజయవం తంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రియాంక శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీను, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ తదితర అధికారులతో కలిసి వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రజలు, విద్యా ర్థులు, అధికారులు హాజర య్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యార్థులు మరియు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్టాల్స్ ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వేడుకల సందర్భంగా ట్రాఫి క్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, వీఐపీలు, ప్రజలు, విద్యార్థుల రాకపో కలకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా సమన్వయం తో చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా ప్రతి శాఖ తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదన పు ఎస్పీ రియాజ్ హుల్ హక్ పోలీస్ శాఖ తరపున చేపట్టిన భద్రతా ఏర్పాట్లను వివరించారు. పరేడ్, ప్రజల రాకపోకలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సంబంధిత పోలీ స్ అధికారులకు అవసరమై న సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహ సీల్దార్, టౌన్ ఎస్ఐ వెంకటే శ్వర్లు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో పంటల పరి శీలన రైతులకు సమగ్ర వ్యవసాయ సూచనలు



నారాయణపేట ఆగస్టు 14:నారాయణపేట మండలం సింగారం గ్రామంలో రైతుల పొలాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, నారాయణ పేట సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసా య విస్తరణ అధికారి అని ల్ సందర్శించి వరి, పత్తి, కంది పంటల పరిస్థితిని పరిశీలించారు. ఈ సంద ర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి పంటల ప్రస్తుత స్థితి, ఎరువుల వినియోగం, కలుపు నివారణ, తెగుళ్లు మరియు చీడపీడల నియం త్రణకు సంబంధించి పలు సూచనలు చేశారు.వరి పంటలో ఎరువుల వినియోగంవరి పంటలో నత్రజని ఎరువులను ఒకేసారి కాకుండా పంట దశలను బట్టి విడతలుగా వేయాల ని, భాస్వరం, పొటాష్ ఎరువులను అవసరానికి అనుగుణంగా వినియోగిం చాలని సూచించారు. ముఖ్యంగా పైరుకు అవస రమైన సమయంలో నత్రజ ని అందించడం ద్వారా మంచి పెరుగుదల, దిగుబ డి సాధించవచ్చని తెలిపా రు. అధిక మోతాదులో యూరియా వాడకాన్ని నివారించాలని రైతులకు సూచించారు.పత్తి పంటలో సమతుల్య పోషక యాజమాన్యంపత్తి పంట ప్రారంభ దశలో అవసరమైన ప్రాథమిక ఎరువులతో పాటు, పంట ఎదుగుదల దశను బట్టి నత్రజని, పొటాష్ను విడత లుగా అందించాలని తెలి పారు. అధికంగా యూరి యా వినియోగించడం వల్ల పంటలో అధిక వృక్ష పెరు గుదల ఏర్పడి పూత, కాయల ఏర్పాటుపై ప్రతి కూల ప్రభావం చూపే అవ కాశం ఉందని రైతులకు వివరించారు.కంది పంటలో వాడిపోయే తెగులు నివారణకంది పంటను పరిశీలించిన అధికారులు విల్ట్ (ఎండు తెగులు) లక్షణాలను గుర్తించి, వ్యాధి సోకిన మొక్కలను పొలంలో ఉంచకుండా తొలగించి నాశనం చేయాలని సూచించారు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా తగిన డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, పంట మార్పి డిని పాటించాలని తెలిపా రు. విత్తన శుద్ధి, జీవ నియంత్రణ పద్ధతులు అవసరమైనప్పుడు సిఫా రసు చేసిన శిలీంద్రనాశ కాలను ఉపయోగించడం ద్వారా విల్ట్ను నియంత్రిం చవచ్చని వివరించారు.కంది పంటలో కలుపు నివారణకంది పంటలో ప్రారంభ దశలోనే కలుపు మొక్కల ను సమర్థవంతంగా నియంత్రించాలని అధికారులు సూచించారు. పంట దశ, నేల పరిస్థితి మరియు కలుపు రకాలను బట్టి సిఫా రసు చేసిన కలుపు నివార ణ మందులను లేబుల్ సూచనల ప్రకారం ఉపయో గించాలని తెలిపారు. అవ సరమైన చోట అంతరకృషి, చేతి కలుపు తగిన హెర్బి సైడ్లను సమగ్ర కలుపు యాజమాన్యంలో భాగంగా వినియోగించాలని సూచిం చారు.ఈ సందర్భంగా డా. ఈటెల సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులు ఎరువులు, పురుగుమం దులు,కలుపు నివారణ మందులను తమ ఇష్టాను సారం కాకుండా పంట దశ, నేల పరిస్థితి శాస్త్రీయ సిఫారసుల ప్రకారం వినియోగించాలని సూచిం చారు. పంటల్లో సమస్యలు కనిపించిన వెంటనే వ్యవ సాయ శాఖ అధికారులను సంప్రదించి సరైన యాజ మాన్య పద్ధతులను పాటిం చాలని రైతులకు తెలి పారు.రైతుల పొలాలను నేరుగా సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలిస్తూ, సమస్యలకు క్షేత్రస్థాయిలో నే శాస్త్రీయ పరిష్కారాలను అందించడం ద్వారా తెలం గాణ రైతు విజ్ఞాన కేంద్రం, నారాయణపేట రైతులకు నిరంతరం సాంకేతిక సహ కారం అందిస్తుందని అధికారులు తెలిపారు.

## పటిష్ట బందోబస్తు...విస్తృత తనిఖీలు ఎస్పీ వినీత్



నారాయణపేట ఆగస్టు 14 : ఆగస్టు 15 స్వాతం త్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకొని నారాయణపేట జిల్లాలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో శుక్రవారం బాంబ్ స్క్వాడ్ పోలీసు బృందం, పోలీస్ జాగిలాలతో విస్తృ త తని ఖీలు నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, కోర్టు ప్రాంగణం, ప్రధాన చౌరస్తా లు, జనసామర్థ్యం అధికం గా ఉండే ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టింది. అనుమానా స్పద వస్తువులు, బ్యాగు లు, సంచులు, వాహనాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారు.స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసు బందోబస్తు, నిఘా చర్యల ను ముమ్మరం చేసినట్లు జిల్లా ఎస్పీ వినీత్ తెలిపా రు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పద వస్తు వులు, బ్యాగులు, సంచులు లేదా వాహనాలు కనిపించి నా వెంటనే సమీప పోలీసు లకు సమాచారం అందించా లని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత కోసం పోలీసులకు సహకరించా లని కోరారు.

## పోలీసు కవాతును పరిశీలించిన అదనపు ఎస్పీ రియాజ్



నారాయణపేట ఆగస్టు 14 :స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నారాయణ పేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో కొనసాగుతున్న పరేడ్ ఫైనల్ ప్రాక్టీస్ కవాతు ను అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్ శుక్రవా రం పరిశీలించారు.ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ సిబ్బందితో నిర్వహిస్తున్న పరేడ్ రిహార్సల్స్ను మార్చ్ పాస్ట్, కవాతు, బ్యాండ్ సమన్వయం తదితర అంశాలను అదనపు ఎస్పీ పరిశీలించారు.పరేడ్లో సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, సమన్వయం, ఏకరూపత పాటించాలని అదనపు ఎస్పీ సూచించా రు.ఈ పరేడ్ రిహార్సల్స్ కు ఆర్ఐ విజయ్ భాస్కర్ పరేడ్ కమాండర్ గా నిర్వ హిస్తున్నారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేటలో బిజెపి భారీ ర్యాలీ యాత్ర పాల్గొన్న రాష్ట్ర నేతలు



నారాయణపేట ఆగస్టు 14: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు నారాయణ పేట జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ జిల్లా ప్రధాన కార్య దర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలక తీతంగా శుక్రవారం ఉద యం 10 గంటలకు భారీ తీరంగా ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ స్థానిక బసవేశ్వర మందిరం నుంచి చౌక్ బజార్,సెంటర్ చౌక్, విరసావర్కర్ చౌరస్తా గుండా సత్యనారాయణ స్వామి చౌరస్తా వరకు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరా జు, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురా వు నామాజి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్ పాండు రెడ్డి,సంగారెడ్డి ఇంఛార్జ్ పగడకుల శ్రీనివాసులు సీనియర్ నాయకులు కొండయ్య మాట్లాడుతూ ధర్మ రక్షణ దేశ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు జాతీయ జెండా ఆవిష్కరించి ఐక్యత ప్రదర్శించి ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడురఘురామయ్యా గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి,కౌన్సి లర్ల,జిల్లా మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవం కోసం కొట్లాడి ప్రత్యేక తెలంగాణను తెచ్చుకున్నాము

తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్తోనే సాధ్యం.

రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .



లోకల్ గైడ్ తెలంగాణ. మునుగోడు .ఆగస్టు 14. చౌటుప్పల్ లోని సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు నిన్న చేసిన వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా స్పష్టం చేశారు .నేనెక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించలేదు,విమర్శించిను కూడా అన్నారు.బయట నుండి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే చెప్పా. అన్నారు .నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయం గుర్తు చేశా అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలి అని కోరారు. సీమాంధ్ర పాలకులు,సీమాంధ్ర మీడియా చెప్పు చేతల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం నడపవద్దని కోరుతున్నా అన్నారు .ఆత్మగౌరవం కోసం కొట్లాడి ప్రత్యేక తెలంగాణను తెచ్చుకున్నాము అన్నారు .ప్రజా పాలన అంటే పేదల కోసం పని చేయాలి..పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదు....తెలంగాణ ఇచ్చింది,తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు.

## కాకతీయ నాటక కళాపరిషత్ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు14(లోకల్ గైడ్ న్యూస్):శ్రీ వెంకటేశ్వర నాట్య కళాపరిషత్ తిరుపతి వారి గరుడ అవార్డ్స్ 2026 జాతీయ స్థాయి నాటక పోటీలలో కాకతీయ నాటక కళాపరిషత్ వరంగల్ మహారాణి రుద్రమదేవి చారిత్రాత్మక పద్య నాటకం ప్రథమ బహుమతి సాధించారు. ఆ సంస్థ అధ్యక్షులు రాధారపు సంజీవరెడ్డి శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, కే ఆర్ నాగరాజు ని సుబేదారిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రథమ బహుమతి వచ్చిన సందర్భంగా వారికి ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. తిరుపతిలో జరిగే ఈ కార్యక్రమానికి వెళ్లడానికి సభ్యులకు ఎమ్మెల్యే తన వంతుగా గత వారం కిందట ముప్పైఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. కళాకారులకు రావలసిన ప్రభుత్వపథకాలను అందజేయడం లో కృషి చేస్తానన్నారు.మరిన్ని పోటీలలో పాల్గొని వరంగల్ కు పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తిరుపతి ప్రసాదాన్ని ఎమ్మెల్యే కు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆకుల సదానందం నాటకంలోని కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి.



**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి.**

లోకల్ గైడ్ తెలంగాణ మునుగోడు. ఏప్రిల్ 14.ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ని గద్దె దించాల్సిందేనని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, ఎల్ శ్రావణ్ కుమార్ అన్నారు.శుక్రవారం సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రచార యాత్ర లో భాగంగా నల్లగొండ పట్టణం లో జరిగిన సిపిఐ ప్రజా చైతన్య యాత్రకు వారు ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలను పెంచి సామాన్యులు బతకలేని పరిస్థితిని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని,పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరల పెంపు అడ్డు అదుపు లేకుండా పెంచుతున్నారని ప్రజల పై ఏమాత్రం బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోడీకి చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. విద్యావ్యవస్థను గాడిన పెట్టలేని కేంద్ర బిజెపి సర్కార్ యువత నుండి వస్తున్న వ్యతిరేకతను తగ్గించుకోవడంలో కంటి తుడుపు చర్యలు చేశారు. విద్యార్థులతో పెట్టుకుంటే ఎం జరుగుతుందో మోదీ కళ్లారా చూసారని అన్నారు.దేశంలోని విద్యారంగం నుండి మొదలుకొని అనేక రాజ్యాంగబద్ధ సంస్థలకు అధిపతులుగా ఆర్ఎస్ఎస్ సంబంధించిన వారిని నియమించిన తర్వాతనే వ్యవస్థలు పతనావస్థకు చేరుకున్నాయనేది వాస్తవం అన్నారు. 12 ఏళ్ల కాలంలో ఏనాడు బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన ఒక్క మాట కూడా మాట్లాడని ఆర్ఎస్ఎస్ ఇవాళ బయటకు వచ్చి పచ్చి మోసం, దగా చేయడానికి ప్రగల్బాలు పలుకుతున్నదని అన్నారు.ఈ విషయాన్ని ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన యువతరంపై ఇంకా వివిధ రాష్ట్రాలలో కేసులు పెడుతూ బెదిరిస్తూ ఇబ్బందులు గురిచేస్తున్న సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని కనీస వేతనాలు అందుకోలేని కార్మిక వర్గం శ్రమదోపిడికి గురవుతున్నదని, లక్షలాదిమంది ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కోల్పోతున్న తరుణంలో మరింత నిరుద్యోగాన్ని పెంచే విధంగా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు చేస్తున్నదని అన్నారు.కొత్త ప్రభుత్వ పరిశ్రమల ఊసులేదని,ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని అన్నారు.ప్రజలను పట్టించుకోని ప్రభుత్వ పథకాలు అందించాల్సింది పోయి కేవలం మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేవుళ్ళ పేరుతో బీజేపీ చేస్తున్న రాజకీయం ఎంతో కాలం చెల్లదని అన్నారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగం,పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడుకునే క్రమంలో సిపిఐ పార్టీ సెప్టెంబర్ 1వ,తారీఖున లక్షలాది మందితో రామ్ లీలా మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు కదలి రావాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి ,ఏం నందం, బాసాని వెంకటయ్య, కే నారాయణ, లింగయ్య ,రమేశ్ ,గుండె రవి ,రెవల్లి యాదయ్య, జి నరేందర్ , రామకోటి,యూసుఫ్ యాదగిరి, పి నరసింహ,చాంద్ పాషా, కే వెంకటేశం, అంజయ్య .తదితరులు పాల్గొన్నారు. ముందుగా నల్లగొండ పట్టణంలోని పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నేతకు నాయకుల పరామర్శ

ఉసిరికాయలపల్లికి తరలివెళ్లిన కాంగ్రెస్ నేతలు.. ఆర్థిక సహాయం అందించేందుకు నిర్ణయం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 14 : ఉసిరికాయలపల్లి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దం వెంకటేశ్వర్లు ఇటీవల కిడ్నీ ఆపరేషన్లు చేయించుకుని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు విషయం తెలుసుకున్న సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆయనను పరామర్శించారు. ఉసిరికాయలపల్లిలోని ఆయన స్వగృహానికి వెళ్లిన నాయకులు వెంకటేశ్వర్లును కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న సీనియర్ నాయకుడైన గద్దం వెంకటేశ్వర్లుకు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో, ఆయనకు అండగా నిలవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిర్ణయించారు. వైద్య ఖర్చుల భారాన్ని కొంతమేర తగ్గించేందుకు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు పనిచేసిన సీనియర్ నాయకుడికి కష్టకాలంలో అండగా నిలవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. వెంకటేశ్వర్లు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో గిద్దవారిగూడెం సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనంతరామయ్య, మాజీ సర్పంచ్ బద్రు నాయక్, నట్టు వీరభద్రం, అజ్మీర వెంకటేశ్వర్లు, గుమిడి నరసింహారావు, గుగులోతు వీరన్న, పులి భూక్యా బస్సీలాల్, వినాయక్, రాందాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోరబండ సైట్ త్రీ లోనిడీసెంట్ కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సన్నాహాలు



కుత్బుల్లాపూర్ , ఆగస్టు14, (లోకల్ గైడ్ ప్రతినిధి)స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డీసెంట్ కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థులు ఉత్సాహంగా వేడుకలకు సిద్ధమవుతున్నారు. సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకత, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలావివిధకార్యక్రమాలనునిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, లెమన్ అండ్ స్పూన్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను చేతబట్టి విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో డీసెంట్ కాన్సెప్ట్ స్కూల్ ఫౌండర్ అండ్ కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటర్ షెహనాజ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి, క్రమశిక్షణ,ఐక్యత వంటి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని వారు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు

## సికింద్రాబాద్ జిల్లా మరియు కంటోన్మెంట్ నియోజకవర్గానికి నూతనంగా ఎంపికైన జిల్లా మరియు నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు

ప్రతినిధులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



కుత్బుల్లాపూర్ ఆగస్టు 14 (లోకల్ గైడ్ ప్రతినిధి)నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులందరికీ ఎమ్మెల్యే శ్రీగణేష్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని, జిల్లాలో నియోజకవర్గంలో ఎస్సీ వర్గాల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో నూతనంగా ఎంపికయిన సికింద్రాబాద్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ శ్యామ్ సుందర్, వైస్ చైర్మన్ +. వివేక్, జనరల్ సెక్రటరీలు గజ్వేల్ భరత్, వెంకటేష్, సుందర్ రాజన్, సెక్రటరీలు ఇ. జోషువా, ఇ. జీవన్ తదితరులు కంటోన్మెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కు నూతనంగా ఎంపికయిన ఎస్సీ సెల్ చైర్మన్ నాగులపల్లి మల్లేష్, వైస్ చైర్మన్ బాబు రావు, 8 వార్డుల సభ్యులు శరత్ బాబు వార్డు 1, కొండపి యాదగిరి వార్డు 2, లింగని ఉత్తయ్య వార్డు 3, బోజ మహేష్ వార్డు 4, ఐట్టు బిక్షపతి వార్డు 5, ఆడమ అవినాష్ వార్డు 6, డి. రాకేష్ వార్డు 7, నవీన్ వార్డు 8 మొండా డివిజన్ నుండి రాపర్తి శివకుమార్ తదితరులు ఎమ్మెల్యేను కలిశారు.

## విద్యార్థులకు నూతన షూస్ పంపిణీ.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)తాళ్ళగురిజాల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం నూతన షూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థుల సౌకర్యం,ఆరోగ్యం పాఠశాల పట్ల వారి ఆసక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఈ నూతన షూస్‌ను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపైనే దృష్టి పెట్టాలని,పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలుస్తు,విద్యాభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.విద్యార్థులు చిరునవ్వే మన గ్రామ భవిష్యత్తు అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,బెల్లంపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వంగ రాములు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ రెడ్డి,తాళ్ళగురిజాల కార్యదర్శి వరప్రసాద్,వార్డు మెంబర్ గజుల వెంకటేష్,ఉపాధ్యాయులు మల్లేష్,సత్యనారాయణ,ప్రదీప్,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ ప్రెసిడెంట్ చిలుముల సాయికుమార్,బాల నాందేవ్,రంగు సందీప్,తోట నరేష్,సలీం,గుమ్మడి దుర్గారాజు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అల్పాహారం దాత మహేందర్ చౌదరి కుమారుడు అరవింద్ చౌదరి జ్ఞాపకార్థం పేదలకు బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో శుక్రవారం అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు,నిరుపేదలు,కూలీలు,ఆటో డ్రైవర్లు,బాటసారులు,చిరు వ్యాపారస్తులు సుమారు 200మందికి అల్పాహారం పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు రంగ రామన్న,కంటెవాడ నాగేష్ కుమార్,కజ్జం రమేష్,ఐలయ్య,గెల్లి జయరాం యాదవ్,రాజం,మల్లేష్,రాజయ్య, వెంకట రాజం, శ్రీనివాస్,లింగయ్య,సత్తయ్య,కనకయ్యగౌడ్,శంకర్ గౌడ్,సుకుమార్, లక్ష్మినారాయణ,ఓదెలు,నరేష్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంతో పచ్చదనం.. డ్రై డేతో పరిశుభ్రతకు పెద్దపీట

20వ వార్డులో కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు -- అభివృద్ధికి మరిన్ని హామీలు



వైరా ఆగస్టు 14: లోకల్ గైడ్:వైరా: పచ్చదనం, పరిశుభ్రతే లక్ష్యంగా వైరా మున్సిపాలిటీ 20వ వార్డులో కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో హరితహారం, డ్రై డే కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కాపా చంద్రకళ మురళీకృష్ణ హాజరై మొక్కలు నాటారు.హరితహారంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం, సీఎస్ఐ చర్చి సమీపంలో చైర్‌పర్సన్, కౌన్సిలర్‌తో పాటు పలువురు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డా. కాపా చంద్రకళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని, పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు.అనంతరం కుట్టుమిషన్ కేంద్రాన్ని సందర్శించిన చైర్‌పర్సన్.. కేంద్ర అభివృద్ధికి భవిష్యత్తులో అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ప్రయోజనార్థం గ్రంథాలయం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. హరితహారం, డ్రై డే కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఫ్లెక్స్ బోర్డులను ఏర్పాటు చేశారు.ఏళ్ల సమస్యకు పరిష్కారం20వ వార్డులోని రైస్ మిల్లుల రోడ్డులో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వీధిదీపాల సమస్యకు కూడా పరిష్కారం లభించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కాపా చంద్రకళ మురళీకృష్ణ సహకారంతో కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ప్రత్యేక చొరవ తీసుకుని కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు, చైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.20వ వార్డును పచ్చదనం, పరిశుభ్రతతో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో పువ్వాళ్ల రాము, వంకడోత్ బిక్యా, హుస్సేన్, వెంకటేశ్వర్లు, రాము, ఉయ్యూరు రామకృష్ణ, ఉప్పి, తోటకూర శ్రీకాంత్, వెంకన్న, బాల్య, దుర్గయ్య, పండు, జాలా మహాలక్ష్మి, పృథ్వీరాజ్, నరసింహారావు, రామకృష్ణరెడ్డి, రామారావు, నాగరాజు, పల్లపు కొండలు, నిరోషా, నవీన, కృష్ణ, రమాదేవి, రాజారావు, బుజ్జి, విలియం తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రజావాణి సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈనెల17నుండి ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ అన్నారు.శుక్రవారం జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో ప్రజావాణి పర్యవేక్షకులు శ్రావణ్,ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్,హెచ్ హెచ్ ఆర్ పి సుమన్ లతో కలిసి జూనియర్ అసిస్టెంట్లు,కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండల స్థాయిలో ప్రజల నుండి సమస్యలు,ఫిర్యాదులను స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి,సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.డేటా ఎంట్రీ,ఫిర్యాదుల నమోదు,రసీదు జారీ,వివరాల నమోదు తదితర సాంకేతిక అంశాలపై సాంకేతిక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ప్రజలకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో యంగ్ వీడియోస్(చిన్న వయసులో భర్తలు కోల్పోయిన వారు) సంఖ్య పెరగడానికి కారణం తాగుడే.

గ్రామాల అభివృద్ధిలో వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరం సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి జరుగుతుంది . గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలు సమయపాలన పాటించాల్సిందే ..

.మునుగోడు మండల పరిషత్ కార్యాలయ అభివృద్ధి సమావేశంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




లోకల్ గైడ్ తెలంగాణ. మునుగోడు. ఏప్రిల్ 14. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అది సాధ్యమవుతుందని, గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడీ భవనం, పాఠశాల భవనం, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్ర భవనాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగానే నిర్మాణం చేపట్టాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు .నూతన సర్పంచులు ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా మునుగోడు లోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అభివృద్ధి సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి పాల్గొన్నారు .వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి రిపోర్టు ను అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన జరగాలంటే ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు..విద్యుత్తు, ఇందిరమ్మ గృహాలు పెన్షన్లు, వ్యవసాయం, రోడ్లు, రెవెన్యూ, తదితరు అంశాలపై చర్చించారు..90 శాతం అనారోగ్యానికి కారణం మనం త్రాగే నీరని గ్రామాలలో త్రాగునీరు కోసం, బోరు నీరు కోసం విడివిడిగా వాటర్ ట్యాంకులు మైంటైన్ చేస్తున్నారా లేదా అని అధికారులు అడిగి తెలుసుకున్నారు. కచ్చితంగా వేరువేరు ట్యాంకులను మైంటైన్ చేయాల్సిందేనని అధికారులను ఆదేశించారు . రెండున్నర సంవత్సరాలు ప్రయత్నిస్తే అభివృద్ధి పనులు సర్పంచులు అభివృద్ధి పనులకు సహకరించాల .మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 400 రోడ్లు వస్తున్నాయని, ఇప్పటికే చాలా రోడ్ల అభివృద్ధి జరుగుతుందని,, అభివృద్ధికి పార్టీలకతీతంగా సర్పంచులు సహకరించాలన్నారు... గ్రామాలలో చిన్నతనంలోనే వితంతువులు అవుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతుందని దీనికి ప్రధాన కారణం తాగుడే అన్నారు.. బెల్ట్ షాపుల నిర్మూలన తో మునుగోడులో కొంత తగ్గిందని, అక్కడక్కడ చాటుమాటుగా అమ్ముతున్న వాళ్లను కూడా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు..జనాభా ఎక్కువగా ఉన్న గ్రామపంచాయతీలు జనాభా మధ్యస్థంగా ఉన్న గ్రామపంచాయతీలు జనాభా తక్కువగా ఉన్న గ్రామపంచాయతీలకు భవనాల నిర్మాణాలలో వ్యత్యాసం ఉంటుందని జనాబాకు తగ్గట్టుగా నిధుల కేటాయింపు జరపాల్సి ఉందన్నారు. .గ్రామాలు అభివృద్ధి జరగాలంటే ముందుగా గ్రామపంచాయతీ సెక్రటరీలు బాగా పనిచేయాలని, సెక్రటరీలు సమయపాలన కచ్చితంగా పాటించాల్సిందేనని, సమయపాలన పాటించని వారు ఈ నియోజకవర్గంలో పని చేయాల్సిన అవసరం లేదని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో పాటు, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, అందరు మార్కెట్ కమిటీ చైర్మన్ తోటి నారాయణ,మండల ప్రత్యేక అధికారి డిపిఓ తరుణ్ చక్రవర్తి, ఎమ్మార్వో నరేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల మండలాధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, మండల ప్రముఖులు పాల్గొన్నారు....

## శ్రీ లోకపల్లి లక్ష్మమ్మ ఆయ అభివృద్ధికి 51 వేల విరాళం



నారాయణపేట ఆగస్టు 14:నారాయణపేట మండలం శ్రీ లోకపల్లి లక్ష్మమ్మ ఆలయ అభివృద్ధి కోసం శ్రావణమాసం తొలి శుక్రవారం అమ్మవారి భక్తుడు రిటైర్డ్ టీచర్ బాలకృష్ణ రూ. 51,000 సమర్పించారు.ఈ కార్యక్ర మాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ పిల్లి నరసింహులు, ఎంపీటీసీ లప్ప అశోక్ ,జయలకంఠ కన్న జగదీష్,లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి వేముల మధుసూదన్ రెడ్డి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎర్రజెండా బాటలో నడిచిన మాచర్ల పుల్లమ్మకు కన్నీటి నివాళి

అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం.. పుల్లమ్మ సేవలు చిరస్మరణీయం: సీపీఎం నేత మెరుగు సత్యనారాయణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 14 : అణగారిన, పీడిత ప్రజల బతుకుల్లో వెలుగులు నింపేందుకు ఎర్రజెండా స్ఫూర్తితో సాగిన మాచర్ల పుల్లమ్మ జీవితం కమ్యూనిస్టు ఉద్యమానికి ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ అన్నారు. వృద్ధాప్య సమస్యలతో శుక్రవారం చీమలపాడు గ్రామంలో మృతి చెందిన సీపీఎం బలమైన సానుభూతిపరురాలు మాచర్ల పుల్లమ్మ మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి ఆయన ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ.. చీమలపాడు ప్రాంతంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, కూలీలు, పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం సాగిన అనేక పోరాటాల్లో పుల్లమ్మ తనవంతు పాత్ర పోషించారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అచంచల విశ్వాసంతో, కుటుంబాన్ని సైతం కమ్యూనిస్టు ఉద్యమం వైపు నిలబెట్టేందుకు ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు.పేదలు, కూలీలు, రైతుల సమస్యలపై ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలకు పుల్లమ్మ అందించిన సహకారం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె జీవితం ధన్యమైందని, నేటి యువత, మహిళలు పుల్లమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాల బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మాచర్ల పుల్లమ్మ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఎం నాయకులు పేర్కొంటూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.నివాళులర్పించిన వారిలో సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, మండల కార్యదర్శివర్గ సభ్యులు అజ్మీర శోభన్‌బాబు, మండల కమిటీ సభ్యులు, చీమలపాడు శాఖ కార్యదర్శి యనమనగండ్ల రవిబాబు, రేలకాయలపల్లి శాఖ కార్యదర్శి రేమల్లె వీరస్వామి, రేలకాయలపల్లి చెరువు సొసైటీ అధ్యక్షులు ఎరిపోతు భద్రయ్య, పార్టీ సభ్యులు షేరు వెంకటేశ్వర్లు, ఎస్‌కే. చిన్న సైదులు, రాచర్ల రణధీర్, మృతురాలి కుమారుడు మాచర్ల రమేష్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్,విద్యాధికారి పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య అన్నారు.శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండలం సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను డిఈఈ,ఈ డబ్ల్యు ఐ డి సి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి,మండల పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని,ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.అభివృద్ధి పనులలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామంలో పంట కుంట మార్కింగ్ పనులను పరిశీలించి నిబంధనల ప్రకారం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,వంటశాల,పారిశుధ్యం,మధ్యాహ్న భోజనం నాణ్యత,పరిసరాలను పరిశీలించి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు,గుత్తేదారును ఆదేశించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు,విద్యాబోధన,వసతి,భోజనం నాణ్యత అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.బేస్ లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని,పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని,హాజరు పట్టికలు,నిర్వహణ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు.

## పంద్రాగస్టు వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్



లోకల్ గైడ్ నిజామాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 14 : జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, శనివారం ఉదయం 9.30 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్ లో పంద్రాగస్టు వేడుకకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, బారికేడింగ్, సీటింగ్ అరేంజ్ మెంట్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లు తదితర వాటిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, యువత విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన ఆకట్టుకునే రీతిలో ఉండాలని అన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు కలెక్టరేట్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలో పాల్గొని, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకకు సైతం హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
ద్విభాషా దినపత్రిక

# ఎర్రజెండా బాటలో నడిచిన మాచర్ల పుల్లమ్మకు కన్నీటి నివాళి

అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం.. పుల్లమ్మ సేవలు చిరస్మరణీయం: సీపీఎం నేత మెరుగు సత్యనారాయణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 14 : అణగారిన, పీడిత ప్రజల బతుకుల్లో వెలుగులు నింపేందుకు ఎర్రజెండా స్ఫూర్తితో సాగిన మాచర్ల పుల్లమ్మ జీవితం కమ్యూనిస్టు ఉద్యమానికి ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ అన్నారు. వృద్ధాప్య సమస్యలతో శుక్రవారం చీమలపాడు గ్రామంలో మృతి చెందిన సీపీఎం బలమైన సానుభూతిపరురాలు మాచర్ల పుల్లమ్మ మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి ఆయన ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ.. చీమలపాడు ప్రాంతంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, కూలీలు, పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం సాగిన అనేక పోరాటాల్లో పుల్లమ్మ తనవంతు పాత్ర పోషించారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అచంచల విశ్వాసంతో, కుటుంబాన్ని సైతం కమ్యూనిస్టు ఉద్యమం వైపు నిలబెట్టేందుకు ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు.పేదలు, కూలీలు, రైతుల సమస్యలపై ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలకు పుల్లమ్మ అందించిన సహకారం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె జీవితం ధన్యమైందని, నేటి యువత, మహిళలు పుల్లమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాల బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మాచర్ల పుల్లమ్మ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఎం నాయకులు పేర్కొంటూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.నివాళులర్పించిన వారిలో సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, మండల కార్యదర్శివర్గ సభ్యులు అజ్మీర శోభన్‌బాబు, మండల కమిటీ సభ్యులు, చీమలపాడు శాఖ కార్యదర్శి యనమనగండ్ల రవిబాబు, రేలకాయలపల్లి శాఖ కార్యదర్శి రేమల్లె వీరస్వామి, రేలకాయలపల్లి చెరువు సొసైటీ అధ్యక్షులు ఎరిపోతు భద్రయ్య, పార్టీ సభ్యులు షేరు వెంకటేశ్వర్లు, ఎస్కే. చిన్న సైదులు, రాచర్ల రణధీర్, మృతురాలి కుమారుడు మాచర్ల రమేష్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి జిల్లా అదనపు కలెక్టర్,విద్యాధికారి పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య అన్నారు.శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండలం సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను డిఈఈ,ఈ డబ్ల్యు ఐ డి సి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి,మండల పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని,ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.అభివృద్ధి పనులలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామంలో పంట కుంట మార్కింగ్ పనులను పరిశీలించి నిబంధనల ప్రకారం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,వంటశాల,పారిశుధ్యం,మధ్యాహ్న భోజనం నాణ్యత,పరిసరాలను పరిశీలించి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు,గుత్తేదారును ఆదేశించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు,విద్యాబోధన,వసతి,భోజనం నాణ్యత అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.బేస్ లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని,పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని,హాజరు పట్టికలు,నిర్వహణ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు.

# పంద్రాగస్టు వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్



లోకల్ గైడ్ నిజామాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 14 : జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, శనివారం ఉదయం 9.30 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్ లో పంద్రాగస్టు వేడుకకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, బారికేడింగ్, సీటింగ్ అరేంజ్ మెంట్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లు తదితర వాటిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.




ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, యువత విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన ఆకట్టుకునే రీతిలో ఉండాలని అన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు కలెక్టరేట్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలో పాల్గొని, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకకు సైతం హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఫిర్యాదు చేసి 5 నెలలు గడిచినా చర్యలు లేవు

అక్రమ నిర్మాణాన్ని తక్షణమే తొలగించాలని తహసీల్దార్‌కు వినతి



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :చర్ల మండల కేంద్రంలోని సాయిబాబా గుడి మెట్ల పక్కన రోడ్డుకు సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మించి, అందులో హోటల్ నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని త్రివర్ణ భూమి తెలుగు దినపత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు చర్ల మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా త్రివర్ణ భూమి జిల్లా స్టాఫర్ కే. ప్రమోద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయంలో చర్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత 5 నెలల క్రితం, 7 మార్చి 2026న చర్ల మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఫిర్యాదు చేసి 5 నెలలు గడిచినా అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడంపై ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయంలో అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల్లో రెవెన్యూ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. సాయిబాబా గుడి మెట్ల వద్ద రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఇంటిని తొలగించడంతో పాటు, అక్కడ హోటల్ నిర్వహిస్తున్న వారిపై నిబంధనల ప్రకారం చట్టపరమైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోకపోతే ఈ అంశంపై భవిష్యత్తులో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం త్రివర్ణ భూమి దుమ్ముగూడెం మండల రిపోర్టర్ జె. వెంకట్, త్రివర్ణ భూమి చర్ల మండల రిపోర్టర్ బోయిల సాంబశివరావు, మహిళా రక్షక్ సంఘ్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్. సుజాత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నూతన షూస్ పంపిణీ



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణం 7వ వార్డులోని సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్ పథకం ద్వారా మంజూరు అయిన షూస్ లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.పేద విద్యార్థుల ఉన్నత చదువుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందని తెలిపారు.అనంతరం వార్డులోని ఇందిరమ్మ ఇంటి పథకం లబ్దిదారులు పెండెం రాజు ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశానికి హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జీ.జీ.హెచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## అస్తవ్యస్థ పరిస్థితులు నెలకొని ఉండడం పట్ల అసంతృప్తి

## తక్షణమే పారిశుధ్య సమస్యను చక్కదిద్దాలని ఆదేశం



లోకల్ గైడ్ నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 : నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి (జీ.జీ.హెచ్)ను కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పరిసరాలు, ఆవరణను ప్రతి అంగుళం పరిశీలించారు. అడుగడుగున నెలకొని ఉన్న అస్తవ్యస్థ పరిస్థితులను చూసి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎనిమిది అంతస్తుల భవన సముదాయంతో కూడిన ఈ ఆసుపత్రిలో నిర్వహణ లోపాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని అన్నారు. అనేక చోట్ల డ్రైనేజీ పైప్ లైన్ల లీకేజీలు ఉండడం, ఆసుపత్రి ప్రాంగణంలో వ్యర్థ జలాలు నిలిచి ఉండడం, పరిసరాలు దుర్గంధం వెదజల్లుతూ ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారుల పనితీరును ఆక్షేపించారు. ప్రత్యేకించి సానిటేషన్ విభాగం లోపాలను ఎత్తి చూపారు. పరిస్థితి ఇలా ఉంటే చికిత్స కోసం వచ్చే వారు, ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఆస్పత్రి లోపలి భాగంతో పాటు, బయట ప్రాంగణంలోనూ ఏ ఒక్క చోట కూడా నీరు నిల్వ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఆవరణలో ఉన్న ఓపెన్ డ్రైనేజీల మీద పైకప్పు నిర్మించాలని, మురుగు జలాలు నిలిచిపోకుండా వాటిని శుభ్రం చేయించాలన్నారు. పారిశుధ్య వ్యవస్థను చక్కదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర పరిశీలన జరపాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం పేరుకుపోకుండా రోజువారీగా వెంటదివెంట తొలగిస్తూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని జీ.జీ.హెచ్ అధికారులను ఆదేశించారు. ఎక్కడబడితే అక్కడ వృధా నిర్మాణ సామాగ్రి పేరుకుపోయి ఉండడంతో తక్షణమే తొలగింపజేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం రహదారి అంతా గుంతలమయంగా మారినందున, తక్షణమే మరమ్మతులు చేయించాలని అన్నారు. కుక్కలు, పశువులు ఆసుపత్రి ఆవరణలోకి రాకుండా కట్టడి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అనునిత్యం పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఇతర అధికారులు ఉన్నారు.

# కల్యాణలక్ష్మి పథకంపై కాంగ్రెస్ వైఖరిని ఖండించిన చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాలు, నిర్లక్ష్య వైఖరి వల్లే పేదింటి ఆడపిల్లలకు అండగా నిలిచే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే విధించే పరిస్థితి ఏర్పడిందని చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద వర్గాలకు ఈ పథకాల ఫలాలు అందకూడదనే దురుద్దేశంతో, బడ్జెట్ నిధులను ఎగ్గొట్టాలనే కుట్రతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టు వ్యవహారాల్లో అలసత్వం వహిస్తోందని విమర్శించారు. హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేస్తామని అడ్వొకేట్ జనరల్ తెలిపినప్పటికీ, న్యాయస్థానం పలుమార్లు అవకాశం ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడం తీవ్ర బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఆర్థిక సాయంతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకపోగా కేసీఆర్ హయాంలో ప్రజాదరణ పొందిన ఈ పథకాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 2014 నుంచి బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నాయకత్వంలో పేద కుటుంబాల యువతుల వివాహ ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేశామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన లక్షలాది మంది ఆడబిడ్డల వివాహాలకు ఈ పథకాలు ఆర్థికంగా అండగా నిలిచాయని, ప్రతి ఏటా సగటున రూ.1,400 కోట్ల వరకు బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తు వీడి, తదుపరి విచారణ గడువైన సెప్టెంబరు 9లోగా హైకోర్టులో బలమైన కౌంటర్ దాఖలు చేసి స్టే ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చట్టసభల ద్వారా ఈ పథకాలకు ప్రత్యేక చట్టబద్ధత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులందరికీ వెంటనే ఆర్థిక సహాయం విడుదల చేయాలని దొడ్డి తాతారావు ప్రభుత్వాన్ని కోరారు.

# వరంగల్ యువతకు స్థానికంగానే ఉద్యోగాలు వచ్చేలా ఆధునిక స్కిల్ ట్రైనింగ్..

## ములుగు రోడ్డులో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం...

## రాబోయే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ఐటీఐ అభివృద్ధి:ఎమ్మెల్యే నాయిని...



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు14(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్, ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ




సందర్భంగా శుక్రవారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 50 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించిన ఈ ఐటీఐకి నూతన భవనం అవసరం ఎంతో ఉందన్నారు. రాబోయే మరో 50 సంవత్సరాల పాటు విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్య, శిక్షణ అందించేలా రూ.25 కోట్లు మంజూరు చేయడం గొప్ప నిర్ణయమని అన్నారు.ఐటీఐ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తాను నాలుగు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశానని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించి, ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రూ.25 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.వరంగల్‌లో నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే పరిశ్రమలు, రైల్వేలు, ఇతర సంస్థల్లో అవసరమైన నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు.ప్రత్యేకంగా రైల్వే రంగంలో భవిష్యత్‌లో వచ్చే ఉద్యోగ అవకాశాలను గుర్తించి, వాటికి అవసరమైన స్కిల్స్‌ను ఐటీఐలోనే అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. నోటిఫికేషన్లు వచ్చిన సమయంలో స్థానిక యువతకు అవసరమైన అర్హత, నైపుణ్యం ఉండేలా ముందుగానే శిక్షణ అందించాలన్నారు.ఐటీఐతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునిక సాంకేతిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని నాయిని తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను అందించి, చదువు పూర్తయ్యే నాటికే ఉద్యోగానికి అవసరమైన శిక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్, మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, మాస్టర్ ప్లాన్ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ ఐటీఐలో గతంలో చదివి శిక్షణ పొందిన సుమారు 50 వేల మంది పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించి వారితో అనుసంధానం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో, వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులను సంప్రదించి కళాశాల అభివృద్ధికి వారి సహకారం తీసుకోవాలని కోరారు.కళాశాల ప్రాంగణాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దాలని, ఖాళీ ప్రదేశాలను గ్రీన్ ఏరియాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అభివృద్ధి పనుల కోసం సంబంధిత శాఖలు, కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తాత్కాలిక హామీలకే పరిమితం కాకుండా విద్య, ఉపాధి, మౌలిక వసతులు, ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెడుతోందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ఐటీఐ నూతన భవన నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేయడం కూడా అదే దిశలో తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు.వరంగల్ యువతకు నాణ్యమైన సాంకేతిక విద్య, నైపుణ్య శిక్షణ అందించి, స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీఐని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్, తెలుగు అకాడమీ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకట నారాయణ,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,విజయలక్ష్మి సురేందర్,జక్కుల రవీందర్,బోడ డిన్న,డివిజన్ అధ్యక్షులు సంగీత్ నాయకులు అంబేద్కర్ రాజు,గోల్కొండ సాంబయ్య,సృజన్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## బియ్యం అక్రమ తరలింపు రైస్‌మిల్లర్ పై పీడీ యాక్టు
## 15కోట్ల ప్రభుత్వ బియ్యం దారి మళ్లింపు...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వానికి అందించాల్సిన కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించి,బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించి ఆర్థిక లాభాలు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్‌మిల్లర్ గంప సంతోష్‌కుమార్‌పై బ్లాక్‌మార్కెటింగ్ నిరోధక,నిత్యావసర వస్తువుల సరఫరా పరిరక్షణ చట్టం1980లోని సెక్షన్ 3(1),3(2) కింద పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ తెలిపారు.ఈ ఉత్తర్వులను లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి,దండేపల్లి ఎస్ఐ రాజవర్ధన్ లక్షెట్టిపేట సబ్‌జైలులోని నిందితుడికి జైలు అధికారుల సమక్షంలో అందజేసి,అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు.గంప సంతోష్‌కుమార్ దండేపల్లి మండలం లింగాపూర్‌లోని ఎంఎస్ రామలక్ష్మణ్ ఇండస్ట్రీస్ రైస్‌మిల్ మేనేజింగ్ పార్ట్‌నర్‌గా ఉన్నారు.ప్రభుత్వంతో కుదుర్చుకున్న కస్టమ్ మిల్లింగ్ ఒప్పందాల ప్రకారం రబీ 2022,23,రబీ 2024,25 సీజన్లలో మొత్తం 9,244.206 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ కోసం పొందారు.ఈ ధాన్యానికి సంబంధించి ప్రభుత్వానికి 6,286.059మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అందించాల్సి ఉండగా,ఇప్పటివరకు 1,833.511మెట్రిక్ టన్నులు మాత్రమే అందించినట్లు అధికారులు గుర్తించారు.ఇంకా 4,452.548 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ అందించాల్సి ఉందని,దానికి సమానమైన సుమారు 6,170.643 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దారి మళ్లించినట్లు కేసు దర్యాప్తులో తేలిందని తెలిపారు.ఈ అక్రమాల వల్ల ప్రభుత్వానికి సుమారు15 కోట్లు నష్టం వాటిల్లినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు పేర్కొన్నారు.గత సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ బకాయిలను కలుపుకుని మొత్తం నష్టం15,70,36,726గా నిర్ధారించినట్లు తెలిపారు.గంప సంతోష్‌కుమార్‌పై ప్రభుత్వ ధాన్యం దారి మళ్లింపునకు సంబంధించి 2025, 2026 సంవత్సరాల్లో దండేపల్లి,హాజీపూర్ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదైనట్లు తెలిపారు.ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు.సీఎంఆర్ సరఫరాలో కొరత ఏర్పడితే పేదలు,అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ బియ్యం అందించే వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.గతంలోను నిందితుడిపై కేసులు నమోదైనప్పటికీ అక్రమ కార్యకలాపాలు కొనసాగించారని,సాధారణ క్రిమినల్ చట్టాల కింద తీసుకున్న చర్యలు నిరోధక ప్రభావం చూపలేదని తెలిపారు.ప్రస్తుతం దండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడు రిమాండ్‌లో ఉన్నాడని,బెయిల్‌పై విడుదలైతే మళ్లీ ఇదే తరహా అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు నివేదించిన నేపథ్యంలో పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీపీ వెల్లడించారు.ప్రభుత్వానికి చెందిన నిత్యావసర వస్తువులను అక్రమంగా దారి మళ్లించి బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## నేడు అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
## క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి



లోకల్ గైడ్ నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఈ నెల 15న (శనివారం) మధ్యాహ్నం రెండు గంటలకు లబ్దిదారులకు ముఖ్య అతిథిగా విచ్చేయనున్న ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం జిల్లా అధికారులతో కలిసి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్దిదారులు, రేషన్ డీలర్లు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పేద కుటుంబాల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ వసతి ఉండాలని, వేదిక, సీటింగ్ అరేంజ్ మెంట్, సౌండ్ సిస్టం, ఎల్.ఈ.డీ స్క్రీన్లు తదితర ఏర్పాట్లను పక్కాగా సరిచూసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డికి ఘన సన్మానం
## రైతులకు అందుబాటులో ఉండాలి: బుజ్జి రాజు నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూక్‌నగర్ సింగిల్ విండో (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్‌గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా శ్రీకాంత్ రెడ్డిని కడియాలకుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సింగిల్ విండో ద్వారా రైతులకు అవసరమైన సేవలు, రుణాలు, వ్యవసాయ సంబంధిత సహాయ సహకారాలు సకాలంలో అందేలా కృషి చేయాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి సహకరించాలని బుజ్జి రాజు నాయక్ ఆకాంక్షించారు. నూతన చైర్మన్‌గా శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి రైతుల మన్ననలు పొందాలని ఆయన అభిలషించారు.

## శ్రీ కోమరం భీమ్ ఆదివాసీ
## కమ్యూనిటీ హాల్‌కు భూమి మంజూరు చేయాలి

తుడుందెబ్బ బృందం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం




చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :చర్ల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 117లో శ్రీ కోమరం భీమ్ ఆదివాసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 2.10 సెంట్ల భూమికి అనుమతి, ఎన్ఓసీ మంజూరు చేయాలని కోరుతూ తుడుందెబ్బ బృందం శుక్రవారం చర్ల మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఆదివాసీ విద్యార్థి రాష్ట్ర జేఏసీ నాయకులు ఇర్ప ప్రకాష్ దొర మాట్లాడుతూ.. గతంలో 2013--14 సంవత్సరాల్లో అప్పటి ఐటీడీఏ పీఓ శ్రీమతి దివ్య దేవరాజన్ చర్ల, పాల్వంచ మండలాల్లో భూమి సేకరణకు అనుమతి మంజూరు చేశారని తెలిపారు. అయితే గత రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రక్రియ ముందుకు సాగలేదన్నారు. సర్వే నంబర్ 117లోని భూమిని అధికారులు పరిశీలించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పునర్విభజన నేపథ్యంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన నిధులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులను ఐటీడీఏ పీఓ ద్వారా మంజూరు చేసి, చర్ల మండల కేంద్రంలో శ్రీ కోమరం భీమ్ ఆదివాసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, తుడుందెబ్బ మండల నాయకులు పూనెం రవికిరణ్, కలం శ్రీనివాస్, యాక నర్సింహారావు, దబ్బా అనిల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ ఆధ్వర్యంలో వరిపంట సాగుపై అవగాహన.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)వ్యవసాయ శాఖ బెల్లంపల్లి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ వరిమొలకలు వెదజల్లి వరి పంట సాగు చేసే విధానంపై శుక్రవారం రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన,క్షేత్రప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రవెల్లి గ్రామ సర్పంచ్ చిలుముల శ్రీనివాస్ హాజరయ్యారు.రైతులు విత్తనాన్ని మండెకట్టుకొని నేరుగా పొలంలో వెదజల్లుకొనె పద్ధతిని ప్రయోగత్మకంగా చేసి చూపించి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా నేరుగా వరి విత్తనాన్ని వెదజల్లడం ద్వారా సుమారు 20నుండి 35రోజుల పంట కాలాన్ని తగ్గించుకోవచ్చని వారు తెలిపారు.ఎకరానికి 20నుండి 30కెజి ల విత్తనం అవరమని తెలిపారు.ప్రస్తుత ఎల్ నినో పరిస్థితిలో దృష్టలో ఉంచుకుని వరి నారు వేసుకోని రైతులు,125రోజుల స్వల్ప కాలిక వరి వంగడాలను ఎన్నుకొని వెదజల్లు పద్ధతి ద్వారా మాత్రమే వరి సాగు చేయాలని సూచించారు.ఈ విధానంలో కలుపు యాజమాన్యాన్ని సమర్థవంతంగా చేపట్టినట్టయితే సాంప్రదాయ పద్ధతులకు ఏ మాత్రం తక్కువ కాకుండా మంచి దిగుబడి పొందవచ్చునని,అదేవిధంగా కూలీలకు అయ్యే ఖర్చులు కూడా తగ్గించుకోవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి చొప్పదండి తిరుపతి,రైతులు మహమ్మద్ రియాజ్,జంగపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భక్తి ఉప్పొంగేలా తిరంగా ర్యాలీ




లోకల్ గైడ్ నిజామాబాదు జిల్లా ప్రతినిధి, ఆగష్టు 14: దేశ భక్తి ఉప్పొంగేలా నిజామాబాదు నగరంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీతో అందరి గుండె నిండా దేశభక్తి ఉప్పొంగిందని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్??ఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకప్పుడు కేవలం స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే రోజు మాత్రమే జాతీయ జెండాలను ఆవిష్కరించే వారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు 2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. దీంతో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోందన్నారు. ఇలాంటి కార్యక్రమం వల్ల దేశభక్తి పెంపొందడమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర తెలిసే అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా కులం మతం ప్రాంతం అనే భేదాలు లేకుండా భారతీయుల ఐక్యత కోసం రూపొందించిన కార్యక్రమం అన్నారు. యువతలో జాతీయ భావాన్ని పెంపొందించడం దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని పెంచడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.యువత స్వాతంత్ర సమరయోధుల పాఠాలు చదవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సూచించారు. చిన్న వయసులో ప్రాణాలర్పించిన భగత్? సింగ్, ఉద్దం సింగ్, చంద్ర శేఖర్ ఆజాద్ తదితరుల చరిత్రను తెలుసుకోవాలన్నారు. దేశానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన ఊరుకునేది లేదన్నారు. మతాల మధ్య చిచ్చు పెడితే వదిలేది లేదని పేర్కొన్నారు. తిరంగా ర్యాలీలో ఆయా పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నాడు స్వాతంత్ర్య సమరయోధులు.. నేడు డిజిటల్ ఖైదీలు!

**యువశక్తి ఎటువైపు..?**

**80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**



కుత్బుల్లాపూర్, ఆగస్టు, 14 (లోకల్ గైడ్ ప్రతినిధి):దేశవ్యాప్తంగా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడే పర్వదినం.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకునే రోజు.. 80 ఏళ్ల స్వతంత్ర భారత ప్రస్థానాన్ని గర్వంగా తలుచుకునే సందర్భం. అయితే ఈ వేళ ప్రతి భారతీయుడి మనసును తొలిచే ప్రశ్న ఒక్కటే---నాడు దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన యువత ఎక్కడ? నేడు దేశభవిష్యత్తునుతీర్చిదిద్దాల్సిన యువతరం ఎటువైపు పయనిస్తోంది?భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను తిరగేస్తే ప్రతి పేజీలోనూ యువత త్యాగాలే కనిపిస్తాయి. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు చిన్న వయసులోనే దేశం కోసం తమ జీవితాలను అర్పించారు. స్వేచ్ఛ, స్వాభిమానం, దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలను తమ జీవితాలకు మార్గదర్శకంగా చేసుకున్నారు. స్వయం పాలన, సమసమాజం కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించారు.

### స్వేచ్ఛ.. స్వైర విహారంగా మారుతోందా?

కాలం మారింది. సాంకేతికత కొత్త ప్రపంచాన్ని మన అరచేతిలోకి తీసుకొచ్చింది. స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా, డిజిటల్ వేదికలు యువత జీవితంలో భాగమయ్యాయి. సమాచార విప్లవం ఎన్నో అవకాశాలను తెచ్చిపెట్టినా.. వాటిని దుర్వినియోగం చేసేవారి సంఖ్య కూడా పెరుగుతోంది.ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి నిద్రించే వరకు రీల్స్, లైక్స్, వ్యూస్, ఫాలోవర్ల ప్రపంచంలో కొందరు యువత మునిగిపోతున్నారు. ఒక్క రాత్రిలోనే డబ్బు సంపాదించాలనే ఆశ, విలాసవంతమైన జీవితంపై వ్యామోహం, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వంటి వ్యసనాలు కొందరిని పెడదారి పట్టిస్తున్నాయి. సోషల్ మీడియాలో గుర్తింపు కోసం ప్రమాదకరమైన స్టంట్లు చేయడం నుంచి సైబర్ నేరాల వరకు అనేక సమస్యలు యువత ముందున్నాయి.నేరాల బాట పట్టిన యువతపై ఆందోళనప్రతిరోజూ వెలువడే నేర వార్తల్లో యువత ప్రమేయం కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్, సైబర్ మోసాలు, హింసాత్మక ఘటనలు వంటి కేసుల్లో యువకుల ప్రమేయం సమాజాన్ని కలవరపెడుతోంది.క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాలను నాశనం చేయడమే కాకుండాకుటుంబాలనుకూడావిషాదంలోకినెడుతున్నాయి.

### సోషల్ మీడియా వేదికలపై అసభ్యకర వ్యాఖ్యలు,

ట్రోలింగ్, వ్యక్తిగత దూషణలు, కుల--మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగిస్తున్నాయి. అభిప్రాయ భేదాలను చర్చతో పరిష్కరించాల్సిన చోట ద్వేషపూరిత భాషకు తావివ్వడం ఆందోళనకరం.ఓటు హక్కు.. బాధ్యతగా ఉపయోగించాలిప్రజాస్వామ్యానికి యువతే వెన్నెముక. ఓటు హక్కు కేవలం సెలవు రోజు కాదు.. అది దేశ భవిష్యత్తును నిర్ణయించే పవిత్రమైన బాధ్యత. అయితే డబ్బు, మద్యం లేదా తాత్కాలిక ప్రయోజనాల కోసం ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది.నాడు యువత బ్రిటిష్ పాలకులను ప్రశ్నించింది. నేడు అదే ప్రశ్నించే శక్తి సామాజిక మాధ్యమాల్లో పరస్పర దూషణలకు పరిమితం కాకూడదు. పాలకులను ప్రశ్నించడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేసే బాధ్యతను కూడా యువత స్వీకరించాలి.జాతీయ పతాకం.. ఫోటోలకు కాదు, గౌరవానికి ప్రతీకజాతీయ పండుగల నిర్వహణలోనూ మనం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఒక అధికారిక వేడుక మాత్రమే కాదు.. కోట్లాది భారతీయుల త్యాగాలకు ప్రతీక.కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు ఆలస్యంగా రావడంతో జెండావిష్కరణ కార్యక్రమాలు ఆలస్యం కావడం బాధాకరం. నాయకుల కోసం జాతీయ పతాకాన్ని గంటలతరబడినిరీక్షింపజేయడంకంటేసమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలి. జెండావిష్కరణలో హోదా కంటే దేశభక్తి, బాధ్యత, ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం కల్పించాలి.వృద్ధుల చేతుల మీదుగా.. చిన్నారుల చేతుల మీదుగాజాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలను మరింత ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు కొత్త సంప్రదాయాలకు శ్రీకారం చుట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రాంతంలోని అత్యంత వయోవృద్ధుడి చేతుల మీదుగా లేదా దేశ భవిష్యత్తుగా భావించే చిన్నారి చేతుల మీదుగా జెండావిష్కరణ చేయిస్తే జాతీయ పండుగకు మరింత అర్థం చేకూరుతుంది.పదవిలో ఉన్నవారికే జెండా ఎగురవేసే హక్కు ఉందనే భావనకు బదులు.. జాతీయ పతాకం ప్రతి భారతీయుడి గౌరవానికి ప్రతీక అనే భావనను పెంపొందించాలి. నాయకుల కాన్వాయ్‌ల కోసం, అధికారుల రాక కోసం జాతీయ పతాకాన్ని నిరీక్షింపజేయడం కంటే సమయపాలనతో ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించడం ఉత్తమం.స్వాతంత్ర్యం అంటే బాధ్యతలేని స్వేచ్ఛ కాదుస్వాతంత్ర్యం మనకు హక్కులను మాత్రమే ఇవ్వలేదు.. బాధ్యతలను కూడా అప్పగించింది. యువతలో మార్పు రావాలంటే కుటుంబం, విద్యా వ్యవస్థ, సమాజం కలిసి పనిచేయాలి. పిల్లలకు కేవలం మార్కులు, ఉద్యోగాలు మాత్రమే కాకుండా నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తి, మానవత్వం, క్రమశిక్షణ వంటి అంశాలను కూడా బోధించాలి.స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌ను దాటి సమాజం వైపు చూడాలి. సోషల్ మీడియా గుర్తింపు కంటే సమాజానికి ఉపయోగపడే పనిలో లభించే గుర్తింపే గొప్పదని యువత తెలుసుకోవాలి.నాడు స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మనకు స్వేచ్ఛను అందించారు. నేడు ఆ స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుని దేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడం మన బాధ్యత.యువత ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే నాటి త్యాగధనులు కలలుగన్న ప్రజాస్వామ్య, లౌకిక, సమసమాజ భారతదేశం సాకారం అవుతుంది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మనం చేసుకోవాల్సిన అసలైన ప్రతిజ్ఞ కూడా ఇదే---"స్వేచ్ఛను ఆస్వాదించడమే కాదు.. స్వేచ్ఛకు విలువనిచ్చి దేశ భవిష్యత్తుకు బాధ్యత వహిద్దాం."

## ఖాళీలు 20వేలతో
## సప్లిమెంటరీ నోటిఫికేషన్ విడుదల చేయాలి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న విద్యార్థులు ,నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం బెల్లంపల్లిలోని బీసీ వసతి గృహం ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతు రాష్ట్రం లోని ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే అనేక ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేయకపోవడం వల్ల వేలాది మంది నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు.ఉద్యోగ నోటిఫికేషన్లు ఆలస్యం కావడంతో వయోపరిమితి,ఆర్థిక ఇబ్బందులు,పోటీ పరీక్షలకు నిరంతరం సిద్ధమవుతున్న విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఉన్న ఉద్యోగ ఖాళీలను సమగ్రంగా సమీక్షించి,ఉద్యోగాల సంఖ్యను కనీసం 20వేలకు పెంచి సప్లిమెంటరీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను గుర్తించి వాటి వివరాలను పారదర్శకంగా ప్రకటించడంతో పాటు,భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలను కూడా దశలవారీగా భర్తీ చేసే విధంగా స్పష్టమైన ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్,జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
చేరాల వంశీ,నాయకులు అభిరామ్,సంతోష్,హరీష్,మధు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేటలో స్మార్ట్ రేషన్
## కార్డుల పంపిణీ కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగా ణ రాష్ట్రవ్యాప్తంగా నూత నంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. ఇందు లో భాగంగా నారాయణ పేట జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించేం దుకు జిల్లా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు పూర్తి చేసిం దన్నారు.నారాయణపేట పట్టణంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబ డుతుందనారు. ఈ కార్యక్ర మానికి సంబంధిత మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారు లు అర్హులైన లబ్దిదారులు హాజరుకానున్నారనీ తెలిపారు.అర్హులైన లబ్దిదా రులకు కూడా కార్యక్రమం గురించి సమాచారం అందించి, వారు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్య లు తీసుకోవాలని తెలిపా రు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధి కారులు, స్థానిక నాయకు లు మరియు లబ్దిదారుల సమన్వయంతో విజయ వంతంగా నిర్వహించేం దుకు ప్రతి ఒక్కరూ సహక రించాలన్నారు.

## పేటలో కొనసాగుతున్న లయన్స్ క్లబ్ 'అన్నదానం'




నారాయణపేట, ఆగస్టు 14 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట ఆధ్వర్యం లో ఏడాది పాటు నిర్వహి స్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నారాయణపే లట పట్టణంలోని సత్యనారా యణ చౌరస్తా లో 45 వ రోజు బాటసా రులకు లయన్స్ క్లబ్ అధ్య క్షులు రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగిం ది.ఈ రోజు లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు కన్నా జగదీష్ కుమారుడి వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్పాన్సర్ చేశారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి,పేదల ఆకలి తీర్చ డం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగాలని అందుకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజల నుంచి విశే ష స్పందన లభించింద న్నారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భటాడ్,భీమ్ చందర్,ఆంజనేయులు,చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## జీవో 641ను రద్దు చేయాలి సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి విజ్ఞప్తి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )సిద్ధాపూర్‌లో డంప్‌యార్డు ఏర్పాటుకు సంబంధించిన జీవో 641ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సామాజికవేత్త, సిద్ధాపూర్ డంప్‌యార్డు వ్యతిరేక జేఏసీ సలహాదారు వంగూరి గంగిరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా విజ్ఞప్తి చేశారు.సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే అనేక పరిశ్రమలు ఉండటంతో కాలుష్య సమస్య తీవ్రంగా ఉందని ఆయన పేర్కొన్నారు. డంప్‌యార్డు ఏర్పాటు వల్ల సమీపంలోని గ్రామాలు, తండాలకు చెందిన సుమారు 50 ప్రాంతాల ప్రజలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతం పాలు, కూరగాయల ఉత్పత్తికి కీలక కేంద్రంగా ఉందని, పచ్చని పంట పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన జాంగీర్‌పీర్ దర్గా సహా అనేక ఆధ్యాత్మిక క్షేత్రాలు ఈ ప్రాంతంలో ఉన్నాయని, డంప్‌యార్డు వల్ల వాటి పరిసరాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. పశుసంపదకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు, గొలుసుకట్టు చెరువుల ద్వారా హిమాయత్‌సాగర్‌పై ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మూసీ నది కలుషితమయ్యే అవకాశం ఉందని, భూగర్భ గ్యాస్ లైన్ కు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అంతేకాకుండా విమానాశ్రయం సమీపంలో డంప్‌యార్డు ఏర్పాటు చేస్తే పక్షుల సంఖ్య పెరిగి బర్డ్‌స్ట్రైక్ ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని గంగిరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం, పశుసంపద, నీటి వనరులు, మతసామరస్యాన్ని దృష్టిలో పెట్టుకుని జీవో 641ను పునఃపరిశీలించి వెంటనే విరమించుకోవాలని ఆయన కోరారు..

## అశ్వారావుపేట మున్సిపాలిటీలో స్క్రాప్ మాయం!

**డీజిల్ దందా మరవకముందే మరో ఇనుప బాగోతం!వేలం వేయకుండానే గుట్టుచప్పుడు కాకుండా పాత ఇనుము కొట్టుకు తరలింపు!అధికారుల కనుసన్నల్లోనే చేతివాటం? కమిషనర్ సమాధానాలపై సర్వత్రా అనుమానాలు!**




లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటఅశ్వారావుపేట నూతన మున్సిపాలిటీలో అవినీతి తిమింగలాలు రోజుకో రీతిన పంజా విసురుతున్నాయి. మున్సిపాలిటీ ఏర్పడి కొద్దిరోజులు కూడా గడవకముందే వరుస కుంభకోణాలు వెలుగుచూడటం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది. మొన్నటికి మొన్న డీజిల్ కుంభకోణంపై చర్చ జరుగుతుండగానే, తాజాగా ప్రభుత్వానికి చెందిన పాత ఇనుప సామాగ్రిని గుట్టుచప్పుడు కాకుండా స్క్రాప్ దుకాణానికి తరలించి సొమ్ము చేసుకున్నారనే బాగోతం బట్టబయలైంది.?మినీ స్టేడియం సాక్షిగా ఇనుప దందా!?గతంలో ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉండి, ప్రస్తుతం మినీ స్టేడియం నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో ఐడీసీ బోరు వాటర్ ట్యాంకులు, భారీ ఇనుప పైపులు తదితర సామాగ్రి ఉండేది. ఈ స్థల నిర్వహణ బాధ్యతలు చూస్తున్న మున్సిపాలిటీలోని కొందరు సిబ్బంది, బయటి ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై చేతివాటం ప్రదర్శించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.?ఇరిగేషన్ శాఖకు గానీ, ఉన్నతాధికారులకు గానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే, పనుల పేరుతో ఆ భారీ ఇనుప లోహాలను తొలగించి స్థానిక పాత ఇనుప దుకాణానికి తరలించారు. సుమారు 60 వేలకు పైగా విలువ చేసే ఈ స్క్రాప్‌ను అమ్ముకొని జేబులు నింపుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మా ఆధ్వర్యంలోనే పంపాం : కమిషనర్ వింత సమర్థన?ఈ వ్యవహారంపై మీడియాలో కథనాలు రావడంతో అప్రమత్తమైన అధికారులు రహస్య విచారణకు దిగారు. అయితే దీనిపై మున్సిపల్ కమిషనర్ వివరణ ఇస్తూ స్క్రాప్ దొంగతనం జరగలేదని, అదంతా తమ కంట్రోల్‌లోనే ఉందని, తమ ఆధ్వర్యంలోనే పాత ఇనుప దుకాణానికి తరలించామని, త్వరలోనే వేలం వేస్తామని పేర్కొనడం విస్మయానికి గురిచేస్తోంది.?ప్రజలు, విలేకరులు సంధిస్తున్న ప్రశ్నలు?ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం పాట నిర్వహించకుండా, ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు స్క్రాప్ కొట్టుకు ఎలా తరలిస్తారు??తరలించిన ఇనుము బరువు ఎన్ని కేజీలు? దాని విలువ ఎంత? అనే లెక్కలు రికార్డుల్లో ఎందుకు లేవు??వేలం నిర్వహించే వరకు మున్సిపల్ కార్యాలయం లేదా ప్రభుత్వ స్థలంలో భద్రపరచాల్సిన వస్తువులు ప్రైవేటు కొట్లో ఎందుకు ప్రత్యక్షమయ్యాయి??ఈ ప్రశ్నలకు అధికారుల వద్ద పొంతనలేని సమాధానాలు తప్ప స్పష్టత లేకపోవడం అనుమానాలకు మరింత ఆజ్యం పోస్తోంది.?ఆదిలోనే హంసపాదు : ఉన్నతాధికారులు స్పందించేనా??మున్సిపాలిటీగా రూపాంతరం చెంది అభివృద్ధి పథంలో పయనించాల్సిన పట్టణం, అధికారుల నిర్లక్ష్యం మరియు కిందిస్థాయి సిబ్బంది కమిషన్ల కక్కుర్తితో అవినీతి అడ్డాగా మారుతోందని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీజిల్ స్కాం, ఇప్పుడు స్క్రాప్ స్కాం ఇలా రోజుకో కుంభకోణం బయటపడుతుంటే పాలన గాడితప్పుతోందని మండిపడుతున్నారు.?జిల్లా ఉన్నతాధికారులు, మున్సిపల్ ఉన్నత స్థాయి విభాగం తక్షణమే స్పందించి, అశ్వారావుపేట మున్సిపాలిటీలో జరుగుతున్న వరుస అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కుట్టుమిషన్ల పంపిణీలో మేరు కులస్తులకు ప్రాధాన్యం ఇవ్వడంపై హర్షం

### బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్




లోకల్ గైడ్ నిజామాబాద్? జిల్లా ప్రతినిధి, ఆగష్టు 14: మేరు కులస్తులకు కుట్టుమిషన్ల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్ అన్నారు. ఈ మేరకు నిజామాబాదు నగరం లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గానికి వెయ్యి కుట్టు మిషన్లు బీసీ మహిళలకు పంపిణీ చేయనుందని దేవేందర్? పేర్కొన్నారు. అందులో సింహభాగం మేరు కులస్థులకు ఇవ్వాలని జిల్లా మేరు సంఘం ప్రతినిధులు అనేక పర్యాయాలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్?ను కలిశామన్నారు. అయితే జీవో జారీ పూర్తయిందని పేర్కొన్నారన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్? గురువారం మేరుకులస్తులకు కుట్టుమిషన్ల పంపిణీలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారని.. దీనికి మేరు కులస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా మేరు సంఘం ఉపాధ్యక్షులు కొట్టూర్ చంద్రకాంత్ పేర్కొన్నారు. మేరు కులస్తులు సెప్టెంబర్ 15 వరకు ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం కాపీలను జిల్లా బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో అందచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘ నాయకులు మంతెన దశరథ్, ఎన్ను పండరి, విప్లవ కుమారి, అరుణ్ చంద్, దీకొండ లక్ష్మణ్, మాకుల్లా శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చొరవతో లక్ష్మికి మెరుగైన వైద్యం కొరకు రూ.2.25 లక్షల ఎల్ఓసి మంజూరు




( లోకల్ గైడ్ షాద్ నగర్ )జిల్లెడ్ చౌదరి గూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన నల్లపూసల లక్ష్మికి మెరుగైన వైద్యం అందించేందుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అండగా నిలిచారు.అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ. 2,25,000 విలువైన ఎల్.ఓ.సి (రాజ) పత్రాన్ని లాల్ పహాడ్ చౌరస్తాలో లక్ష్మి కుటుంబ సభ్యులకు ఆయన స్వయంగా అందింప చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తానని ఆపదలో ఉన్న వారికి ఎల్.ఓ.సి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.సకాలంలో స్పందించి పెద్ద మొత్తంలో వైద్య సహాయం అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి లక్ష్మి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎల్ఓసి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ జిల్లెడ్ చౌదరిగూడ మాజీ జెడ్పిటిసి బంగారు స్వరూప రాములు,కొందుర్గు జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ,జిల్లెడ్ చౌదరిగూడ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాబురావు,జిల్లెడ్ చౌదరిగూడ మాజీ మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు,సర్పంచులు జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,అనూష రవీందర్ రెడ్డి,కన్న జంగయ్య,రవి నాయక్,ఉప సర్పంచులు బాల్ రాజు,శేఖర్,మంగలి శేఖర్, మాజీ సర్పంచ్లు హరి నాయక్, శ్రీశైలం,శివ కుమార్,గోపాల్ నాయక్,నాయకులు రమేష్ నాయక్,దశరథం,ఎదిర శ్రీనివాస్ రెడ్డి,ఎదిర నర్సింలు, శేఖర్,తుంపల్లి లక్ష్మణ్, నవీన్ పటేల్, తుంపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ ..నారాయణపేట ఫోర్‌లైన్ రోడు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు

**రెండుసార్లు శంకుస్థాపన చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది ?**

**మంత్రి సమాధానం చెప్పాలి**

**బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొండయ్య**



నారాయణపేట ఆగస్టు 14:మక్తల్ నారాయణపేట ఫో ర్ లైన్ రోడ్డు నిర్మిస్తారా శంకుస్థాపనలకే పరిమితం చేస్తారా అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత బి.కొండయ్య రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి నీ ప్రశ్నించారు.2025 డిసెంబర్ 1న మక్తల్ నియోజకవర్గ హెడ్‌క్వార్టర్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిమఖ్తల్--నారాయణపేట రోడ్డు అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అనంతరం 2026 జూలై 13న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి కలిసి రూ.237 కోట్లతో నిర్మించ నున్న నాలుగు లైన్ల రోడ్డుకు మరోసారి శంకుస్థాపన చేసి పైలాన్ ఆవిష్కరించారన్నారు.రెండుసార్లు శంకుస్థా పన చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనీ ప్రశ్నించారు.రెండు సార్లు శంకుస్థాపన జరిగినప్పటికీ పనులు ప్రారంభించడంలో ఎందుకు ఆలస్యం ఎందుకు అవుతుందో ముఖ్యమంత్రి, మంత్రులు మఖ్తల్ నియో జకవర్గ ప్రజలకు, నారాయణపేట జిల్లా ప్రజలకు సమా ధానం చెప్పాలని బిజెపి రాష్ట్ర నాయకులు కొండ య్య డిమాండ్ చేశారు.నారాయణపేట జిల్లాకు వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితిని బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డుపై ఒక్కొక్క గుంత రెండు నుంచి మూడు అడుగుల లోతు వరకు ఉంది. ఇంత ప్రమాదకరమైన పరిస్థితిలో ప్రజలు, వాహనదారులు ఎలా ప్రయాణించాలి ? ఈ పరిస్థితిని ముఖ్యమంత్రి, మంత్రులు, ముఖ్యంగా మఖ్తల్ నియోజకవర్గ మంత్రి గుర్తించాలి" అని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు చిత్తశుద్ధి ఉంటే రోడ్డు పనులు ఏ తేదీన ప్రారంభిస్తారో, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పష్టంగా ప్రకటించాలని కొండయ్య సవాల్ చేశారు. మఖ్తల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న స్థానిక మంత్రి ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు ప్రజలు పడుతున్న ఇబ్బం దులు కనిపించడం లేదా అని కొండయ్యప్రశ్నించారు.ఈ రోడ్డుపై జిల్లా ఆసుపత్రికి వెళ్లే అంబులెన్సులు, అత్యవసర వైద్యం కోసం వెళ్లే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ముఖ్యం గా గర్భిణీ స్త్రీలు ప్రయాణిం చే సమయంలో రోడ్డు పరిస్థితి కారణంగా తీవ్ర అవస్థలు పడుతున్నారని, అంబులెన్సులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి అభివృ ద్ధి పనుల అమలులో ఉన్న తేడాను ప్రజలు గమనించా లి అని కొండయ్యఅన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో చేపట్టి న భారత్‌మాల రహదారి పనులకు నిర్ణీత గడువులో గా పనులు పూర్తి చేయాల నే లక్ష్యంతో ముందుకు సాగుతుండగా,మఖ్తల్--నారాయణపేట రోడ్డు విష యంలో మాత్రం శంకుస్థాప నలు జరిగినా పనులు ప్రారంభం కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు.శంకుస్థాపన చేసినా "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందంగా రోడ్డు పనులు ముందుకు సాగకపోవడంపై కొండయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఈ రహ దారి విషయంలో ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభిం చాలని బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య డిమాండ్ చేశారు. లేనిప క్షంలో నారాయణపేట రోడ్డు విషయంలో బిజెపి ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ఆందో ళనలు, నిరసనలు చేయా ల్సి వస్తుందని అలాంటి పరిస్థితిని తీసుకురావద్దని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రు లకు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 14:ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.ధన్వాడ మండలం కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, మైదా నం, మరుగుదొడ్లను పరిశీలించి మైదానంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సర్పంచ్‌ను ఆదేశించారు. వినియోగం లో లేని మూత్రశాలను మరమ్మతులు చేసి విని యోగంలోకి తీసుకురా వాలని, 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించు కోవాలని సూచించారు.పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ గతేడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మహిళా సాధికారతకు విద్య ఎంతో కీలకమని సూచించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం అన్నం, వెజిటబుల్ కర్రీ, గుడ్డు, సాంబారు అందిం చకుండా కేవలం అన్నం , సాంబారు మాత్రమే చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ అమలు చేయించని మెస్ ఇన్‌చార్జ్ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.నీట్ , జే ఈ ఈ విద్యార్థులకు దిశానిర్దేశంఅంతకుముందు గిరిజన గురుకులాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నీట్, జే ఈ ఈ మెయిన్స్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ నిన్నటి కంటే మెరుగ్గా చదవాలని, కష్టమైన సబ్జెక్టులను వాయిదా వేయకుండా ముందుగా సాధన చేయాలని సూచించారు.రోజువారీ చదువుకు టైమ్‌టేబుల్ రూపొందించుకుని క్రమశిక్షణతో చదవాలని, ఒక్క రోజును కూడా వృథా చేయకుండా పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని కలెక్టర్ ప్రియాంక సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా అధికారులు, గురుకుల ప్రిన్సిపాల్ ఎం. రాజారాం, అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారింటీలు..! అరచేతిలో స్వర్గం.!! ఉన్న పథకాలను ఊడబీకిన కాంగ్రెస్ .. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 14: ఆరు గ్యారింటీల పేరిట రాష్ట్ర ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపి ఉన్న ప్రజా ప్రయోజన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా తొలగిస్తోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఒక ప్రకటన బీ ఆర్ ఎస్ విడుదల చేసింది. రైతు బీమా ఎత్తేయడం దారుణమన్నారు. కేసీఆర్ మీద కక్షతో రైతులకు అన్యాయం చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. రైతుబీమా ప్రీమియం గడువు ఆగస్ట్ 15తో ముగుస్తున్నా ఈ ప్రభుత్వం దానిని కొనసాగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. రైతుబీమా పథకం ద్వారా లక్ష 21,099 మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రూ.5909.85 కోట్ల పరిహారం అందిందని ఆయన తెలిపారు. ఇంటింటికి ఇందిరమ్మ బీమా పేరుతో రైతు బీమాను ఎత్తేస్తున్నారని ఆయన విడుదల చేసిన ప్రకటనలో మండిపడ్డారు. జూన్ 2 నుండి పథకం అమలు అని ప్రకటించి, కోట్ల రూపాయలు ప్రకటనలు ఇచ్చారన్నారు. ఇంతవరకు దానికి సంబంధించిన మార్గదర్శకాలు కూడా జారీ చేయలేదన్నారు. కుంట భూమి ఉన్న ప్రతి రైతుకు కేసీఆర్ రైతు బీమా పథకం అమలు చేశారని ఆయన తెలిపారు. రైతుబీమా పథకం కోసం కుంట భూమి కొన్నవారు ఎంతో మంది ఉన్నారని ఆయన వెల్లడించారు . కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ ఎత్తి వేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంతో కళ్యాణలక్ష్మికి కోర్టు బ్రేకులు వేసిందన్నారు. ఇప్పుడు రైతు బీమాను నిలిపేస్తున్నదని, రైతు భరోసా ఇస్తారో ఇవ్వరో తెలియదన్నారు.సాగునీళ్లు ఇవ్వరు, యూరియా ఇవ్వరు, పంటలు కొనుగోలు చేయరు, మద్దతు ధర మీద ఇస్తామన్న బోనస్ ఇవ్వరు. కొనుగోళ్లలో తరుగు పేరుతో రైతు జేబులకు చిల్లులు పెడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ కాంగ్రెస్ సర్కారుకు రైతుల ఉసురు తగులుతుందన్నారు. రైతుబీమా పథకం నిలిపివేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో దుయ్యబట్టారు.

## ఒక రైతుగా నాకు రైతుల కష్టాలు తెలుసు.

- అందరం కలిసి తాండూరు మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేద్దాం.
- రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.
- తాండూరులో కొలువుదీరిన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం.



లోకల్ గైడ్/తాండూర్: ఒక రైతుగా రైతు కష్టాలు, బాధలేమిటో నాకు తెలుసని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వద్దే శ్రీనివాస్ , వైస్ చైర్మన్‌గా షేక్ కాశీంతో పాటు నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ ప్రమాణోత్సవంలో ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చైర్మన్ శ్రీనివాస్ , వైస్ చైర్మన్ కాశీం మరియు నూతన పాలకవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, రైతులకు మరింత మేలు జరిగేలా మార్కెట్ కమిటీని సమర్థవంతంగా నిర్వహించాలని, రైతులకు మంచి సేవలు అందిస్తూ మార్కెట్‌కు మంచి పేరు, మీకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. దీంట్లో భాగంగా,అందరం కలిసి తాండూరు మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేద్దాం. అంతే కాకుండా తాండూరు ధాన్యానికి మంచి గ్రేడింగ్, మంచి మార్కెట్ గుర్తింపు వచ్చేలా కృషి చేద్దాం.రైతుల అభ్యున్నతే మనందరి ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. అదేవిధంగా కోట్పల్లి, జుంటుపల్లి, శ్రీరాముల వారి ప్రాజెక్టులను బాగు చేసుకుని, రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం.కాగ్నా నదిపై డిపిఆర్ (వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక) సిద్ధం చేయించి, అవసరమైన చోట చెక్‌డ్యామ్‌లను నిర్మించుకుని రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేద్దాం.అలాగే కాగ్నా నది నుంచి తాండూరు పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నాం. భవిష్యత్‌లో తాండూరు ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కల్పిస్తాం.సర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఈ ప్రక్రియను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన బిఎల్‌ఎలందరికీ, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి ఆధునిక వైద్య సేవలు.

- డాక్టర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో నాణ్యమైన వైద్య సేవలకు శ్రీకారం.
- తాండూరులో ఆదిత్య మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం




లోకల్ గైడ్/తాండూరు: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తాండూర్ పట్టణంలోని సాయిపూర్ రోడ్డు మార్గంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సమీపంలో ఆదిత్య మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకురానున్నారు. నేడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీద గా ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.తాండూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.డాక్టర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వివిధ వైద్య సేవలను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆధునిక వైద్య విధానాలతో మెరుగైన చికిత్స అందించడంతో పాటు, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేందుకు ఆసుపత్రి అందుబాటులోకి రావడంతో తాండూరుతో పాటు సమీప గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత సులభంగా అందనున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సేవాభావంతో వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని డాక్టర్ శరత్ చంద్ర తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. - తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

- ఆదిత్య మల్టీ స్పెషల్ నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే.



లోకల్ గైడ్/తాండూర్.పేద ప్రజలకు పారదర్శకమైన మెరుగైన వైద్య సేవలందించాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని సాయిపూర్ లో ఆదిత్య మల్టీస్పెషల్ మరియు మెటర్నిటీ నూతన ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలతో పాటు కీర్తి ప్రతిష్టలు సంపాదించుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా డబ్బు లేని పేదవారు వచ్చినప్పుడు నాణ్యమైన వైద్య సేవలందిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర, కుటుంబ సభ్యులు, అనిల్ బీమ్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# భూక్య బాలాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏకగ్రీవ ఎన్నిక



లోకల్ గైడ్ ఆగస్టు 14 మహబూబాబాద్ బానోతు లాల్ సింగ్ మాట్లాడుతూ గ్రామశీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసి కురవి మండలంలో కాంగ్రెస్ పార్టీకి కష్ట కాలంలో తన వంతు పార్టీకి అండదండలు అందించిన వ్యక్తి భూక్య బాలాజీ కాంగ్రెస్ పార్టీ మంచి కార్యకర్తగా గుర్తింపు భావించి ఈ పదవి ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు పోలంపల్లి తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్ మాట్లాడుతూ యువతలో రాజకీయ రంగంలో అనేకమైన అవకాశాలు కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుంది ప్రభుత్వ నూతన పథకాలతో ప్రజల్లో మంచి పేరు గుర్తింపు తెచ్చుకున్న సీఎం రేవంత్ రెడ్డి మరియు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఫస్ట్ నుంచి నమ్మిన పార్టీ కోసం మీ అందరం కృషి చేస్తుంటే గత ప్రభుత్వం మా మీద ఎన్నో కేసులు పెట్టి నానా ఇబ్బందులు పెట్టి కార్యకర్తలను ఏరోజు కాపాడుకుంటూ ఉన్న నాయకుడు ఏకైక నాయకుడు మా రామచంద్రనాయక్ పార్టీని బలోపేతంలో నా వంతు కృషి ఉంటుందని అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామహబూబాబాద్ జిల్లా కురవి మండలం పోలంపల్లి తండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ అధ్యక్షుడిగా భూక్య బాలాజీ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు పోలంపల్లి తండా సర్పంచ్ బానోత్ లాల్ సింగ్ గారి ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలంపల్లి తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ కార్యకర్తలు ఉప సర్పంచ్ సపావత్ మోతిలాల్ వార్డు మెంబర్లు బానోతు రవి భూక్య నాగులు బానోత్ సుమన్ నాయక్ గుగులోతు రమేష్ బానోతు రవి బానోతు లక్ష్మణ్ సభావాత్ నానక్ భూక్య విష్ణు బానోతు రాము బానోత్ రాములు బానోతు రాహుల్ బానోత్ అభి తదితర కార్యకర్తలు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కుషాయిగూడ బస్‌స్టాప్ సమస్యలకు పరిష్కారం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 14: కుషాయిగూడ బస్‌స్టాప్ పరిరక్షణతో పాటు ప్రయాణికులు, స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఇటీవల ఎమ్మెల్యేను కలిసి బస్‌స్టాప్ వద్ద నెలకొన్న సమస్యలను వివరించారు. సమస్యలను స్వయంగా పరిశీలించాలని కోరారు.దీంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం కుషాయిగూడ బస్‌స్టాప్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. బస్సులు నిలిచే ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్లతో ప్రయాణికులు, స్థానికులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని కూడా వివరించారు.ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా బస్‌స్టాప్ నిర్వహణతో పాటు ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కోరారు.సమస్యలను విన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుషాయిగూడలో నెలకొన్న సమస్యలను సంబంధిత కమిషనర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. బస్‌స్టాప్ సక్రమంగా కొనసాగడంతో పాటు ప్రయాణికులు, స్థానిక వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతామని తెలిపారు.కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, వ్యాపారులు, పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ ను వెంటనే రద్దు చేయాలి.

- పెద్దేముల్ మండల కేంద్రంలో రైతుల ఆందోళన.

- యాప్ రద్దుపై తుది నిర్ణయం ప్రభుత్వానిదే. - పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం.



లోకల్ గైడ్/తాండూర్: యూరియా బుకింగ్ యాప్ ను వెంటనే రద్దు చేయాలని శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో రోడ్డుపైన బైఠాయించి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... గతంలో అన్ని ఫర్టిలైజర్ షాపుల్లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉండేది. ప్రస్తుతం యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో యూరియా యాప్ లో బుకింగ్ కాక పంటలకు సకాలంలో యూరియా అందించలేకపోతున్నామని వాపోయారు. తక్షణమే యూరియా యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ...యాప్ కొత్తగా అమల్లోకి రావడంతో ప్రారంభ దశలో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని, వాటిని పరిష్కరించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు.పెదేముల్ మండలంలో రెండు సహకార సంఘాల ద్వారా వారానికి సుమారు 100 మెట్రిక్ టన్నుల మేర ఇండెంట్ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు యాప్ వినియోగంపై రైతు వేదికలు, ఎరువుల దుకాణాల వద్ద శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెల్లడించారు.

# మధిర అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశం

మధిర పట్టణంలో చేపట్టిన యూజీడీ, వైరా చెరువు పై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం/ మధిర, ఆగస్టు -14: లోకల్ గైడ్:మధిర పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధిర పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు, వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణ పురోగతి, పనుల వేగం, ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యత తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంజూరు చేసిన పనులు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా యూజీడీ పనులు పూర్తయితే పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగుపడటంతో పాటు, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా పనులను దశలవారీగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.యూజీడీ పనుల సందర్భంగా రహదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పనులు పూర్తయిన వెంటనే రోడ్ల పునరుద్ధరణను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టి, ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా మధిరలో వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే చెరువు పరివాహక ప్రాంతంలో వరదలు, నీటి ప్రవాహం కారణంగా ఏర్పడే ముప్పును తగ్గించడంతో పాటు ప్రజలు, ఆస్తులకు రక్షణ కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు.రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, ఇసుక, కంకర, ఇనుము తదితర సామగ్రి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, ప్రతి దశలో ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.పనుల్లో ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మధిర పట్టణంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన మౌళిక వసతులు అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బంజారా తీజ్ ఉత్సవం ఆగష్టు 14 నుండీ 23 వరకు....




లోకల్ గైడ్ నిజామాబాదు జిల్లా ప్రతినిధి, ఆగష్టు 14: నిజామాబాద్ నగరం నందు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, వైద్యులు, విశ్రాంత ఉద్యోగులు, మహిళలు, కాంట్రాక్టు ఉద్యోగులు,లి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, స్వయం ఉపాధి రంగాలలో పనిచేస్తున్న యువత, విద్యార్థులు బంజారా సమాజం అందరు పాల్గొని సామూహిక బంజారా తీజ్ ఉత్సవాలు --2026 విజయవంతం చేయాలనీ కోరారు. సామూహిక బంజారా తీజ్ ఉత్సవాలు క్రింది కార్యక్రమాల ప్రకారం ఘనంగా నిర్వహించబడనున్నాయని కార్యక్రమాల వివరాలు వెల్లడించారు.ఆగష్టు 14 న (శుక్రవారం) -- ఘువు, చణ గాళేరొసాయంత్రం గోధుమలు, శనగలు నానబెట్టుట.15 న (శనివారం) -- తీజ్ బోయేరొఉదయం ఆవు పేడ పిడకలు, పుట్టమన్ను, తీజ్ బుట్టలు సేకరణ, డాకళో (తీజ్ మంటపం) ఏర్పాటు, సాయంత్రం 6:00 నుండి 7:00 గంటల మధ్య తీజ్ బుట్టల్లో గోధుమలు, శనగలు అలుగుట,అనంతరం బోరడి ఛపాయెరొలి (కాగడాలతో).ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల లోపు, సాయంత్రం 7:00 గంటల లోపు భోగ్-పూజా, ఊద్, ధూంవాడి, సాయంత్రం 7:30 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ఆగష్టు 15 నుండి 23 వరకు ప్రతిరోజూ భోగ్-పూజలు, ధూంవాడి మరియు సాంస్కృతిక కార్యక్రమాలు యథావిధిగా నిర్వహించబడతాయని తెలిపారు .ఆగష్టు 21న సాయంత్రం 6:00 గంటలకు ధమోళి -- లడ్డుల పంపిణీ,7:00 గంటలకు బోరడి ఛపాయెరొ (కాగడాలతో),8:00 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.22 న ఝుణ్జీతో సాయి-తోత (గౌరీ) తయారీ, చెరువుకు వెళ్లి మట్టి తీసుకురావడం, ఘణ్-గోర్ తయారీ,సాయి-తోత, పీడియా ఆటలు,కూంవారి కన్యలతో భత్-కోల్ (ప్రసాదం) తయారీ,సాయంత్రం 6:00 గంటలకు ఒక్కపొద్దుల విడుపు, అనంతరం భోగ్-భండారో మరియు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. చివరి రోజు ఆగష్టు 23 న (ఆదివారం) మహా ముగింపు ఉంటుంది. ఆ రోజు ఉదయం 9:00 గంటలకు దోనా దించి సేవాలాల్ మహారాజ్ మహాభోగ్-భండారో,మధ్యాహ్నం 2:00 గంటలకు ఛడోక్లా (కుష్మాండబలి), గుమ్మడికాయ కొట్టడం, తీజ్ బుట్టలు దించడం అనంతరం తీజ్ తోడేరో ఘూంగ్లామా ఘూలేరొ,మధ్యాహ్నం 3:00 గంటలకు ఆటపాటలతో మహా ర్యాలీ ప్రారంభం అయి సాయంత్రం 6:00 గంటల వరకు తీజ్ నిమజ్జన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు. తీజ్ ఉత్సవం బంజారా సంస్కృతి, సంప్రదాయం మరియు ఐక్యతకు ప్రతీక. కావున బంజారా సమాజానికి చెందిన ప్రతి కుటుంబం, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తీజ్ ఉత్సవ కమిటీ మనవి చేస్తోంది. ఐక్యతే మన బలం - తీజ్ మన సంస్కృతి, మన గౌరవం అని కొనియాడారు.

# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నీటి వనరులను పరిరక్షిస్తూ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి

జిల్లాలోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలి

కలకోట పెద్ద చెరువు, మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధి పురోగతి పనులను

క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం/బోనకల్, ఆగస్టు- 14: లోకల్ గైడ్:ఖమ్మం జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోనకల్, మధిర మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధిర మండలంలోని మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ తదితర నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తినా సహించేది లేదని స్పష్టం చేశారు.మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అభివృద్ధి పనులను రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు.మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా 1 తరహాలో రెండు కాటేజీలు, రిసెప్షన్, కిచెన్--రెస్టారెంట్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం +o1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కేఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు.జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందేలా, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, మధిర తహసీల్దారు రాంబాబు, బోనకల్ తహసీల్దారు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎక్స్‌రోడ్డులో ఎలివేటెడ్ కారిడార్ పనుల పరిశీలన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 14: ఉప్పల్ ఎక్స్‌రోడ్డు వద్ద నిర్మాణంలో ఉన్న ఎలివేటెడ్ కారిడార్ పనులను మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ శుక్రవారం పరిశీలించారు. సీనియర్ ఇంజినీరింగ్, అర్బన్ బయోడైవర్సిటీ (యూబీడీ) విభాగాల అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు.నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, వివిధ శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉప్పల్ ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రాకపోకలను సులభతరం చేయడంతోపాటు మెరుగైన కనెక్టివిటీ కల్పించడమే ప్రాజెక్టు లక్ష్యమని అధికారులు తెలిపారు. పనులు పూర్తయితే ఉప్పల్ పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు తగ్గనున్నాయి.పనుల్లో వేగం పెంచి.. గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు.

# కమలా నెహ్రూ దవఖానలో టీబీ పేషెంట్ లకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ...




లోకల్ గైడ్ తెలంగాణ నాగార్జునసాగర్ ఆగస్టు 14 :- నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ స్థానిక కమల నెహ్రూ ఏరియా హాస్పిటల్ లో శుక్రవారం నాడు లైన్స్ క్లబ్ న్యూ శక్తి వాయిస్ ప్రోత్సాహంతో నర్సింగ్ ఆఫీసర్ కాశి పోగు నిర్మల కుమార్తె డాక్టర్ ఒగ్గు లిఖిత శ్రీ పుట్టినరోజు సందర్భంగా టీబీ పేషెంట్ కు న్యూట్రిషన్ కిట్ అందించడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్‌నాగార్జునసాగర్ ఏరియా హాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ అనిత రాణి 30ఎగ్స్ ట్రే అందించారు. అనంతరం డాక్టర్ అనిత రాణి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, దాతలు సహకారంతో కిట్లు టిబి పేషెంట్లకు అందజేస్తున్నామని . టీబీ రోగుల్లో రోగనిరోధక శక్తిని పెంచి, త్వరగా కోలుకోవడానికి న్యూట్రిషన్ కిట్లు ఉపయోగపడుతాయనీ తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎం ఒహెచ్వో శ్రీమతి కృష్ణకుమారి , చక్రవర్తి , హరికృష్ణ, నర్సింగ్ సూపర్డెంట్ పాలిన,డాక్టర్ కోట్యా నాయక్,. లైన్స్ క్లబ్బు న్యూ శక్తి వాయిస్ వైస్ ప్రెసిడెంట్ గాయం శ్రీదేవి, ఐసీటీసీ కౌన్సిలర్ మంచనాయక్. హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూప్రజా చైతన్య యాత్ర..లిలి**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య.**



లోకల్ గైడ్ న్యూస్ 14 కొందుర్గ్..కేంద్రంలో గత 12. సంవత్సరాలుగా పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి. వదిలి దేశాన్ని అదానీ అంబానీకి తాకట్టు పెట్టారని. సీపీఐ నాయకులు ఆరోపించారు. సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన గోడ పత్రిక కొందుర్గు బస్టాండ్ ఆవరణలో విడుదల చేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆయన మాట్లాడుతు కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ పాలన సాగిస్తుందని ఆయన ఆరోపించారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల నెరవేర్చలేక ధరల మీద ధరలు పెంచి ప్రజల నెత్తిపై మోపి ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఆయన దుయబట్టారు నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షలు చేస్తామన్న నరేంద్ర మోడీ ఒక్క రూపాయి నల్లధనాన్ని కూడా దీనికి తీసుకురాలేక పొగ అవినీతిపరులను నీరం మోదీ విజయ్ మాల్యా లాంటి బ్యాంకులను మోసగించిన సీటర్స్ను దేశం నుంచి తప్పించి విదేశాలకు పంపించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కిందన్నారు ప్రజలు బిజెపి ప్రభుత్వం పై వ్యతిరేకంగా ఉద్యమించి సందర్భంవచ్చినప్పుడు జాతీయవాదం కులం మతం పేరుతో ప్రజలను చల్లబరుస్తున్నారుయువత తిరగబాటు కాక్రోచ్ జనతపార్టీ రూపంలో స్పష్టంగా అర్థమైందని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు బిజెపి ప్రభుత్వం పై చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు సర్ పేరా ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఓట్లు తొలగిస్తున్నారు ఇప్పటికే 73 లక్షల ఓట్లు ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తొలగించారు 18 సంవత్సరాలు నిండిన యువత దేశంలో ఎంతమంది ఉన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎంతమంది ఉన్నారు వాళ్ళందరికీ ఓటు హక్కు ఎందుకు కల్పిస్తలేరు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు విత్తనాల పేర పెట్రోల్ డీజిల్ భారీ కుంభకోణానికి తెరలేపింది కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం అని నిజాయితీ గురించి చెప్పుకునే నరేంద్ర మోడీ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఎందుకు తగ్గిస్తలేరు అని ఆయన ప్రశ్నించారు వెంటనే పెంచిన ధరలను అదుపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అందుకే కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 17 నుంచి 21 వరకు రంగారెడ్డి జిల్లాలో ప్రజా చైతన్య ప్రచార యాత్రను నిర్వహిస్తుందని ఈ ప్రచార యాత్ర 19వ తేదీన కొందుర్గు మండలానికి రాబోతుంది అధిక సంఖ్యలో ప్రజానీకం పాల్గొని ఈ యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కే యామిని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు గోపి గడ్డ యాదయ్య సిపిఐ నాయకులు రాములు మల్లయ్య రమేష్ మొగులయ్య ఏఐటియుసి మండల నాయకులు బి యాదయ్య బి కేఎంయు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్‌నొప్పి మాత్రమే కాదు, స్వేచ్ఛగా కదిలే హక్కును కూడా ప్రభావితం చేసే సమస్య

**డా. సాయి దినేష్ తాటికొండ**

**కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, యశోద హాస్పిటల్, సికింద్రాబాద్.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ అనేది కేవలం మోకాలి నొప్పికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది క్రమంగా మన స్వేచ్ఛగా కదిలే సామర్థ్యాన్ని, రోజువారీ పనులను చేసుకునే స్వాతంత్ర్యాన్ని ప్రభావితం చేసే సమస్య అని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్కి చెందిన డాక్టర్ తాటికొండ సాయి దినేష్ తెలిపారు స్థానిక ప్రైవేట్ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చాలామంది మోకాలి నొప్పిని వయసుతో వచ్చే సహజమైన సమస్యగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారని . "వయసు పెరిగింది కాబట్టి మోకాళ్ల నొప్పి సహజమే" అని అనుకోవడం వల్ల చాలామంది సరైన సమయంలో వైద్యులను సంప్రదించరన్నారు.కానీ ఆస్టియో ఆర్థరైటిస్ పెరుగుతున్న కొద్దీ మెట్లు ఎక్కడం, ఎక్కువ దూరం నడవడం, కుర్చీలోంచి లేవడం, నేలపై కూర్చోవడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారవచ్చు. బయటకు వెళ్లడం, ప్రయాణం చేయడం, కుటుంబ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి విషయాల్లో కూడా ఇబ్బందులు ఎదురవుతాయి.ఒక దశలో "నేను ఎక్కడికైనా వెళ్లాలంటే ఇతరుల సహాయం అవసరం" అనే పరిస్థితి కూడా రావచ్చు. అందుకే మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్‌ను కేవలం నొప్పిగా కాకుండా, ఒక వ్యక్తి స్వాతంత్ర్యాన్ని క్రమంగా తగ్గించే సమస్యగా చూడాలి.అయితే ఆస్టియో ఆర్థరైటిస్ వచ్చిందంటే జీవితాంతం నొప్పితోనే ఉండాల్సిన అవసరం లేదు. ప్రారంభ దశల్లో బరువు నియంత్రణ, సరైన వ్యాయామం, ఫిజియోథెరపీ, మందులు మరియు అవసరానికి అనుగుణంగా ఇతర చికిత్సల ద్వారా నొప్పిని నియంత్రిస్తూ మోకాలి పనితీరును కాపాడుకోవచ్చున్నారు.అలాగే, మోకాలి నొప్పి ఉన్న ప్రతి ఒక్కరికీ శస్త్రచికిత్స అవసరం లేదు. అదే సమయంలో తీవ్రమైన ఆర్థరైటిస్ ఉన్నవారు కూడా అవసరమైన చికిత్సను సంవత్సరాల తరబడి వాయిదా వేయాల్సిన అవసరం లేదు. ప్రతి రోగికి వ్యాధి తీవ్రత, నొప్పి, వయసు, ఆరోగ్య పరిస్థితి రోజువారీ కార్యకలాపాలపై దాని ప్రభావాన్ని బట్టి చికిత్సను నిర్ణయించాలని కొంతమంది రోగులకు నాన్-సర్జికల్ చికిత్స సరిపోతుంది. ఎంపిక చేసిన కొన్ని సందర్భాల్లో ఇంజెక్షన్లు లేదా ఇతర నొప్పి నియంత్రణ చికిత్సలు కూడా ఉపయోగపడవచ్చు. అయితే ఆర్థరైటిస్ తీవ్రంగా ఉండి, నొప్పి మోకాలి పనితీరు రోజువారీ జీవితాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తున్నప్పుడు, తగిన సమయంలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స గురించి ఆలోచించవచ్చున్నారు .ఆధునిక మోకాలి మార్పిడి శస్త్రచికిత్స యొక్క లక్ష్యం కేవలం ఎక్స్‌రేలో కనిపించే మోకాలిని మార్చడం కాదు. రోగికి సాధ్యమైనంత వరకు తన సాధారణ జీవితాన్ని తిరిగి అందించడం అసలు లక్ష్యం.నొప్పి లేకుండా నడవడం, మెట్లు ఎక్కడం, కుటుంబంతో కలిసి ప్రయాణించడం, రోజువారీ వ్యక్తిగత పనులను ఇతరులపై ఆధారపడకుండా చేసుకోవడం --- ఇవన్నీ చికిత్స విజయానికి ముఖ్యమైన అంశాలు.అందువల్ల, మోకాలి నొప్పిని కేవలం "వయసు వల్ల వచ్చింది" అని నిర్లక్ష్యం చేయకూడదు. నొప్పి కారణంగా నడవడం, మెట్లు ఎక్కడం, కూర్చోవడం, నిలబడడం లేదా ప్రయాణం చేయడం కష్టంగా మారితే ఆర్థోపెడిక్ నిపుణుడిని సంప్రదించి సరైన కారణాన్ని గుర్తించుకోవాలన్నారు.మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ మీ స్వేచ్ఛను, మీ స్వాతంత్ర్యాన్ని పూర్తిగా తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. సరైన సమయంలో సరైన నిర్ధారణ, సరైన చికిత్స తీసుకుంటే --- మనం ఆ స్వేచ్ఛను తిరిగి పొందే అవకాశం ఉందన్నారు.

## కొత్త ఇంట్లో ఆంజనేయులు గౌడ్ సంతోషంగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**హాజరైన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**నోబుల్ కాలనీలో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



కొత్తూరు ఆగస్టు 14 (లోకల్ గ్రైడ్)కొత్త ఇంట్లో ఆంజనేయులు గౌడ్ సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు.షాద్ నగర్ మున్సిపాలిటీ నోబుల్ కాలనీలో నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, జర్నలిస్ట్ మధుసూదన్ గౌడ్ హాజరై నూతన గృహ యజమానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి,వారి కొత్త ఇల్లు ఆనందం,ఐశ్వర్యం, సుఖసంతోషాలతో నిత్యం కళకళలాడాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,డ్రైవర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం!

**ఉచిత యూనిఫామ్‌లు, 'సీఎం కిట్'లు వెంటనే పంపిణీ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడి తప్పదు!**




లోకల్ గాడ్ తెలంగాణ. మునుగోడు. ఆగస్టు 14.నల్లగొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదురుగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూరాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఆచరణలో మాత్రం పేద విద్యార్థుల సంక్షేమాన్ని సంపూర్ణంగా గాలికి వదిలేసిందని బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ . ... నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా, నేడు ఆగస్ట్ 15 జాతీయ పండుగ వేళ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌లు అందించకపోవడం పాలకుల తీవ్ర నిర్లక్ష్యానికి, పరాకాష్టకు సజీవ సాక్ష్యమని దుయ్యబట్టారు.ప్రభుత్వ వైఫల్యాలు -- విద్యార్థుల ఆవేదన:లి నూతన దుస్తులు నోచుకోని జాతీయ పండుగ: దేశమంతా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుపుకుంటుంటే, మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మాత్రం పాత బట్టలతోనే జాతీయ జెండా వందనానికి హాజరుకావాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇది ప్రభుత్వానికి, విద్యాశాఖ అధికారులకు అత్యంత సిగ్గుచేటు. డిజైన్లు మార్చారు... యూనిఫామ్‌లు మరిచారు: పాత యూనిఫామ్‌లు వేసుకుందామంటే రంగులు, డిజైన్లు మార్చామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ తీరా చూస్తే కొత్త యూనిఫామ్‌లు స్కూళ్లకు చేరలేదు. దీంతో విద్యార్థులు పాఠశాలలకు ఏ దుస్తులు వేసుకెళ్లాలో తెలియక తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు. 'సీఎం కిట్' కేవలం ప్రచార ఆర్భాటమేనా?: ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు 9 రకాల నాణ్యమైన వస్తువులతో 'సీఎం కిట్' అందిస్తామని ప్రచార ఆర్భాటం చేసిన పాలకులు, ఆచరణలో మాత్రం రూపాయి కూడా కేటాయించకుండా విద్యార్థులను మోసం చేశారు. పేద విద్యార్థులపై తీవ్ర వివక్ష: కార్పొరేట్ విద్యకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ బడులను సంపూర్ణంగా నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే నిధుల కేటాయింపులో, కనీస వసతుల కల్పనలో ప్రభుత్వం ఈ రకమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోంది.అల్టిమేటం ఉ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ:ప్రభుత్వం ఇప్పటికైనా తన నిమ్మకు నీరెత్తిన వైఖరిని వీడి, యుద్ధప్రాతిపదికన నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ నాణ్యమైన యూనిఫామ్‌లు మరియు 'సీఎం కిట్'లను తక్షణమే పంపిణీ చేయాలి.లేనిపక్షంలో, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సమీకరించి నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడి, విద్యాశాఖ అధికారుల కార్యాలయాల దిగ్బంధనం మరియు రాష్ట్రవ్యాప్త ఉధృత ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తీవ్రంగా హెచ్చరిస్తున్నాము. పేద విద్యార్థుల హక్కుల సాధన కోసం ఎంతటి టి పోరాటానికైనా బీసీ విద్యార్థి సంఘం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి బిసి యోజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనంత నాగరాజుగౌడ్ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు కొంపల్లి రామన్న గౌడ్ సతీష్ నాగరాజు మహేష్ శివ పృథ్వీరాజ్ నాగరాజ్ పృధ్వి రవి తరుణ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఎరువులకు కొరత లేదుజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ఎరువుల సరఫరా తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**




లోకల్ గైడ్ తెలంగాణ:రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -14జిల్లాలో పంటల సాగు కోసం ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.జిల్లాలో ఎరువుల సరఫరా, నిర్వహణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్క్ ఫెడ్, మార్కెటింగ్, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ అధికారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో సాగుకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జిల్లాలో పంటల సాగుకు అనుగుణంగా కావలసిన అన్ని ఎరువులు ఇక్కడే నిల్వ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరకే విక్రయాలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





( లోకల్ గైడ్ షాద్ నగర్ )హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, ఐమ్యాక్స్ సర్కిల్ ఎదురుగా, హెచ్ఎండీఏ గ్రౌండ్స్ (అంబేద్కర్ విగ్రహం సమీపంలో) మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్,మంత్రులు వాకిటి శ్రీహరి,పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్,ఆర్ కృష్ణయ్య,సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, దానం నాగేందర్,నవీన్ యాదవ్,మందుల సామేల్ ,మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్,ప్రభుత్వ సలహాదారు వి.హనుమంత రావు ,మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 80 ఏళ్ల రావిచెట్టును నరికేందుకు యత్నం.. గ్రామస్తుల అడ్డుకట్ట



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ ఆగస్టు 14రాజోలి: జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామంలో సుమారు 80 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన రావిచెట్టును నరికివేసేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, రావిచెట్టు చుట్టూ ఉన్న పురాతన రచ్చకట్టను ధ్వంసం చేసి స్థలాన్ని ఇద్దరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసుకున్నారని తెలిపారు. అనంతరం చెట్టును తొలగించేందుకు అనుమతులు మంజూరు చేయాలని అటవీ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించి, ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసినట్లు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే అటవీ శాఖ అధికారులను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేయగా, అధికారులు ఆ దరఖాస్తును పరిశీలించి చెట్టును తొలగించేందుకు అనుమతుల ప్రక్రియను రద్దు చేసినట్లు పేర్కొన్నారు.అయితే ఇటీవల మళ్లీ రావిచెట్టును నరికేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఈ ప్రయత్నాన్ని గ్రామస్తులు అడ్డుకుని, చెట్టును కాపాడేందుకు ఐక్యంగా నిలిచారు.గ్రామస్తులు మాట్లాడుతూ, ఈ రావిచెట్టు గ్రామ చరిత్ర, సంస్కృతి, పర్యావరణానికి ప్రతీకగా నిలిచిందని, దాదాపు 80 ఏళ్లుగా గ్రామానికి నీడనిస్తూ అనేక తరాలకు ఉపయోగపడుతోందని తెలిపారు. ఇటువంటి విలువైన వృక్షాన్ని నరికివేస్తే పర్యావరణ సమతుల్యతకు, గ్రామ వారసత్వానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.రావిచెట్టును ఎట్టి పరిస్థితుల్లోనూ నరికేందుకు అనుమతించబోమని గ్రామస్తులు స్పష్టం చేశారు. చెట్టును శాశ్వతంగా రక్షించడంతో పాటు, ధ్వంసమైన రచ్చకట్టను పునర్నిర్మించి, ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం, అటవీ శాఖ అధికారులను గ్రామస్తులు కోరారు.

## చదువుకున్న యువతతోనే ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఏర్పాటు చేయాలి

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ**

**సెప్టెంబర్ 9లోపు గ్రామ, మండల కమిటీల నిర్మాణం పూర్తి చేయాలి**




( లోకల్ గైడ్ షాద్ నగర్ )మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై ప్రజా పోరాటాలను నిర్మించాలని, మహనీయుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.షాద్‌నగర్ నియోజకవర్గంలో వీఎస్రా, అనుబంధ విభాగాల నూతన గ్రామ కమిటీల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడంపై సమావేశం నిర్వహించారు. ఫరూఖ్‌నగర్ మండల ఇన్‌చార్జి నాగభూషణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాగల్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాల భవిష్యత్తు కోసం అన్ని వర్గాలను కలుపుకొని శక్తివంతమైన ఉద్యమంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ కమిటీల ఏర్పాటు విషయంలో నాయకులు నిర్లక్ష్యం వీడి వెంటనే గ్రామాల్లో పర్యటించి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని అనుబంధ సంఘాల కమిటీలను కూడా నిర్మించాలని, రాజకీయ పార్టీలతో సంబంధం లేని చదువుకున్న యువతను కమిటీల్లో భాగస్వామ్యం చేయాలని తెలిపారు.ఉద్యమ ప్రయాణంలో నిరంతరం కలిసి పనిచేసే విధంగా కమిటీల నిర్మాణం ఉండాలని ఆయన సూచించారు. అనంతరం మండలాల వారీగా ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనులపై సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 9లోపు అన్ని గ్రామ, మండల కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేసేలా నాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఈ సమావేశంలో రావుగాళ్ల బాబు మాదిగ, ఎమ్మెస్పీ మాజీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ కొందుర్గు మండల మాజీ అధ్యక్షుడు అన్నెగల్ల ఆనంద్ మాదిగ, కేశంపేట మండల మాజీ అధ్యక్షుడు చిర్ర శ్రీను మాదిగ, నందిగామ మండల మాజీ ఇన్‌చార్జి చెన్నగల్ల అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బొబ్బిలి పాండు మాదిగ, మాదాపురం సుదర్శన్ మాదిగ, కల్లేపల్లి బలరాజ్ మాదిగ, ఎర్రోళ్ల సురేష్ మాదిగ, సంగెం శ్రీను మాదిగ, వేణు మాదిగ, రమేష్ మాదిగ, జోగు శ్రీశైలం, జోగు నరేష్ మాదిగ, జోగు సిద్ధార్థ్ మాదిగ, చింటూ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## పంద్రాగస్టు వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ ఆగస్టు 14 జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, శనివారం ఉదయం 9:30 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో పంద్రాగస్టు వేడుకకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , ఎస్పి శ్రీనివాస్ రావు,అదనపు కలెక్టర్ మధు మోహన్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, బారికేడింగ్, సీటింగ్ అరేంజ్ మెంట్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లు తదితర వాటిని పరిశీలించి కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, యువత విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎగ్జిబిషన్ స్టాల్స్ ఆకర్షణీయంగా ఆకట్టుకునే రీతిలో ఉండాలని అన్నారు.అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు కలెక్టరేట్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలో పాల్గొని, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకకు సైతం హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఆర్డీవో శ్రీనివాస రావు, ఏవో మంజుల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, షూ, టై, బెల్ట్ పంపిణీ




కడ్తాల్ ఆగస్ట్ 14 లోకల్ గైడ్ రంగారెడ్డి తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందిన యూనిఫామ్, టై, బెల్ట్, షూలను గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ "మన గ్రామ పంచాయతీలో నిరుపేద విద్యార్థులు ఎక్కువగా చదువుకుంటున్నారన్నారు. వారికి నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన దుస్తులు అందించడం మన బాధ్యత. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బలోపేతం చేయడమే మన లక్ష్యం" అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు విద్యార్థులకు అందుతున్నందుకు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బుక్ కీపర్ శివలీల, మహిళా సంఘ నాయకులు, గ్రామ మరియు వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: అలకమర్రి తిరంజన్



# ప్రత్యేక అధికారులు మండల కేం ద్రాల్లో విస్తృతంగ పర్యటించాలి.

--పాఠశాలలు,కేజీబీవీలు,పంచా యతీలు, ఇందిరమ్మ ఇళ్లను పరి శీలించాలి....

----నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక.....





నారాయణపేట జిల్లా ప్రతినిధి14 నారాయణపేట జిల్లా లో ప్రత్యేక అధికారులు తమకు కేటాయించి న మండలాల్లో విస్తృతంగా పర్య టించి, ప్రజా సమస్యలను గుర్తిం చి వెంటనే పరిష్కరించేందుకు చ ర్యలుచేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రి యాంక ఆదేశించారు. శుక్రవారం కలెక్ట రేట్ లోని వీడి యో కాన్ఫరెన్స్ హాల్ లో మండ ల ప్ర త్యేక అధికారులతో కలెక్టర్ స మావేశం నిర్వహించి మండ లాల వారీగా అభివృద్ధి పనులు, సమస్యలపై సమీక్షించారు.కొడం గల్ నియోజకవర్గంలోని గుండు మాల్‌తో పాటు వివిధ మండలా ల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దామరగిద్ద, మ ద్దూరు,ధన్వాడ,కోస్గి, కృష్ణా మం డలా ల్లో 286 మంది పిల్లలు ఉ న్నారని ప్రత్యేక అధికారిరహమా న్ తెలిపారు. కేజీబీవీలను తని ఖీ చేసినట్లు వివరించారు. హిం దూపూర్ కేజీబీవీలో 443 మంది విద్యార్థులు ఉండగా, టాయిలెట్ల కు మరమ్మతులు అవసరమని తెలిపారు. మాగనూరు కేజీబీవీ లో 369 మంది విద్యార్థులు ఉ న్నారని, అదనపు గదులు, కాం పౌండ్ వాల్ అవసరమని తెలి పారు. మక్తల్‌లో 250 మంది పి ల్లలు ఉన్నారని,మరికల్, అప్పం పల్లి పాఠశాలల్లో కిటికీలు, డైనిం గ్ హాల్ అవసరమని ప్రత్యేక అ ధికారులు తెలిపారు. డైనింగ్ హా ల్ వంటి పనులకు15వ ఆర్థికసం ఘం నిధులను వినియోగించు కో వచ్చని కలెక్టర్ సూచించారు. స మావేశం లో ప్రత్యేక అధికారుల కు కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.మండల కేంద్రా ల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్య టించాలని,పంచాయతీలను ప రిశుభ్రంగా ఉంచేలా చర్యలు చే పట్టాలని,పీఎస్సీలు, ఎంపీపీఎస్ పాఠశాలలను తప్పనిసరిగా సం దర్శించాలన్నారు.డ్రై డే కార్యక్ర మాలపై ప్రత్యేక దృష్టి సారించా లనీ, కేజీబీవీల్లో విద్యార్థులకు అ వసరమైన మౌలిక వసతులను పరిశీలించాలని,ఊట్కూరు, నా రాయణపేట మండలాల అవస రాలపై ప్రతిపాదనలు సమర్పిం చాలన్నారు.ఇందిరమ్మ ఇళ్లనిర్మా ణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరి శీలించి,ప్రభుత్వ సంక్షేమ,అభివృ ద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొ న్నారు.

# సాయిరాంపురం పాఠశాలలో వర్క్ బుక్స్ పంపిణీ చేసిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

పిల్లలు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి



అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు 14:ములకలపల్లి మండలంలో మూకమామిడి గ్రామపంచాయతీ లో సాయిరాంపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వం అందించిన వర్క్ బుక్స్‌లను సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పాల్గొని స్వయంగా ప్రతి విద్యార్థికి వర్క్ బుక్స్ పంపిణీ చేశారు.అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ.పిల్లల చదువు కోసం ఐ టి డి అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని,వర్క్ బుక్స్ లను విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.ఉపాధ్యాయులు చెప్పినట్టు విని,రోజూ హోంవర్క్ చేసి,బాగా చదివి మన గ్రామానికి,మన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని తెలిపారు.చదువే మన భవిష్యత్తుకు ఆయుధం.పేదరికం చదువుకు అడ్డు కాకూడదు.ప్రభుత్వం అండగా ఉంది ప్రతి ఒక్క తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించాలని కోరారు.తల్లిదండ్రులు కూడా పిల్లలను రోజూ స్కూల్‌కు పంపి,వారి చదువుపై శ్రద్ధ వహించాలి అని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ లలిత మాట్లాడుతూ.ఐటిడిఏ ఆధ్వర్యంలో ఐటీడీఏ పాఠశాలలకు ఉద్దేపకము3 వర్క్ బుక్స్ ఒకటవ రెండవ తరగతులకు తెలుగు ఇంగ్లీష్ మరియు గణితం ఇవ్వడం జరిగింది. మూడో నాలుగు ఐదు తరగతులకు ఇంగ్లీష్ మరియు గణితం వర్క్ బుక్స్ ఇచ్చారు అని.వర్క్ బుక్స్ రావడంతో విద్యార్థులకు రాత,చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుంది అని తెలిపారు.పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు బి నరేష్,వార్డు సభ్యులు బచ్చల చైతన్య కుమారి,భూక్య అశోక్,అంగన్వాడీ టీచర్ వట్టం జయ మరియు గ్రామస్తులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు బానిస కాకండి.. జీవితాలను నాశనం చేసుకోకండి.. అశ్వాపురం పోలీస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగస్టు 14 ప్రతినిధి మాదక ద్రవ్య పదార్థాల త్రాగుడుకు అలవాటు పడి బానిసలైన అశ్వాపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకిటెస్ట్ చేయగా, టెస్టులో పాజిటివ్ రాగా అట్టి వ్యక్తులను చికిత్స నిమిత్తమై భద్రాచలంలో ఉండే డి అడిక్షన్ సెంటర్కు తరలించడం జరిగినది. ఇందుమూలంగా అశ్వాపురం మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,ముఖ్యంగా యువత వీటికి దూరంగా ఉండాలని, ఉన్నతమైన లక్ష్యాలను ఎన్నుకోవాలని, ఉన్న ఊరుకు, కన్నవారికి మంచి పేరు తీసుకరావాలని కోరుచున్నాను. మాదక ద్రవ్యపదార్థాలు తీసుకోవడం,అమ్మడం కొనడం చట్టరీత్యా నేరం. కాబట్టి ప్రజలకు అశ్వాపురం పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన యెడల సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇచ్చిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడును.అని చిలువేరు ఎల్లయ్య,సూచించారు.

# బేవినాహళ్లి స్వర్ణ గ్రామ పంచాయతీలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం




హిందూపురం, ఆగస్టు 14మండలం బేవినాహళ్లి స్వర్ణ గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ, అదనపు కార్యక్రమ అధికారి శివానంద్ నాయక్, అదనపు కార్యక్రమ అధికారి సహాయకులు కుమార్, సహాయ కార్యక్రమ అధికారి లలిత కుమారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ ఆనంద్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యురాలు అశ్విని నాగరాజు, పంచాయతీ కార్యదర్శి దీపక్ కుమార్, పశు వైద్య సహాయకులు డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం, క్షేత్ర సహాయకులు సోమయ్య తదితరులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వీరయ్య, ఆనంద్ కుమార్, దామోదరమ్మ మాట్లాడుతూ, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో రామాంజినాయక్, ఇంజినీర్ సౌమ్య, పోలీస్ అనూష, సాంకేతిక సహాయకుడు దివాకర్, పర్యవేక్షకులు తిప్పేస్వామి, వార్డు సభ్యులు ముత్తన్న, గోపాల్రెడ్డి, బాబురెడ్డి, గోపాల్ రెడ్డి, నంజిరెడ్డి, తలారి చినరాజు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ నరసింహులు, నిల్వల విక్రయదారు.నరసింహమూర్తి, మంజు, నారాయణ రెడ్డి, మారుతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.నా భారతదేశం నా దార్శనికత స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని మొక్కలు నాటారు. పచ్చని గ్రామం ఆరోగ్యకరమైన సమాజం ఉజ్వల భారతం అనే సందేశంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బి జే పి మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ.



ఆగష్టు 14జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం ఈరోజు80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగాభారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు తో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు అరవై మీటర్ల పొడవైన భారీ త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు చేతబట్టి మండల కేంద్రం లో దేశభక్తి నినాదలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణ రెడ్డి హాజరైనారు, ఈసందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణరెడ్డి ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జాతీయ జెండా భారతదేశ సార్వభౌమత్వానికి, ఐక్యతకు, త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు బీజేపీ మండల అధ్యక్షులు రాంషెటి మనోజ్, మేడిపల్లి పూర్ణచందర్, బండ శ్రీకాంత్,బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు రఫీ కాటారం ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కావ్వాలా చంద్రశేఖర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి, ఆకుల శ్రీధర్,బండం మల్లారెడ్డి, జిల్లా నాయకులు జిలేల శ్రీశైలం, ఐలయ్య, డోలి అర్జయ్య, గంట అంకయ్య,సభవత్ నాగరాజు మండల ప్రధాన కార్యదర్శి గోగుల రాజేష్,మంత్రి సునీల్ మండల ఉప అధ్యక్షులు ఇంజమూరి సాధనందం,ఫర్తి రెడ్డి హన్మయ్య,ముద్రకోళ్ల సుధాకర్,నాయకులు బొడ్డు ఆశయ్య, కేతిరి రాజయ్య ,కంకణాల మల్లారెడ్డి,రాకేష్,పసుల శివ,సాయి,వేముల లింగయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఓల్గా చిల్డ్రన్స్ హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యంలి- ?లిపక్కనే ఉన్న రేకుల ఇల్లు ధ్వంసం, దాదాపు 15 లక్షల ఆస్తి నష్టం!

-ఓల్గా హాస్పిటల్ యాజమాన్యం ఇప్పటివరకు బాధితులను పరామర్శించకపోవడం, కనీసం బాధ్యత తీసుకోకపోవడం వారి నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనం,ఏ ఐ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్



మానకొండూర్ఆగస్టు 14 ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి : కరీంనగర్‌లోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న 'ఓల్గా చిల్డ్రన్స్ హాస్పిటల్' యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో ఒక కుటుంబం వీధిపాలైంది. మంగళవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో, ఆసుపత్రికి చెందిన మూడంతస్తుల భవనాన్ని కూల్చివేసే క్రమంలో యాజమాన్యం ఎలాంటి ముందస్తు భద్రతా చర్యలు గానీ, జాగ్రత్తలు గానీ తీసుకోలేదు.భవనాన్ని అత్యంత బాధ్యతారాహిత్యంగా కూల్చడంతో, దానికి సంబంధించిన భారీ గోడలు మరియు శిథిలాలు పక్కనే ఉన్న కవిత కి చెందిన నాలుగు గదుల రేకుల ఇంటిపై పడ్డాయి. ఈ హఠాత్ ప్రమాదంలో ఇల్లు తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా, ఇంట్లోని సామాగ్రి ధ్వంసమై సుమారు- పదిహేను లక్షల రూపాయలుఆస్తి నష్టం వాటిల్లింది. అనిబాధితులను పట్టించుకోని యజమాన్యం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ప్రమాదం జరిగి భారీ ఎత్తున నష్టం సంభవించినప్పటికీ, ఓల్గా హాస్పిటల్ యాజమాన్యం ఇప్పటివరకు బాధితులను పరామర్శించకపోవడం, కనీసం బాధ్యత తీసుకోకపోవడం వారి నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనం. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా కూల్చివేతలు చేపట్టి తమ నివాసాన్ని ధ్వంసం చేసిన హాస్పిటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు జరిగిన ?15 లక్షల నష్టాన్ని తక్షణమే పరిహారంగా చెల్లించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు బాధితులకు నష్ట పరిహారం ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఏఐఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హెచ్చరించారు

# విలేఖరిపై దాడులను సహించం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ కమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మేడగోని రాజమౌళి గౌడ్

మంథని, ఆగస్టు 14 : విలేఖరులపై దాడిని అసలు సహించబోమని, నిత్యం నిఘా దిన పత్రిక మంథని




రిపోర్టర్ ఎగోలపు సంతోష్ గౌడ్ పై జరిగిన దాడిని మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మేడగోని రాజమౌళి గౌడ్ తెలియజేశారు. శుక్రవారం డివిజన్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 5:10 గంటలకు అంబేద్కర్ చౌరస్తా సమీప ప్రాంతంలో బోయింపేటకు చెందిన నాయిని సంతోష్ అనే వ్యక్తి అకారణంగా మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మండల కమిటీ కన్వీనర్ అయినటువంటి, నిత్యం నిరుపేద జర్నలిస్ట్ అయినటువంటి ఎగోలపు సంతోష్ గౌడ్‌పై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు.ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసేటువంటి విలేకరులకే రక్షణ లేకపోతే, వారు ప్రజా సమస్యలను ప్రభుత్వం దగ్గరికి, ప్రభుత్వం ఇచ్చేటువంటి సంక్షేమ పథకాలను ప్రజల దగ్గరికి ఎలా చేరవేస్తారు? అని రాజమౌళి ప్రశ్నించారు. ఈలాంటి చర్యలు భవిష్యత్తులో జరుగకుండా చట్టపరంగా పోలీసులు వెంటనే విలేకరిపై దాడి చేసిన నాయిని సంతోష్ ను అరెస్ట్ చేసి, నాన్ బెయిలబుల్ కేస్ కింద బుక్ చేసి, అతన్ని రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జర్నలిస్టులము అహింసా పద్ధతిలో సత్యాగ్రహాన్ని దృష్టిలో పెట్టుకొని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# శ్రావణ తొలి శుక్రవారం అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ..

రైతుల క్షేమం కోసం వరుణయాగం...రామచంద్రపురం గ్రామ సర్పంచ్ : భూరెడ్డి స్వాతి వెంకట్ రెడ్డి.

....భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగష్టు 14 ప్రతినిధిఅశ్వాపురం:



శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా రామచంద్రపురం గ్రామంలోని శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం, గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా వరుణయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించడంతో పాటు, ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేక రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వరుణదేవుడిని ప్రార్థిస్తూ వరుణయాగం నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# కనీస విస్తీర్ణం నిబంధనలుపాటిం చకుండ

# ఇంటింటికి సంక్షేమ పథకాలు కూటమితో సాధ్యం



తుగ్గలి: ఆగస్టు 14 (తుగ్గలి మండల పరిధిలోనిరాంపురం గ్రామంలో శుక్రవారం కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు తిరుపాల్ నాయుడు, తెదేపా సీనియర్ నాయకులు బూత్ ఇంచార్జ్ మల్లయ్య,అధ్యక్షత వహించారు.గ్రామ నాయకులు, కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పింఛన్ల పెంపు, తల్లికి వందనం, అన్నదాత సహాయం, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమే లక్ష్యంగా



పని చేస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్పా వేణు,డైరెక్టర్ భీమ లింగప్ప, మాజీ సర్పంచ్ చంద్రన్న, తెదేపా నాయకులు మద్దిలేటి, పత్తికొండ అశోక్,ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు వెంకట్రామ చౌదరి, వెంకటస్వామి, చంద్రశేఖర్, సంఘాల కృష్ణ, కొమ్మ వెంకటేష్, రాము నాయక్,చక్రపాణి, మధు బాబు, జి నాగార్జున, ఎం రాము, శివ,తెదేపా నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.-- అనంతరం ఎంపీపీ పాఠశాల నందు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముందుగా పర్యావరణ ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని స్కూలు ఆవరణంలో తెదేపా నాయకులు మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి న మరికల్ తహసిల్దార్‌పై విచార ణ జరపాలి

--సచివాలయం లో ఉన్నతాధికా రుల కు అనిల్ కుమార్ మాదిగ ఫిర్యాదు.....

నారాయణపేట జిల్లా ప్రతినిధి 14 నారాయణపేట జిల్లా, మరికల్ మండలం ఎలిగండ్ల గ్రామంలో





స ర్వే నంబర్ 35 లో 2, 3 గుంటల చొప్పున అక్రమంగా వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్.గత ముగ్గురు తహసిల్దార్లు నిబంధనలకు విరు ద్ధమని ఆపిన పనిని, ప్రస్తుత త హసిల్దార్ రిజిస్ట్రేషన్లు చేయడం పై పలువురు అనుమానాలు వ్య క్తం చేస్తున్నారు. తెలంగాణ భూ మి హక్కులు -పట్టాదారు పాస్ పుస్తకాల చట్టం, రిజిస్ట్రేషన్ ని బంధనల ఉల్లంఘనపై విచారణ కు డిమాండ్. హైదరాబాద్ మరి కల్ వ్యవసాయ భూముల క్రయ విక్రయాల్లో అమ ల్లో ఉన్న కనీస విస్తీర్ణ నిబంధనలను బే ఖాతరు చేస్తూ,అక్రమంగా2 నుండి 3గుం టల చొప్పున భూమిని రిజిస్ట్రేష న్ చేసిన నారాయణపేట జిల్లా, మరికల్ మండల తహసిల్దార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తె లంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులకు లిఖిత పూ ర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సా మాజిక కార్యకర్త అనిల్ కుమార్ మాదిగ తెలిపారు.ఈ సందర్భం గా ఆయన వివరాలు వెల్లడిస్తూ,నిబంధనల ఉల్లంఘన వివరాలు ఇలాగా గ్రామం సర్వే నంబర్: మ రికల్ మండలం పరిధి లోని ఎలి గండ్ల రెవెన్యూ గ్రామం, సర్వే నం బర్ 35 లో ఉన్న వ్యవ సాయ భూమిని నిబంధనలకు విరుద్ధం గా 2 గుంటలు,3 గుంటల చొప్పు న భాగాలుగా విభజించి రిజిస్ట్రే షన్ ప్రక్రియ పూర్తి చేశారు.చట్టప రమైన నిబంధనలు: తెలంగాణ భూమి హక్కులు పట్టాదారు పా స్ పుస్తకాల చట్టం( ఆర్వోర్ యా క్ట్ ) అలాగే రిజిస్ట్రేషన్ నిబంధన ల ప్రకారం వ్యవసాయ భూమిని అనుమతి లేని లేఅవుట్లుగా మా ర్చడం లేదా కనీస విస్తీర్ణ పరిమి తి పాటించకుండ చిన్న చిన్నగుం టల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్ చేయ డం చట్టరీత్యా నేరం.వ్యవసాయే తర అవసరాల కోసం అయితే త ప్పనిసరిగా'నాల' కన్వర్షన్ సక్షమ ప్రాధికార సంస్థల (డి టి సి పి/ టీ జీ-బి పాస్ ) లే అవుట్ అనుమ తులు ఉండాలి. కానీ ఎటువంటి అనుమతులు లేకుండానే,ఈ వ్య వసాయ భూమిని అక్రమంగా రి జిస్టర్ చేశారని, గత అధికారుల నిర్ణయాన్ని ధిక్కరిస్తూ అక్రమం:గతంలో పనిచేసిన ముగ్గురు త హసిల్దార్లు ఈ భూమికి సంబం ధించి కనీస విస్తీర్ణం రిజిస్ట్రేషన్ నిబంధనలు వర్తించవని గుర్తిం చి, చట్ట ప్రకారం ఈ రిజిస్ట్రేషన్ ను తిరస్కరించి నిలిపి వేశారు. కానీ ప్రస్తుత తహసిల్దార్ నిబం ధనలన్నింటినీ పక్కన పెట్టి,రిజి స్ట్రేషన్ చేయడం అధికార దు ర్వినియోగం.ప్రధాన డిమాండ్లు:సర్వే నంబర్ 35 లో నిబంధనల కు విరుద్ధంగా జరిగిన అక్రమ రి జిస్ట్రేషన్లను తక్షణమే రద్దు చే యాలి.ప్రభుత్వ నిబంధనలను, ఉన్నతాధికారుల మార్గదర్శ కా లను ఉల్లంఘించి రిజిస్ట్రేషన్ ప్ర క్రియ చేపట్టిన బాధ్యులైన తహ సిల్దార్‌పై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన, చట్టపరమైన క్ర మ శిక్షణ చర్యలు తీసు కోవాలి.మండల పరిధి లో ఇలాంటి అక్ర మ ఫ్రాగ్మెంటేషన్ రిజిస్ట్రేషన్లపై ప్ర త్యేక విచారణ బృందంతో సమగ్ర తనిఖీ నిర్వహించాలి.చట్టాన్నికా పాడాల్సిన రెవెన్యూ అధికారులే అక్రమాల కు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని, ఈ వ్యవహా రంపై న్యాయం జరిగే వరకు ఉ న్నత న్యాయ స్థానాలు, లోకా యుక్త సహా అన్ని వేదికలపై పో రాటం కొనసాగిస్తామని ఎం ఎస్ వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ స్పష్టం చేశారు.

# ఇబ్రహీంపట్నం మండలంలో ఎంపీపిఎస్ ఒడ్డెర కాలనీ స్కూల్ లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంపిడివో సిహెచ్ గణేష్





ఇబ్రహీంపట్నం ఆగస్టు 14జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో ఎంపీపీఎస్ వడ్డెర కాలని స్కూల్లో ఎంపీడీవో సిహెచ్ గణేష్ మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు పాఠశాలలో విద్యార్థుల హాజరు విద్య బోధన విధానం సరుకుల నిల్వ భోజనంలో నాణ్యత పరిమాణాలను పరిశీలించడం జరిగింది . ఎంపీ ఓ రామకృష్ణ రాజు ఎర్దండి హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం తనిఖీని మరియు ఇంద్ర మహిళ ప్రగతిని పరిశీలించి కార్యదర్శికి తగుచూచనలు జారీ చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శులు రామకృష్ణ నిరోషా మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## శంషాబాద్ లోని కాముని చెరువును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



శంషాబాద్ ఆగస్టు 14, ( లోకల్ గైడ్ ): శంషాబాద్ లోని కామని చెరువును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో కి తెస్తామని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి శంషాబాద్ కామని చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను నిర్మూలించి, చెరువును పరిశుభ్రం చేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరికీ ఉపయోగపడేలా చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గుర్రపు డెక్క నిర్మూలన ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. కలుషిత జలాలతో కామని చెరువు మురికి కుపంగా మారిందన్నారు. అందుకోసం చెరువు అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ.

ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ.

కాలేజ్ నుంచి పాత బస్టాండ్, కృష్ణవేణి చౌక్, రాజీవ్ మార్గ్,

పాత బస్టాండ్ వరకు సాగిన తిరంగా ర్యాలీ.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 14ఎంపీ డీకే అరుణమ్మ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు.హర్ ఘర్ తిరంగా పిలుపుతో దేశ వ్యాప్తంగా ప్రజలు జాతీయ జెండా ఇంటింటి పై ఎగురవేశారు.తిరంగా ర్యాలీలో భాగంగా జిల్లా కేంద్రంల్లో భారీగా ర్యాలీలు చేపట్టడం జరుగుతుంది...జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ విజయవంతం చేసిన



విద్యార్థులు,యువకులకు ప్రత్యేక అభినందనలు.రేపటితో స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నాం.కాబట్టి స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నాం.వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ పని చేస్తున్నారు.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలి.ఉన్నత విద్యలు అభ్యసించి, ఉన్నతమైన స్థానంలో నిలవాలి.దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం కావాలి.దేశ భక్తిని చాటుకోవాల్సిన అవసరం ఉంది..శత్రు దేశాలను మట్టి కరిపించాలంటే.. అందరం ఐక్యంగా ఉండాలి.శత్రు దేశాల కుట్రలు తిప్పికొట్టాలి.దేశ సమగ్రత,ఐక్యత కోసం యువత కలసి ముందుకు నడవాలి.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, జిల్లా హర్ ఘర్ తిరంగా కన్వీనర్ మిర్జాపురం వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, ఎస్. రెడ్డి,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి ,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్లు బండల పద్మావతి,క్రిష్ణ వేణి ,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, కౌన్సిలర్లు బండల రామ లక్ష్మి,మానస త్యాగరాజు,శాంన్న,చంద్ర శేఖర్,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సవిత గౌడ్, బిజెపి నాయకులు,మరియు దళిత్లు, లాయర్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు..

## ఫరూక్ నగర్ మండల సింగిల్ విండో చైర్మన్ గా చల్లా శ్రీకాంత్ రెడ్డి

వైస్ చైర్మన్ గా తుపాకుల శేఖర్

చైర్మన్ వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే తదితర పార్టీ శ్రేణులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూక్ నగర్ మండల సింగిల్ విండో (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.అదేవిధంగా మండల వైస్ చైర్మన్ గా సీనియర్ నాయకుడు తుపాకుల శేఖర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఇరువురిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించి స్థానిక ఎమ్మెల్యే గెలుపులో మండలాల వారిగా తన వంతు కృషిని అందజేసిన శ్రీకాంత్ రెడ్డి అదే విధంగా తుపాకుల శేఖర్ లకు తగిన గుర్తింపు లభించడం పట్ల పార్టీ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న వారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒకరు కష్టపడితే తప్పకుండా మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, చిలకమర్రి గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, పలు గ్రామాల రైతులు తదితరులు సన్మానించారు..

## చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు.



ఈ నెల 15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో అధిక నీటి అవసరం ఉండే వరి పంటపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా వర్షపాతం ఆధారంగా సాగు చేసే ప్రాంతాల్లో భవిష్యత్‌లో నీటి లభ్యత ఎలా ఉంటుందనే అంశాన్ని ముందుగానే అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. జలాశయాలు, చెరువులు, కాలువలు, బోర్లు తదితర నీటి వనరుల లభ్యతను పరిశీలించిన అనంతరం మాత్రమే అధిక నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని తెలిపారు.ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, న...

## తొండుపల్లిలోని డ్రై ఫ్రూట్స్ దుకాణంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు. డ్రై ఫ్రూట్స్ దుకాణంలో శాంపిల్స్ ని సేకరించిన అధికారులు.



శంషాబాద్, (లోకల్ గైడ్ ): జిహెచ్ఎంసి శంషాబాద్ పరిధిలోని తొండుపల్లిలో ప్రముఖ (అజ్జన్ డ్రై ఫ్రూట్స్) డ్రై ఫ్రూట్స్ దుకాణంలో నకిలీ అమ్ముతున్నట్లు ఓ వినియోగదారుడు ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దింతో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం ఆ డ్రై ఫ్రూట్స్ దుకాణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కాగా గత రాము నాయక్ ఇదే దుకాణంలో గత 6 నెలల నుంచి ఇదే దుకాణంలో వివిధ రకాల డ్రైఫ్రూట్స్, నట్స్ కొనుగోలు చేస్తున్నాడు. అయితే ఆ దుకాణంలో కొనుగోలు చేసిన కిస్మిస్ నీళ్లలో వేయగానే కలర్ గా ఏర్పడింది, దింతో నాణ్యత పై అనుమానం రావడంతో విషయం తెలుసుకోవడానికి దుకాణ యజమాని వద్దకు రాము నాయక్ వెళ్లి డ్రై ఫ్రూట్స్ షాప్ మేనేజర్ నాణ్యత పై నిలదీశాడు. దీనికి షాప్ యజమాని సరైన సమాధానం ఇవ్వకుండా పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు రాము నాయక్ తెలిపాడు. అంతేకాకుండా షాప్ వద్దకు వచ్చి నాణ్యత పై నిలదీసినందుకుగాను తనపై పోలీసులకు



ఫిర్యాదు చేస్తానని బెదిరించాడని వినియోగదారుడు రామ నాయక్ ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో శంషాబాద్ ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ దేవానిధి కి నాణ్యత పై ఫిర్యాదు చేశాడు. ఈ సమాచారం అందించడంతో అధికారులు దుకాణంపై దాడులు నిర్వహించి స్టాక్ మొత్తాన్ని పరిశీలించారు. తనిఖీలు భాగంగా వివిధ రకాల డ్రైఫ్రూట్స్ నట్స్ ఇతర ఆహార పదార్థాల శాంపిల్స్ సేకరించారు. గడువు ముగిసిన ప్యాకింగ్ లైసెన్స్ వివరాలను కూడా పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ దేవా నిధి మాట్లాడుతూ..... సేకరించిన శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించి పూర్తి నివేదిక వచ్చిన తర్వాత నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. నాణ్యతలేని ఆహార పదార్థాల విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులు కూడా కొనుగోలు చేసే ముందు ఉత్పత్తి తేదీ నాణ్యతను పరిశీలించాలని సూచించారు. ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు



ఇబ్రహీంపట్నం ఆగష్టు 14 (లోకల్ గైడ్ ) రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధి సీతారాంపేట్ ప్రభుత్వ మిగులు భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా రెవిన్యూ సర్వే నెంబర్.289,257లో రాత్రిళ్ళు మట్టి దొంగలు యదేచ్చగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే పెద్ద గోతులు తోవ్వుతు వేల టిప్పర్ల మట్టిని అక్రమంగా తరలిస్తూ మట్టి దొంగలు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి సీతారాంపేట్ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవిన్యూ అధికారులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న ప్రదేశానికి వెళ్లి ఒక టిప్పర్ ని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మైనింగ్ అక్రమార్కులు ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా గత పది రోజులుగా మట్టి మాఫియా నడుపుతూ లక్షలు గడుస్తుంటే మైనింగ్ రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే అక్రమ మైనింగ్ కు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించి, ప్రభుత్వం ఆస్తులను కాపాడాలని స్థానిక ప్రజలు రైతులు గ్రామస్తులు కోరుతున్నారు. ఎమ్మార్వో సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం పోలీసులకు ముందస్తుగానే సమాచారం ఇచ్చాం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో సీతారాంపేట్ గ్రామ శివారులో గల ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తరలిస్తురు అనే విషయం తమ దృష్టికి వారం రోజుల క్రితం వచ్చిందని, ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. పెద్ద మొత్తంలోనే మట్టిని అక్కడినుండి అక్రమంగా లారీలు ద్వారా తరలించినట్టు గుర్తించామని తెలిపారు. గత వారం రోజుల క్రితమే స్థానిక పోలీసులకు లెటర్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు



గురువారం అర్ధరాత్రి కూడా తమకు సీతారాం పేట్ గ్రామస్తుల ద్వారా సమాచారం రాగా.... వెంటనే ఆ ప్రాంతానికి తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్, జిపిఓ అధికారి అక్రమంగా మట్టి తోడే స్థలానికి వెళ్లి ఒక లారీని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. పెద్ద మొత్తంలో మట్టిని తరలించిన నేపథ్యంలో సంబంధిత మైనింగ్ అధికారుల సహకారంతో మట్టి అక్రమార్కులపై కేసు నమోదు చేస్తామని, ఇంకా ఇబ్రహీంపట్నం మండలంలో ఏ ప్రాంతంలో నైనా సరే అక్రమంగా మట్టి తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## జలమయ సమస్యల నివారణకు హైడ్రా కమిషనర్ మరియు జోనల్ కమిషనర్ ఉమ్మడి క్షేత్రస్థాయి పరిశీలన...



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:నగరంలో నీటి నిల్వ (వాటర్‌లాగింగ్) సమస్యల శాశ్వత పరిష్కారానికి హైడ్రా (ఓ.ఎస్.ఎం) కమిషనర్ ఎ.వి. రంగనాథ్ ఐపీఎస్, మరియు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ గురువారం అధికారులతో కలిసి ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మల్కం చెరువు, ఎలక్షన్ కమిషన్ కార్యాలయం మరియు హెచ్‌సియూ (ఎ.ఇ.ఐ) పరిసర ప్రాంతాల్లోని ప్రధాన వాటర్‌లాగింగ్ పాయింట్లను వారు స్వయంగా పరిశీలించారు.ఈ ఉమ్మడి తనిఖీల్లో శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్, హైడ్రా ఉన్నతాధికారులు మరియు శేరిలింగంపల్లి సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

**తనిఖీల్లో ప్రధానాంశాలు:**

డ్రైనేజీ వ్యవస్థ సమీక్ష: వరద నీటి కాలువలు (స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్), ప్రస్తుత డ్రైనేజీ ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. నీటి ప్రవాహ సరళికరణ: వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోకుండా, సులువుగా ముందుకు సాగేలా చేపట్టాల్సిన తక్షణ చర్యలపై చర్చించారు. సమన్వయ ఆదేశాలు: వర్షా సమయంలో వాహనదారులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హైడ్రా మరియు ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్లు ఆదేశించారు. తక్షణ నివారణ చర్యలు: గుర్తించిన సమస్యలకు తక్షణమే తాత్కాలిక మరియు శాశ్వత పరిష్కారాలు చూపి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# అశ్వారావుపేటలో ఇసుకాసురుల దందా?

కంచె చేను మేస్తే కాపాడేదెవరు?

మీడియా రాజకీయ అధికార ముసుగులో యథేచ్ఛగా అక్రమ రవాణా!

ప్రకటనలకే పరిమితమైన అధికారుల కఠిన హెచ్చరికలు!

ఆంధ్ర ర్యాంపుల నుంచి అర్ధరాత్రి టిప్పర్లలో సరిహద్దు దాటుతున్న ఇసుక!

మామూళ్ల మత్తులో యంత్రాంగం?

స్పందించాలని ప్రజల డిమాండ్?



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటఅశ్వారావుపేట మండలంలో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. ప్రకృతి ప్రసాదించిన సహజ



వనరులను కొల్లగొడుతూ కొందరు కోట్ల రూపాయల అక్రమ వ్యాపారానికి తెరలేపారు. మీడియా, రాజకీయ, అధికార ముసుగులు ధరించిన ఐదా ఇసుకాసురులు దర్జాగా నెట్వర్క్ విస్తరిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు అంటూ పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు విడుదల చేసే ప్రకటనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయన్న తీవ్ర విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి.17 లక్షల ముడుపుల మాయాజాలం??ఆంధ్ర సరిహద్దుల్లోని గోదావరి ఇసుక ర్యాంపుల నుంచి అశ్వారావుపేట, దమ్మపేట పరిసర ప్రాంతాలకు యథేచ్ఛగా ఇసుకను చేరవేసేందుకు భారీ ఎత్తున ముడుపుల చేతులు మారినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ దందాను ప్రశ్నించకుండా ఉండేందుకు కొందరు స్థానిక మీడియా ముసుగు వీరులకు, పర్యవేక్షించాల్సిన అధికారులకు కలిపి సుమారు రూ. 17 లక్షల దాకా మామూళ్లు ముట్టజెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఫలితంగా అధికారుల తీరు కంచె చేను మేసిన చందంగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు.?వగలు వాగులు లూటీ.. రాత్రి వేళ టిప్పర్ల జోరు!ఆంధ్ర గోదావరి ర్యాంపుల నుంచి భారీ టిప్పర్లతో అర్ధరాత్రి వేళల్లో సరిహద్దు దాటించి అశ్వారావుపేట ప్రాంతాల్లో డంప్ చేస్తున్నారు. ఇదయం కాగానే రామన్నగూడెం, నారాయణపురం వాగుల నుంచి రామన్నగూడెం, వాగొడ్డుగూడెం మీదుగా పదుల సంఖ్యలో ట్రాక్టర్ల బారులు తీరి ఇసుకను తరలిస్తున్నాయి.?తూతూమంత్రపు తనిఖీలు?క్షేత్రస్థాయిలో అక్రమ రవాణా ఏ స్థాయిలో జరుగుతుందో చెప్పడానికి ఒక్కరోజే మండలవ్యాప్తంగా ఫారెస్ట్ అధికారులు 6 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేయడమే నిదర్శనం. అయితే, ఇవి కేవలం ప్రజల కంటితుడుపు చర్యల కోసమేనని, అసలైన సూత్రధారులను వదిలేసి కొందరు డ్రైవర్లపై కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.?ప్రజల డిమాండ్ప్రకటనల్లో ఇచ్చే ఘాటు వ్యాఖ్యలు ఆచరణలో ఏవి? కోట్ల రూపాయల టర్నోవర్‌తో సాగుతున్న ఈ అక్రమ నెట్వర్క్ వెనుక ఉన్న రాజకీయ, మీడియా, అధికార ముసుగులను తక్షణమే తొలగించేలా ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని సమగ్ర దర్యాప్తు జరిపి ఈ అక్రమ రవాణాకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\